


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 104: శనివారం 29 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## ప్రపంచంలోనే ఎత్తయిన రాముడి విగ్రహం

- గోవాలో 77 అడుగుల స్టాచ్యూ
- ఆవిష్కరించిన ప్రధాని మోదీ

ప్రపంచంలోనే ఎతైన రామ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. శుక్రవారం గోవాలో పర్యటించిన ఆయన.. సౌత్ గోవా కానాకోనలోని గోకర్ణ జీవోత్తం మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. మఠం 550 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుక కార్యక్రమం జరగడం గమనార్హ్వం. ఈ సందర్భంగా ప్రధాని మఠాన్ని సందర్శించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

3




లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ

## సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

3

- జనవరి 1న ఆయుధాలు వదిలేస్తాం
- ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ






# అమరావతిలో ఆర్థిక నగరం

మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం

గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని

బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి

వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం

రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం



**అమరావతి :** గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరా వతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని

మిగతా 2 లో

## అప్పుల భారం తగ్గింపు, గూగుల్ ప్రాజెక్టుపై కీలక నిర్ణయాలు

- అధిక వడ్డీ అప్పులను తక్కువ వడ్డీ రుణాలతో మార్చేందుకు సీఎం ఆదేశం
- ప్రభుత్వ, కేంద్ర సంస్థలకు ఫైర్ ఎన్ఓసీ రుసుము నుంచి మినహాయింపు
- గూగుల్ డేటా సెంటర్ నిర్మాణంలో ఆరు భాగస్వామ్య కంపెనీలకు ఆమోదం
- రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ మెరుగుపడటంతో అప్పుల భారం తగ్గించుకునేందుకు చర్యలు
- గూగుల్‌తో కుదిరిన అసలు ఒప్పందంలో మార్పులు ఉండవని కేబినెట్ స్పష్టం

2

## అమరావతి నిర్మాణం ఒక యజ్ఞం

- అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం
- రాజధాని నిర్మించిడం మామూలు విషయం కాదు
- రాజధానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థిక మంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన



2

### ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం

## శుభపరిణామం

అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి




**అమరావతి :** పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం

మిగతా 2 లో

### డిప్యూటీ సీఎం రాజోలు పర్యటనలో

## అపరిచిత వ్యక్తి

వైకాపా నేతగా గుర్తింపు

2



## రైతుల త్యాగం.. అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

.. వివరాలు 3లో



## ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు

పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి

.. వివరాలు 3లో

## రాజధానికోసం మరో 16 వేల ఎకరాలు

ల్యాండ్ పూలింగ్‌లో చేపట్టడానికి సిద్ధం

కేబినేట్ భేటీలో నిర్ణయం

రైతుల అనుమతితోనే సేకరిస్తామన్న మంత్రి నారాయణ

**అమరావతి :** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినేట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దశలో

మిగతా 2 లో

## దిత్వా తుఫాన్‌తో ఏపీలో వర్షాలు

**అమరావతి :** శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉండడంతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలకు మెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అను క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు

- అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- ప్రజలకు అందుబాటులో ఉండాలని హోం మంత్రి ఆదేశం



అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు

మిగతా 3 లో

## పిన్నెల్లి సోదరులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

మధ్యంతర బెయిల్‌ను రద్దు చేస్తూ.. లొంగిపోవాలని ఆదేశం

రెండు వారాల్లో లొంగిపోవాలని వార్నింగ్

**న్యూఢిల్లీ :** పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటిషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంత ర బెయిల్‌ను

మిగతా 3 లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం




మొదటి పేజీ తరువాయి

పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే... ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ధి కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయ-ంబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళ్లు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలు వాడుకుని దేశసంపద పెంచేలా రాయలసీమకు నీళ్లు పారించాలని భావిస్తున్నాం అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దటంలో ఈ నీరు కీలకం అవుతుంది. ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్ స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అప్పుల భారం తగ్గింపు, గూగుల్ ప్రాజెక్టుపై కీలక నిర్ణయాలు




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలకమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించడం, ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులను వేగవంతం చేయడం వంటి అంశాలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. ముఖ్యంగా, రాష్ట్రంపై ఉన్న అధిక వడ్డీ రుణాల భారాన్ని తగ్గించే వ్యూహాత్మక నిర్ణయం ఈ సమావేశంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

**ఖజానాకు ఊరటనిచ్చే 'అప్పుల స్వాపింగ్**

గతంలో రాష్ట్ర ప్రభుత్వం 11 నుంచి 12 శాతం వంటి అధిక వడ్డీ రేట్లకు వేల కోట్ల రూపాయల రుణాలను సమీకరించింది. ఈ అధిక వడ్డీ చెల్లింపులు రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయని కేబినెట్ సమావేశంలో చర్చకు వచ్చింది. అయితే, ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ మె-రుగుపడటంతో క్రెడిట్ రేటింగ్ పెరిగింది. ఈ సానుకూల పరిణామాన్ని రాష్ట్రానికి అనుకూలంగా మలచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలను, మార్కెట్‌లో తక్కువ వడ్డీకి లభిస్తున్న కొత్త రుణాలతో మార్పిడి ('స్వాప్') చేయాలని ఆర్థిక శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియ ద్వారా వడ్డీల రూపంలో చెల్లించే కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఆదా చేయవచ్చని, ఆ నిధులను ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇది రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణ దిశగా వేస్తున్న ఓ ముఖ్యమైన అడుగుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**ప్రభుత్వ సంస్థలకు ఫైర్ ఎన్‌ఓసీ రుసుము రద్దు**

మరో కీలక నిర్ణయంలో, రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఫైర్ సేఫ్టీ ఎన్‌ఓసీ (నిరభ్యంతర పత్రం) కోసం చెల్లించాల్సిన ముందస్తు



జాగ్రత్తల రుసుము నుంచి మినహాయింపు ఇస్తూ మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఏపీ జెన్కో చైర్మన్, ఎండీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మినహాయింపు జాబితాలో మంగళగిరి ఎయిమ్స్, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఏపీ జెన్కో, ఏపీపీడీసీఎల్ థర్మల్ పవర్ స్టేషన్లు ఉన్నాయి. ఈ నిర్ణయంతో ప్రజాసేవలో ఉన్న ఈ కీలక సంస్థలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పరిపాలన ప్రక్రియలు కూడా సులభతరం కానున్నాయి.

**గూగుల్ డేటా సెంటర్ భాగస్వాములకు ఆమోదం**

రాష్ట్ర ప్రతిష్టను పెంచే గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసే దిశగా కేబినెట్ మరో ముందడుగు వేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకోనున్న ఆరు భాగస్వామ్య కంపెనీలను గుర్తించడానికి ఆమోదం తెలిపింది. గూగుల్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ అయిన 'రైడన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అదానీ ఇన్ఫ్రా, అదానీ కోనెక్స్, అదానీ పవర్, భారతీ ఎయిర్‌టెల్, ఎక్స్‌ట్రా డేటా, ఎక్స్‌ట్రా వైజాగ్ లిమిటెడ్ సంస్థలను భాగస్వాములుగా గుర్తించారు. అయితే, ఈ కంపెనీల చేరికతో గతంలో రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ కుదుర్చుకున్న ప్రధాన ఒప్పందంలోని నిబంధనలైన పెట్టుబడి, నాణ్యత, ప్రాజెక్టు పూర్తి చేసే కాలపరిమితి వంటి అంశాల్లో ఎలాంటి మార్పు ఉండబోదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఆమోదంతో ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం కానున్నాయి.

## రాజధాని కోసం మరో 16వేల ఎకరాలు

మొదటి పేజీ తరువాయి



మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన పక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది. రాజధాని విస్తరణలో భాగంగానే మలిదశ భూ సమీకరణ

చేపడుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైల్వే స్టేషన్, స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం, స్మార్ట్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌కు 16,666 ఎకరాలు సమీకరిస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్స్ నిర్వహించే స్థాయి-ంలో అంతర్జాతీయ క్రీడానగరం నిర్మిస్తామని తెలిపారు. రైతుల అంగీకారంతోనే భూ సమీకరణ చేస్తామని స్పష్టం చేశారు. 5వేల ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించనున్నట్టు వివరించారు. గతంలో ఇచ్చిన ప్రయోజనాలనే రైతులకు అందిస్తామని అన్నారు. కొండప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమి కూడా తీసుకుంటామన్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్నారు. అమరావతి రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

## అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం



**అమరావతి :** రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫ్లై÷నాన్షియల్ డిస్టిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

మొదటి పేజీ తరువాయి

అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం రాజోలు పర్యటనలో అపరిచత వ్యక్తి

**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో ఒక అపరిచిత వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కు చేరువలో సంచరించినట్లు తెలుస్తోంది. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలో, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తర్వాత కార్యక్రమంలో సదురు వ్యక్తి పవన్ కల్యాణ్‌కు సమీపంలో సంచరించారు. అతడు రాజోలు నియోజకవర్గం లోని వైకాపా కార్యకర్త అని డిప్యూటీ సీఎం కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో అధికారులు అతని వ్యవహార శైలి, కదలికపై అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అతడి కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతడికి చేరడంపై సందేహాలను ఎస్పీకి వివరించారు. వెంటనే విచారణ చేపట్టి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీటీడీ పరకామణి కేసు

### సీఐడీ విచారణకు వైవి సుబ్బారెడ్డి హాజరు

**విజయవాడ :** పరకామణి కేసులో సీఐడీ విచారణకు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి హాజరయ్యారు. వైవీ సుబ్బారెడ్డిని అడిషనల్ డీజీ రవి శంకర్ అయ్యన్నర్ విచారించారు. రెండు గంటల పాటు విచారణ సాగగా.. వైవీ సుబ్బారెడ్డి స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డ్ చేశారు. రెండు రోజుల క్రితం టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సీఎస్‌వో నరసింహ కిషోర్‌లను సీఐడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కేసు డాక్యుమెంట్లను సీఐడీ కార్యాలయానికి అధికారులు తెప్పించుకున్నారు. డిసెంబర్ 2వ తేదీలోపు ఏపీ హైకోర్ట్‌లో కేసు నివేదికను సమర్పించాల్సి ఉంది. దీంతో ఈ కేసుకు సంబంధించి సీఐడీ కసరత్తు ముమ్మరం చేసింది. కాగా.. విచారణ అనంతరం వైవీ మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి విషయంలో తనను సీఐడీ ప్రశ్నించిందని.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని తెలిపారు. తన హయాంలో దొంగతనం జరిగిందని అడిగారని అన్నారు. తన పిరియడ్ అయ్యాక ఇది బయట పడిందని ఆయన తెలిపారు. ఆరోజు ఈ విషయం ఎవరు దాచారో తనకు తెలియదని చెప్పుకొచ్చారు. ఈ విచారణను రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. టీటీడీ లడ్డూ, పరకామణి విషయంలో దోషులుగా చూడొద్దన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరారు. విచారణకు అన్నివిధాలా సహకారం అందిస్తామని సీఐడీ అధికారులకు చెప్పామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# రైతుల త్యాగం..అమరావతి



**అమరావతి :** దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

## జనవరి 1న ఆయుధాలు వదిలేస్తాం

## ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ

**రాయపూర్ :** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర– మధ్యప్రదేశ్– ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ



మొదటి పేజీ తరువాయి

మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయి–ల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే సరెండర్ కావడానికి కొంత సమయం కావాలని పిన్నెల్లి తరపు లాయర్లు కోర్టును కోరారు. దీంతో సరెండర్ అయ్యేందుకు రెండు వారాల సమయాన్ని న్యాయస్థానం ఇచ్చింది. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పినా... సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలు ట్యాంపర్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇద్దరిని చంపిన వ్యవహారంలో ముందస్తు బెయిల్ పొందేందుకు పిన్నెల్లి సోదరులకు ఏమాత్రం అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. వెంటనే అరెస్టు చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే లొంగిపోవడానికి రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు కోరారు. ముందస్తు బెయిల్ విషయంలో లొంగిపోయేందుకు సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ప్రభుత్వాన్ని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. నిందితుల 161 స్టేట్‌మెంట్‌ను పోలీసులు నిందితులకే ఎలా ఇస్తారని జస్టిస్ నిలదీశారు. పోలీసులు కూడా నిందితులకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కూడా పూర్తిస్థాయి దర్యాప్తు అవసరం అవుతుందేమోనని కూడా జస్టిస్ సందీప్ మెహతా అన్నారు. 161 స్టేట్‌మెంట్ కూడా తమకు అనుకూలంగా ఉందని, పోలీసుల విచారణలో పూర్తిగా సహకరిస్తున్నారని సుప్రీంకు పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు తెలిపారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త

## ఇరుముడితో ప్రయాణానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి

**న్యూఢిల్లీ :** అయ్యప్ప స్వామి భక్తులకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. శబరిమలకు వెళ్లే మాలధారులు విమానాల్లో 'ఇరుముడి' తో ప్రయాణించొచ్చని తాజాగా వెల్లడించింది. విమానంలో కొబ్బరికాయలను స్వాములు తమ వెంట తీసుకెళ్లొచ్చని చెప్పింది. అయ్యప్ప స్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు, వారి సౌకర్యార్థం నిబంధనలను సడలించామని ఏఏఐ పేర్కొంది. ఈ నిబంధన అక్టోబర్ 28 శుక్రవారం నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఈ నిబంధనల సడలింపు అనేది వచ్చే ఏడాది జనవరి 20 వరకు అమలులో ఉంటుందని తెలిపింది. అయ్యప్ప స్వాముల ప్రయాణం సాఫీగా, సేఫ్‌గా జరగడానికి కొబ్బరికాయలను క్యాబిన్‌లోకి తీసుకెళ్లే ముందు ఎక్స్‌రే, ఈటీడీ, భౌతిక తనిఖీలు ఉంటాయని పేర్కొంది.

# ప్రపంచంలోనే ఎత్తయిన రాముడి విగ్రహం

- గోవాలో 77 అడుగుల స్టాచ్యూ
- ఆవిష్కరించిన ప్రధాని మోదీ





**గోవా :** గోవాలో శుక్రవారం అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. దక్షిణ గోవాలోని కెనకోనా తాలూకా, పార్తగాలి గ్రామంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్తగాలి జీవోత్తం మఠంలో 77 అడుగుల ఎత్తైన శ్రీరాముడి కాంస్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవ వేడుకలను (సార్ధ పంచశతామనోత్సవం) పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకలు నవంబర్ 27 నుండి డిసెంబర్ 7 వరకు జరుగనున్నాయి. ఈ విగ్రహం ప్రపంచంలోనే ఎత్తైన శ్రీరాముడి విగ్రహం కావడం విశేషం. ఇది ఆధ్యాత్మిక వారసత్వం, సాంస్కృతిక పరిరక్షణ ఆధునిక కళా నైపుణ్యం కలగలిపిన రూపంగా నిలుస్తుంది. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపద్ నాయక్ అనేక మంది మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని ఈ విగ్రహావిష్కరణతో పాటు అనేక ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా రామాయణ థీమ్ పార్క్ ప్రారంభం ఉంది. రామాయణ కథలను ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ డిస్‌ప్లేల ద్వారా చూపించడానికి ప్రత్యేకంగా ఈ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రామ మ్యూజియంను కూడా ప్రారంభించారు. ఇందులో విజయనగర సామ్రాజ్యం నాటి పోస్టల్ స్టాంపులు, కవర్లు నాణేలు శ్రీరాముడి చిత్రపటాలు ప్రదర్శిస్తారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఇండియా పోస్ట్ ప్రత్యేక పోస్టల్ స్టాంపును, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశాయి.

### 77 అడుగుల విగ్రహం

ఈ విగ్రహం మొత్తం 77 అడుగుల ఎత్తు ఉంది. దీనిని పూర్తిగా కాంస్య లోహంతో తయారు చేశారు. ఇందులో శ్రీరాముడు ధనుస్సు (బిల్లు), బాణం పట్టుకుని ఉన్న పౌరాణిక యోధుడి రూపంలో దర్శనమిస్తారు. ఈ అద్భుత శిల్పాన్ని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన స్టాచ్యూ ఆఫ్ యూనిటీని రూపొందించిన ప్రఖ్యాత భారతీయ శిల్పి రామ్ వి. సుతార్ చెక్కారు.

# ఉడుపితో అనుబంధం విడదీయరానిది

## లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ



**బెంగళూరు :** ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరిపాలన నమూనాకు కర్మభూమిగా పేర్కొన్నారు. 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్.ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఉడుపిలో కొత్త పాలనకు ప్రజలు పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులతో భగవత్ గీతను ఏకగ్రీవంగా పారాయణం చేయించారు. ఇక ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు దగ్గర నుంచి చిత్రాలను సేకరించాలని భద్రతా సిబ్బందిని, పోలీసు సిబ్బందిని మోడీ కోరారు.

# దిల్లీ పేలుడు కేసులో ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరం

## అల్-ఫలా విశ్వవిద్యాలయానికి షాహిన్ ● సీన్ రిక్రియేషన్‌తో మూలాలు గుర్తించే యత్నం



**న్యూఢిల్లీ :** దిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. అన్ని కోణాల్లో దర్యాప్తును విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్–ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్–ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్–ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు. అల్–ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

## మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు

## పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ :** ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడు తోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీ యంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతు న్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతు న్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు– సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతా కాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# దిత్వా తుఫాన్‌తో ఏపీలో వర్షాలు



మొదటి పేజీ తరువాయి

తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి అన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఈనెల 30 నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# పత్తి రైతులపై నిబంధనల కత్తి!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి. అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌ లు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింపే రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

# ఐసియూలో ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్

- అమ్మలాగే ఆర్థిక మంత్రి అవసరం మేరకు కేటాయింపులు
- చంద్రబాబు కారిన్యం కూడా అభివృద్ధికి దోహదం
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అమరావతి,నవంబర్28 :**

రాజధాని బ్యాకుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..గత పాలకుల వల్ల ఐసీయూలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ఆక్సిజన్ అందించిందన్నారు. దీనికి రాష్ట్ర ప్రజల తరపున కేంద్రానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.బ్యాంకుల ప్రధాన కార్యాలయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అంతా ఏపీకి వచ్చినట్టు ఉంది. ఆర్థిక వనరుల విషయంలో ఆమె కాస్త కఠినంగానే ఉంటారు. మన ఇంట్లో అమ్మలాగే ఎప్పుడు ఏది అవసరమో, అప్పుడే నిధులు ఇస్తారు. ఇంత పెద్ద భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నిర్వహించటం మాటలు కాదు. మా రాజకీయ హెడ్ మాస్టర్,



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఫలితాలు సాధించే విషయంలో కఠినంగానే ఉంటారు. అందుకే ప్రతిఫలాలు ప్రజలకు అందిస్తున్నారని పయ్యావుల అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ కు ఇంధనం`ధనమే. వందేభారత్ రైళ్లు, డిఫెన్స్ సెక్టార్, విద్య, వైద్య రంగాల్లో నిధుల కేటాయింపు పెరుగుతోంది.దేశం గుర్తు పెట్టుకునేలా కేంద్ర ఆర్థిక మంత్రి సేవలు అందిస్తున్నారు.జీఎస్టీ సంస్కరణల ప్రకటించినప్పుడు అత్యంత వేగంగా దానిని దేశవ్యాప్తంగా అమలు చేయటం ఆశ్చర్యపరిచింది.పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి, విశాఖ ఉక్కుకు ఆర్థిక సహకారం కేంద్రం అందిస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు . కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 8 మార్లు ఆర్థిక మంత్రిగా బ్జడెట్లు ప్రవేశపెట్టిన చరిత్ర సాధించారు నిర్మలా సీతారామన్. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను విలీనం చేసి ఖాయిలా ప్రమాదం నుంచి వాటిని కాపాడారు ఆమె. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి నిర్మలాసీతారామన్ స్ఫూర్తి. 34 వేల ఎకరాలను రైతులు రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి అంటే ఆంధ్రుల ఆత్మవిశ్వాసం, రాష్ట్ర భవిష్యత్ కల అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ , ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అమరావతి నిర్మాణానికి రుణం

## రూ.7,500 కోట్ల రుణానికి ప్రభుత్వం ఆమోదం

**అమరావతి,నవంబర్28 :**

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ నిధులను రాజధాని అమరావతి అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్ కుమార్ జారీ చేశారు.

## వెంటనే వరిధాన్యం సేకరించాలి

- కోత మిషన్లు అందుబాటులోకి తేవాలి
- కౌలురైతు సంఘం నేతల డిమాండ్

**అమరావతి,నవంబర్28 :**

రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. వరి పండే ప్రాంతాల్లో కోతలు చేపట్టేందుకు కోత మిషన్లు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన పెట్టుబడులు, మొంథా తుపాను కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ధాన్యాన్ని నూర్పిడి చేస్తే, 22 శాతం వరకూ తేమ ఉన్నందున ఇంకా ఆరబెట్టాలని రైతు సేవా కేంద్రం సిబ్బంది వెనక్కి పంపుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదన్నారు. ధాన్యంలో తేమ 22 శాతం ఉంటే మిల్లర్లతో మాట్లాడుకోవాలని, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, కాటా కూలీ రైతే భరించాలని కొందరు సిబ్బంది ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సంచులు కూడా అందుబాటులో లేవన్నారు. ఒకవైపు వాతావరణం, మరోవైపు ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని తెగనమ్ముకోవాల్సి వస్తుందని వెల్లడిరచారు. దీంతో మిల్లర్లు రూ.1,770 చెల్లించాల్సిన బస్తాకు రూ.1,300 నుంచి రూ.1,400 మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారని తెలిపారు. రైతులను దళారులు ఈ విధంగా దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్ర నటిస్తుందన్నారు. పర్యటనలు, ప్రకటనలు చేస్తే రైతాంగానికి ఊరట కలగదని, తేమ శాతం ఎక్కువగా ఉన్నా నిబంధనలు సడలించి కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వేగంగా కదులుతున్న దిత్వా తుఫాన్

- తమిళనాడులో భారీ వర్షా లు కురిసే ఛాన్స్

**చెన్నై :**

ప్రస్తుతం శ్రీలంక తీరప్రాంతం, దాన్ని ఆనుకని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా తుఫాను' వేగంగా కదులుతోంది. ఈ వారాంతంలో ఉత్తర తమిళనాడువైపుకి కదులుతోందని, దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. రామనాథపురం, తంజావూరు సహా ఐదు దక్షిన తీరప్రాంత, డెల్టా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తుఫాను మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ఆర్ఎంసి శుక్రవారం డెల్టా, దాని పరిసర జిల్లాలైన అరియలూర్, కడలూర్‌లకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. దిత్వా తుఫాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరగా కదులుతుందని, నవంబర్ 29,30, డిసెంబర్ 1 తేదీల్లో రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని తంజావూరు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు కూడా ఒడ్డుకు తిరిగి వచ్చారని తెలిపారు.

# ఇమ్రాన్ మరణవార్త పుకార్లు మాత్రమే

- తాలిబన్ ప్రభుత్వం కుట్ర అన్న ఇమ్రాన్ సన్నిహితుడు

**ఇస్లామాబాద్,నవంబర్28 :**

పాకిస్తాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్`ఇ`ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ మరణ పుకార్లు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన సహచరుడు ఫవాద్ చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ నేషనల్ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫవాద్ చౌదరి మాట్లాడుతూ.. ఇమ్రాన్ మరణ పుకార్లు తాలిబన్ల కుట్ర అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆఫ్ఘన్ తాలిబాన్ చీఫ్ ముల్లా హైబతుల్లా హత్యకు గురయ్యారని పాకిస్తాన్ మీడియా కథనాలు ప్రచురించింది. దీనికి కౌంటర్‌గా ఇమ్రాన్‌ను జైల్లో చంపేశారంటూ ఇప్పుడు ఆఫ్ఘాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఇమ్రాన్ ఖాన్ మరణంపై ఊహాగానాలు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య తప్పుడు సమాచార ఎదురుకాల్పుల్లో భాగమని స్పష్టం చేశారు. అయితే షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోందని అన్నారు. జైల్లో ఆయన ధైర్యంగా ఉన్నారని.. జైలు అధికారులు కూడా ఇమ్రాన్ మరణ పుకార్లను ఖండిరచారని గుర్తు చేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోంది కాబట్టే ఆయన ఫోటోలు విడుదల చేయడం లేదని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్?లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఇమ్రాన్ ఖాన్ గత ఎన్నికలలో సాధించిన దానికంటే ఎక్కువ సీట్లు సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్ కొన్ని వారాల నుంచి బయటికి కనిపించడం లేదు. భద్రతా కారణాలు చెబుతూ జైలు అధికారులు అతని కుటుంబీకులను కూడా కలవనివ్వడం లేదు. దీంతో వారం ప్రారంభంలో ఆఫ్ఘనిస్తాన్ టైమ్స్ సహా ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అనేక సోషల్ మీడియా హ్యాండిల్స్ రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ హత్యకు గురయ్యారని పేర్కొన్నాయి. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఈ కుట్రకు కుట్ర పన్నారని ఆరోపించారు. ఇమ్రాన్ ఖాన్ చనిపోయాడంటూ ఒక ఫొటోను కూడా విడుదల చేశాయి. దీంతో పీటీఐ కార్యకర్తలు, ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇమ్రాన్ ను చూపించాలని అడియాలా జైలు ముందు ఆందోళనకు దిగారు.

## నెల్లూరులో సిపిఎం కార్యకర్త దారుణ హత్య

**నెల్లూరు,నవంబర్28 :**

నెల్లూరు పట్టణం వేదాయపాళెం సమీపంలో ఆర్ డి టీ కాలనీలో సిపిఎం కార్యకర్త, యువనాయకుడు, కళాకారుడు కె. పెంచలయ్యను కొంతమంది దుండగు లు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. నెల్లూరు జనరల్ హాస్పిటల్ మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉంచారు. సిపిఎం నాయకత్వం, కార్యకర్తలు నెల్లూరు జనరల్ హాస్పిటల్ కు పెద్ద ఎత్తున చేరుకొన్నారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. పెంచలయ్య హత్యను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండిరచారు. అసాంఘిక గంజాయి గూండాల దాడిలో హత్యకు గురైన పెంచల య్య మృతికి సంతాపం ప్రకటించారు. హత్య చేసిన గూండాలను పట్టుకుని కట్టినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. ఆ ప్రాంతంలో గంజాయి బారిన పడకుండా యువతను చైతన్య పరుస్తున్నందున ఓర్చు కోలేని గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠా ఈ అ ఘాయిత్యానికి పాల్పడిరదని పేర్కొన్నారు. ఇలాంటి ముఠాలను కఠినంగా అణచివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## సర్‌తో అంతం కాదు.. ఆరంభం

- ముమ్మందు అన్నీ తొలగిస్తారు: అఖిలేశ్

**లక్నో,నవంబర్28 :**

ఎన్నికల సంఘం చేపడుతోన్న ఎస్ఐఆర్ ప్రజలను వలసపాలనలో కంటే దారుణమైన స్థితిలోకి నెడుతుందని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇది దేశ ప్రజలకు వ్యతిరేకంగా పెద్ద కుట్ర అని అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని మోసం చేయడమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేడు ఓట్లకు కోత పెడుతున్నారు. రేపు భూమి రికార్డులు, రేషన్ కార్డులు, కులధ్రువీకరణపత్రాలు, రిజర్వేషన్లు, అనంతరం మధ్యతరగతి ప్రజల బ్యాంక్ ఖాతాలు, లాకర్ల నుండి కూడా వారి పేర్లు తొలగించబడతాయని అన్నారు. ఇది దేశ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతోన్న పెద్ద కుట్ర అని, దీంతో వలసపాలనలో కన్నా దారుణమైన పరిస్థితికి దారితీస్తుందని అన్నారు. మనమంతా మేల్కొని ప్రతి ఓటును రక్షించుకోవాల్సిన సమయమని ప్రతిపక్షపార్టీలకు సూచించారు. ఎస్ఐఆర్ కింద జరుగుతున్న మోసాన్ని ఆపాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.

## దిత్వా తుఫాన్‌తో అప్రమత్తం

- కలెక్టర్లు,ఎస్పీలకు హోంమంత్రి ఆదేశం

**అమరావతి,నవంబర్28 :** 'దిత్వా' తుపాను నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఎక్కువగా చూపే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. శని, ఆదివారాల్లో వచ్చే భారీవర్షాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లాలు, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాన్ ఏర్పడిరది. ప్రస్తుతానికి ఇది ట్రింకోమలీకి 80 కి.మీ., పుదుచ్చేరికి 480 కి.మీ., చెన్నైకి 580 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 8 కి.మీ వేగంతో తుపాన్ కదిలింది. ఆదివారానికి నైరుతి బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయి. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

### భార్య బలవన్మరణంతో ఒంటరైన చిన్నారి

**నర్సీపట్నం,నవంబర్28 :** ఆర్థిక ఇబ్బందులు దంపతుల మధ్య మనస్పర్థలకు దారితీయడంతో మాటామాటా పెరగడంతో క్షణికావేశానికి లోనైన భార్య ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిరది. దీంతో వీరిద్దరి మూడున్నరేళ్ల బిడ్డ తల్లిలేని వాడయ్యాడు గొలుగొండ మండలం కొంగశింగికి చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగి అరిట ప్రసాద్ (36) పదవీ విరమణ తరవాత వచ్చిన డబ్బు దాదాపు రూ. 20 లక్షలతో షేర్లు కొనుగోలు చేసి పూర్తిగా నష్టపోయాడు. పదిహేనేళ్లకు పైగా నేవీలో ఉద్యోగం చేసిన దాచుకున్న డబ్బు షేర్లలో కోల్పోవడంతోపాటు చేసిన అప్పులు తీర్చలేక ఊళ్లో అల్లరిపాలయ్యాడు. పదవీ విరమణ తరవాత అందిన సొమ్ముతో ఆనందంగా జీవిద్దామన్న తన మాట భర్త పెడచెవిన పెట్టడంతో భార్య భర్తని నిలదీసింది. ఇప్పటికే ఇల్లు గుల్లయిందని, భవిష్యత్తు అగమ్యగోచరమైందని.. ఎంత చెప్పినా మారేలా లేడని మనస్తాపానికి గురై భార్య లక్ష్మీపార్వతి (26) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిరది. దీంతో కుటుంబంలో విషాదం అలముకుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 29 నవంబర్ 2025
పేజీ : 5

# లింగ నిర్ధారణ పెద్ద నేరం

## స్కానింగ్ పై థర్డ్ పార్టీ వేద్దాం - జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (మనసులో మాట) నవంబర్ 28:** లింగ నిర్ధారణ ఒక పెద్ద నేరమని, గర్భనిర్ధారణ స్కానింగ్ లపై థర్డ్ పార్టీని ఏర్పాటు చేయాలన్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పి.సి.పీ. ఎన్.డి.టి చట్టం అమలు పై జిల్లాకలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ వివరాలు బయటకు వెళ్లకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయంపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. స్కానింగ్ కేంద్రాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు థర్డ్ పార్టీ మానిటరింగ్ కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. పుట్టిన శిశువుల నిష్పత్తిలను ప్రతి సంస్థ సక్రమంగా నమోదు చేయాలని, కార్యాలయం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. గరథ్ధారణ నుండి ప్రసవం వరకు ఫాలోఅప్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సేఫ్ డెలివరీ క్యాలెండర్ ప్రకారం ప్రసవాలు జరిగేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరం లేని సందరాల్లో కేసులను రిఫర్ చేస్తే సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. డెలివరీ ఫెసిలిటీ కలిగిన పీహెచ్సీలు, సీహెచ్సీల జాబితాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో కొత్త స్కానింగ్ సెంటర్ల స్థాపనకు వచ్చిన ఐదు దరఖాస్తులు, రెన్యువల్ కోసం వచ్చిన ఒక దరఖాస్తు, స్కానింగ్ మిషన్ల తొలగింపుకు మూడు దరఖాస్తులు, స్కాన్ సెంటర్ తొలగింపుకు రెండు దరఖాస్తులను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. రాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సూర్యనారాయణ, నేచర్ ఎన్జీవో ప్రతినిధి సిహెచ్. చంద్రశేఖర్, ఆర్డీవో ప్రతినిధి శ్రీనివాస్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో 'ప్రజా దర్బార్' కు విశేష స్పందన

### - ప్రతి శుక్రవారం ప్రజల మధ్యే ఉంటాను - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

### - కార్యకర్తే 'అధినేత': ప్రజల గొంతుకగా కార్యకర్తకు నేరుగా భాగస్వామ్యం




**దేవరాపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):** ప్రభుత్వ పథకాల అమలు, పౌర సేవలను ప్రజలకు చేరువ చేయడంలో టీడీపీ కార్యకర్తలకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ, వారికి పాలనలో భాగస్వామ్యం కల్పించే నూతన విధానానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి శ్రీకారం చుట్టారు. కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, సాధారణ పరిపాలనలోనూ పార్టీ కార్యకర్తను ఒక 'అధినేత'గా ప్రోత్సహించే లక్ష్యంతో శుక్రవారం దేవరాపల్లి మండల కేంద్రంలోని రైవాడ జలాశయ అతిథిగృహం వద్ద ప్రత్యేక 'ప్రజా దర్బార్' నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్ల వ్యవస్థ అడ్డుపెట్టుకుని జరిగిన అవకతవకలు, ముఖ్యంగా పింఛన్ల అన్యాయపు తొలగింపు, రేషన్ కార్డులు, హౌసింగ్ మ్యాపింగ్‌ల్లో జరిగిన తప్పుడు విధానాలు ప్రజలను, పార్టీ కార్యకర్తలను తీవ్రంగా వేధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలు సైతం తమ సమస్యలను, ప్రజా పక్షాన వినతులను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లలేని దయనీయ పరిస్థితి గతంలో ఉండేదన్నారు. ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఆలోచనల మేరకు శాసనసభ్యులకు అధికారిక కార్యాలయాలు, పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించడం చారిత్రక అవసరం అని ఎమ్మెల్యే బండారు అభివర్ణించారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా, కనీసం సర్పంచ్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్లకు ఉన్న కార్యాలయ వసతి కూడా ఎమ్మెల్యేలకు దక్కని లోపాన్ని ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్దిందన్నారు.

?ఈ నూతన కార్యాలయాల ద్వారానే 'ప్రజా దర్బార్'లో స్వీకరించిన ఫిర్యాదులను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి అనుసంధానమై ఉన్న పీజీఆర్ఎస్ వ్యవస్థలోకి అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. తమ వద్దకు వచ్చిన సమస్యను కేవలం సంబంధిత అధికారులకు పంపించి చేతులు దులుపుకోకుండా, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆ సమస్యపై సమీక్ష జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మండలాల వారీగా నియమించిన కో-ఆర్డినేటర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, కార్యాలయం నుంచే ప్రతి దరఖాస్తుదారునికి సమస్య పురోగతిని, అధికారుల స్పందనను తెలియజేస్తూ, పరిష్కారం అయ్యే వరకు 'ఫాలో-అప్' చేసే బాధ్యతను కూడా తామే తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా పార్టీ కార్యకర్త నేరుగా పాలనలో భాగస్వామి అయి, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి తోడ్పడతారని, తద్వారా అతడు కేవలం అనుచరుడుగానే కాక, ఒక 'అధినేత'గా ఎదుగుతాడని వివరించారు. ?గత వారం మాడుగులలో జరిగిన ప్రజా దర్బార్‌లో 50 దరఖాస్తులు రాగా, శుక్రవారం దేవరాపల్లిలో నిర్వహించిన దర్బార్‌కు 55 అర్జీలు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వాటన్నిటిని పరిష్కరించే దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలులేదా, ఇతర ముఖ్య కార్యక్రమాలు లేని ప్రతి శుక్రవారం ఏదో ఒక మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే శుక్రవారం కె. కోటపాడు మండలంలో 'ప్రజా దర్బార్' నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ?ఈ సందర్భంగా పేదలు తమకు ఇంటి స్థలాలు కల్పించాలని, చింతలపూడి పంచాయతీకి చెందిన గిరిజనులు తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతులు సమర్పించారు. తారువ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లు శ్రీనివాసరావు తమ గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కోరగా, దేవరాపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త బాబ్జి మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నెలకొల్పాలని ఎమ్మెల్యేని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముదు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, శరకాన సూర్యనారాయణ, పూడి సత్యారావు, బండారు రామారావు, గుల్లిపల్లి మురళి, కడిమి నాగేశ్వరరావు (కెఎన్ఆర్), పి-4 అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పోలీసు సిబ్బంది సంక్షేమమే

# మా ప్రాధాన్యం

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్

**అనకాపల్లి, నవంబర్ 28: మనసులో మాట..** జిల్లా పోలీస్ శాఖలో 'పోలీసు వెల్ఫేర్ డే' ను శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ స్వయంగా పాల్గొని, తన పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ, వృత్తి సంబంధిత సమస్యలను తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారాలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీసు సిబ్బంది శ్రేయస్సు మా శాఖ యొక్క అత్యంత ముఖ్య లక్ష్యం. రోజువారీ కఠిన విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తి స్థాయి మద్దతు ఇవ్వడం, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సేవా అవసరాలపై నిరంతర శ్రద్ధ చూపడం మా బాధ్యత. సిబ్బంది సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాం" అని అన్నారు. వెల్ఫేర్ డే సందర్భంగా ఎస్పీ ప్రతి సిబ్బందిని వ్యక్తిగతంగా కలిసి, వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులకు వెంటనే పంపించారు. అందరికీ అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. "పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నేను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాను. ఏ సమస్య అయినా ఎలాంటి సంకోచం లేకుండా తెలియజేయాలని కోరుకుంటున్నాను అన్నారు. మీ ధైర్యం, నిబద్ధత, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మన వెల్ఫేర్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పోలీసు సిబ్బందిలో నమ్మకం, ఉత్సాహం పెంచి, సేవా భావంతో మరింత సమర్థంగా పనిచేయడానికి ప్రేరణనిచ్చింది.

# గోమంగిలో రైతన్నా! మీకోసం..



**పెదబయలు నవంబర్28 మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి పంచాయతీలో కుమ్మరి వీధి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ గోమంగి పంచాయతీ అధ్యక్షులు : గంపరాయి ధనుంజయ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ : పురుషకారి భాస్కరరావు ఆధ్వర్యంలో రైతన్నా! మీకోసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదబయలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బుల్లి పల్లి సునీల్ మాట్లాడుతూ రైతులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఎకౌంట్లో 14 వేలు రూపాయలు జమ చేశారని తెలిపారు. త్వరలోనే మూడో విడత ఇస్తారని తెలిపారు. రైతులందరూ రాగులు, మినుములు, పెసలు చిరుధాన్యాలు లాభసాటి వ్యవసాయం చేయడం ద్వారా రైతులకుఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీడైరెక్టర్: పురుషకరి భాస్కరరావు,గోమంగి పంచాయతీ అధ్యక్షులు: గంపరాయి ధనుంజయ్, యూనిట్ ఇంచార్జ్ కుంబిడి మేఘరాజు, వెటర్నరీ అసిస్టెంట్ : కిల్లో దన్నెరావు, ఉపాధ్యక్షులు గల్లేలి బాలరాజు, కూడా వైకుంఠం, గంపరాయి కార్తిక రాజు, లోచలి భగీరథరావు, కూడ కొండబాబు, కూడా మోజెస్, శెట్టి రాంబాబు, సోగాలి సూరిబాబు,మహిళలు రైతులు అనేకమంది పాల్గొన్నారు.

### డైట్ లో ఈ. సి. ఈ. విద్యార్థులకు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్

# తయారీపై నైపుణ్య శిక్షణ




**అనకాపల్లి రూరల్ నవంబర్ 28 (మనసులో మాట)...** డైట్ అటానమస్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ తయారీపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాల విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు మెలకువలపై తరచూ శిక్షణ శిక్షణలు ఇటువంటి వర్క్షాపులను నిర్వహిస్తామని తద్వారా వారిలోనే నైపుణ్యత మెరుగుపడుతుంది అన్నారు. నూతన టెక్నాలజీ పై విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీ పై విద్యార్థులకు ఎప్పటికప్పుడు బోధిస్తూ వారిలోని నైపుణ్యానికి పదును పెట్టే చర్యలను అధ్యాపకులు చేపడుతున్నారు అన్నారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డ్ తయారీలో విద్యార్థులకు ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె. గణేష్ ప్రసాద్ రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ వి.వెంకట ఫణిబాబు, డిప్యూటీ హెచ్ ఓ డి మిస్సెస్ బిటి అర్చన ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శేషగిరి రావు పాల్గొన్నారు.



### కళ్ళు ఆపరేషన్వారికి సంతోషిమాత ఆలయంలో

# అన్నసమారాధన

వి మాడుగుల నవంబర్ 28 (మనసులో మాట) కస్పా జగన్నాథపురం జంక్షన్ లో వెలిసియున్న సంతోషమాత ఆలయములో కాళ్ళ అమ్మ తల్లి నాయుడు ఆధ్వర్యంలో అన్న సమారాధన శుక్రవారం శ్రీ సంతోషిమాత ఆలయంలో జి మాడుగుల వాస్తవ్యులు విశాఖలో శంకర్ ఫౌండేషన్ ద్వారా కళ్ళు ఆపరేషన్ చేయించుకుని తిరిగి ప్రయాణంలో సుమారుగా 40 మంది అమ్మ వారి ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు ఈ అన్న సమారాధన నిత్య అన్న సమారాధనకు ప్రజలు సహకరించి పుట్టినరోజులు ,పెళ్లి వేడుకలు, జ్ఞాపకార్థాలు ,గురించి అమ్మవారి సన్నిధిలో అన్న సమారాధానికి సహకరించాలని ఆలయ చైర్మన్ కోరుచున్నారు.

# గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి

### గోమంగి కేంద్రంగా నూతన మండలం ఏర్పాటుకై మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలి



**పెదబయలు నవంబర్28 మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన గోమంగిని మండల కేంద్రంగా ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు పెదబయలు జెడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు, కుడా రాధాకృష్ణ, కొమ్మ అనంత పద్మనాభం, ఒక ప్రకటనలో తెలిపారు. గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, గోమంగి మండలం గా ఏర్పాటు చేస్తే మారుమూల 13 పంచాయతీల అభివృద్ధి ఆదివాసీల సమస్యలు పరిష్కరించుకోవటం సౌలభ్యం అవుతుందని వారన్నారు. వారం రోజుల్లో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని మంత్రుల కమిటీ తెలిపిందని, అందుకే ఈరోజు మరొకసారి కలెక్టర్ కి గోమంగి మండలం ఏర్పాటు కొరకు వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు గల్లీలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, కే యువరాజు, కర్ర వై కుమార్, బి సుధాకర్, ఏ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంటా యువసేన ఆధ్వర్యంలో సోమవారం లో మెడికల్ క్యాంపు



**కశింకోట, నవంబర్ 28 మనసులో మాట...** మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా గంటా యువసేన ఆధ్వర్యంలో నాలుగ వ రోజు సోమవరం గ్రామం లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి . మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు విచ్చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపుకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు 213 మందికి టెస్టులు చేసి వాళ్లకు అవసరమైన టాబ్లెట్లు మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలు భాగంగా ఈ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు గంటా యువసేన ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గంటా శ్రీనివాసరావు తో ఆయనకు ఉన్న సానిత్యాన్ని గురించి తెలియపరచారు. అలాగే గంటా శ్రీనివాసరావు మనసున్న మనిషి అని ఇంత మంచి వ్యక్తిని మనం ఎప్పుడూ చూడలేము అని అలాంటి వ్యక్తి కి చేస్తున్న పుట్టినరోజు వారోత్సవాలలో నన్ను భాగస్వామిని చేసినందుకు గంటా యువసేన ప్రతినిధులను అభినందిస్తున్నానని తెలియజేశారు. ఆయన ఎంపీగా ఎమ్మెల్యేగా ఉన్న టైంలో మండలన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలియజేశారు. తర్వాత పేషెంట్లకు పళ్ళు కూల్ డ్రింక్స్ బిస్కెట్లు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో కదుంశెట్టి నరసింహారావు, మండల టిడిపి నాయకులు గొంతిని చిరంజీవి, ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ , మండల డాక్టర్ సెల్ అధ్యక్షులు ముక్కామల వెంకటరావు, నైనా%శీ%శెట్టి రమణారావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు./గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు,. గంటా యువసేన కన్వీనర్ గొంతీన గంగాధర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉగ్గిని నాయుడు బాబు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రదీప్,. నారిపల్లి ప్రసాద్, మండల ఐటీడీపీ సెక్రెటరీ లు వీరబ్రహ్మం రామకృష. తురకలపూడి రాజబాబు, ఎమ్మెస్ నాయుడు, మండల తెలుగు యువత కార్యదర్శి గొంతన ప్రసాద్, కాశి, తెరపల్లి శ్రీను , బండారు శివ, తాడేరు సూరిబాబు, గొంతున శివ కుమార్, డాక్టర్స్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ప్రజాశక్తి విలేకరిపై

# కేసు నమోదు



**కోటవురట్ల (మనసులో మాట) నవంబర్ 28:** కోటవురట్ల ప్రజాశక్తి విలేఖరి కసిరెడ్డి నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. కోటవురట్ల పోలీస్ స్టేషన్లో శుక్రవారం మాట్లాడుతూ విలేఖరి తనకున్న వాట్సప్ గ్రూపు లో అన్నవరం విఆర్ఓ ఆషాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఈనెల 25న పోస్టింగ్ పెట్టినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆమె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు మేరకు విలేకరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. సమావేశంలో స్థానిక ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

# కక్ష సాధింపులుతో ప్రజలు గొంతు నొక్కలేరు

### - మాజీ ఎమ్మెల్యే జోగులు



**ఎస్. రాయవరం, నవంబర్ 28, (మనసులో మాట):** బల్క్ డ్రగ్స్ పార్క్ కు తమ భూములు ఇచ్చేదిలేదని, బల్క్ డ్రగ్స్ ఏర్పాటు తో ప్రజలు రోగాలబారిన పడ్తారంటూ ప్రజలు తరుపున పోరాటం లో పాల్గొంటున్నందునే దాట్ల ఉమాదేవిపై కక్షసాధింపుకు కూటమి నేతలు దిగారని మాజీశాసన సభ్యులు కంబాల జోగులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక నేతలుతో కలిసి తమ పార్టీనేతలు అంతా అండగా ఉంటామంటూ ఉమాదేవిని కలిసి హామిఇచ్చారు. ప్రజాభిప్రాయ వేదిక పై బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా మాట్లాడిందనే కక్షతో స్థానిక ఎమ్మెల్యే ఉమాదేవికి చెందిన మెడికల్ ల్యాబ్ లు పై అధికారులు తోదాడులు చేయిఃచి సీజ్ చేసారని ఆయన అరోపించారు. రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న ల్యాబ్ లను తనిఖీ గాని, నోటీసుగాని ఇవ్వని అధికారులు ఉమాదేవి ల్యాబ్ లుమాత్రమే ఋూందుకు మూసివేయించారనీ జోగులు ప్రశ్నించారు. కక్ష సాధింపుచర్యలుతో ప్రజలు పోరాటాలను ఆపలేరని, ఆపాలనిచూస్తే ఉద్యమాలు మరింత ఉగ్రరూపం దాలుస్తాయన్నారు. స్థానిక మంత్రి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఉమాదేవి విషయాన్ని తమ పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకువెళ్తామని, ఉమాదేవి పోరాటానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట వైఎస్సార్సీపినాయుకులు మధువర్మ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో కలపడం

# తీరని అన్యాయం

### సిపిఐ మండల కార్యదర్శి మల్ల మాధవరావు ఆక్షేపణ

**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** కూటమి ప్రభుత్వం తేది 27/11/2025 నెం.1491 విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లో వున్న మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, రాంబిల్లి మండలాలను నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో కలిపి వేయడం జరిగింది. ఈ మార్పు ఈ మండలాల్లో వున్న రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పక తప్పదు. మునగపాక మండలానికి అత్యంత సమీపంలో ఉన్న అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కాదని చాలా దూరంలో ఉన్న నక్క పల్లి డివిజన్ కు మార్చడాన్ని సిపిఐభారత కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మండలం కార్యదర్శి ఎం ఏ మాధవరావు తెలిపారు. ప్రజలతో గాని, రైతు సంఘాలతో గాని, రాజకీయ పార్టీలను గానీ సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకున్న యీ నిర్ణయాన్ని తీవ్రంగా యీ ప్రాం తం ప్రజలు పరిగణిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు త్వరలోనే తమ నిరసనలను ప్రభుత్వానికి తెలియ జేస్తారన్నారు.

## డ్రగ్స్ కు అలవాటు పడకండి

## కుటుంబాలను శోకసముద్రం చేయకండి

### నాగులపల్లి హైస్కూల్లో డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న మునగపాక ఎస్ ఐ ప్రసాద్ రావు




**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** నాగులపల్లి హై స్కూల్లో "సంకల్పం" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడమైనది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మునగపాక ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలు కూడా ఎలా నాశనం అవుతున్నాయో విద్యార్థులకు వివరంగా తెలియ జేయడమైనది. డ్రగ్స్ అలవాటు కారణంగా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం, ఆరోగ్య సమస్యలు తీవ్రమవడం, చదువు-ఉద్యోగాలు కోల్పోవడం, కుటుంబ బంధాలు దెబ్బతినడం వంటి విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ గురించిన అనుమానాస్పద సమాచారం ఉన్నపుడు వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించడమైనది.

## మృతి చెందిన అత్యంత వయోవృద్ధులు కిల్లో కృష్ణారావు హుకుంపేట మండల వాసి



**గూడెం/ సీలేరు నవంబర్ 28:( మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, తీగలవలస పంచాయతీ, ఓలుబెడ్డ గ్రామానికి చెందిన కిల్లో కృష్ణారావు శుక్రవారం మరణించిన విషయాన్ని కుటుంబ సభ్యులు ఆలస్యంగా వెలుగులోకి తీసుకొచ్చి తెలిపారు. కిల్లో కృష్ణారావు వయసు వందేళ్లు పైనే ఉండొచ్చని, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరి చూపు కోసం వందలాది మంది తరలి వచ్చారు.

### పాడైన రోడ్లను బాగు చేయించి ఆదర్శంగా నిలిచిన

# జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సూర్యచంద్ర



**నాతవరం, నవంబర్ 28( మనసులో మాట)..** నాతవరం మండలంలోని చెర్లోపాలెం గ్రామ మార్గంలో ఇటీవల ముంతా తుఫాన్ ప్రభావంతో రహదారి తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల కారణంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, రోగులు, ఉద్యోగస్తులు రోజువారీ ప్రయాణాల్లో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర శుక్రవారం సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా ముందుకు వచ్చారు.
తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి, చెర్లోపాలెం మార్గంలోని గండిని పూర్తిగా పూడ్చించి రాకపోకలను సవ్యంగా కొనసాగేలా చేశారు. ఇదే కాకుండా చెర్లోపాలెం, జిల్లెడుపూడి, లక్ష్మీపురం, పార్వతీపురం, వెంకయ్యపాలెం వంటి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే మార్గంలో ఉన్న గుంతలను కూడా పూడ్చించి స్థానిక ప్రజలకు ఊరట కలిగించారు. సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని, వెంటనే స్పందించి, ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా స్వంతంగా ముందడుగు వేసిన సూర్యచంద్ర చర్యను స్థానికులు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నారు.
గ్రామస్తులు మాట్లాడుతూ నాయకుడు అంటే ఇలానే ఉండాలి. మాటలు కాదు, పనులు మాట్లాడాలి. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు వెంటనే స్పందించి సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ అని ప్రశంసలు కురిపించారు. సామాజిక బాధ్యతతో, ప్రజల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పనిచేయడం ద్వారా సూర్యచంద్ర రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

# వచ్చే ఏడాదిలో జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా మార్చే లక్ష్యం

### - సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ (సీడ్)




**అనకాపల్లి రూరల్, నవంబర్ 28 మనసులో మాట..** బాల్యవివాహాలను దేశవ్యాప్తంగా నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మక 100 రోజుల తీవ్ర చర్య ప్రణాళికకు ప్రేరణగా,సీడ్ ఎన్జీవో సంస్థ అన్ని విభాగాలతో చేయి కలిపి, కేవలం ఒక సంవత్సరంలోనే జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా ప్రకటించే సంకల్పాన్ని వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా 'బాల వివాహ ముక్త భారత్' ఒక సంవత్సరం పూర్తయ్యిన సందర్భంగా ప్రారంభించిన ఈ 100 రోజుల తీవ్ర అవగాహన ప్రచారం పాఠశాలలు, విద్యాసంస్థలు, వివాహాలు జరుగే ఆధ్యాత్మిక స్థలాలు, వివాహ సంబంధ సేవలందించే వారు, అలాగే పంచాయతీలు , మున్సిపల్ వార్డులను ముఖ్యంగా లక్ష్యం చేసుకుని, ఈ శతాబ్దాల నాటి బాల్యదోపిడీకి తెరదిద్దడమే రూపొందించబడింది. సీడ్ ఎన్జీవో అనేది 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' (జే ఆర్ సి) అనే భారతదేశంలోనే అతిపెద్ద నెట్వర్కు భాగస్వామి. 250కి పైగా సంస్థలు కలిసిన ఈ నెట్వర్క్ 451 జిల్లాల్లో బాల్యవివాహాల నిర్మూలన కోసం పని చేస్తోంది. గత ఒక ఏడాదిలోనే ఈ నెట్వర్క్ దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా బాల్యవివాహాలను అడ్డుకుంది.
2024 నవంబర్ 27న ప్రారంభమైన 'బాల వివాహ ముక్త భారత్' ప్రచారం ఏడాది పూర్తయిన సందర్భంలో సంస్థ పాఠశాలలు, విద్యాసంస్థలు, గ్రామీణ సమాజాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా అంతటా ప్రతిజ్ఞా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. దానిలో భాగంగా ఈ గ్రామం లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ఉత్సాహభరితం.. ఆనందోత్సవం..



**హుకుంపేట నవంబర్ 28 (మనుసు లో మాట)..** మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిక్నిక్ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆనందోత్సవ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో బ్రహ్మాజీరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. విద్యతో పాటు ఆహ్లాదకరమైన ఆటపాటలు, విహారయాత్రలు విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. పాఠ్యపుస్తకాల చదువులకే పరిమితం కాకుండా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, మైండ్ ప్రశాంతంగా, రిలీవ్‌నెస్‌గా ఉండి చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని వివరించారు. ఆరోగ్యకరమైన మనస్సుతోనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలమని ఆయన అన్నారు. ఈ పిక్నిక్ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆటలు ఆడుతూ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ హుషారుగా గడిపారు. సహచరులతో కలసి ఉల్లాసంగా గడిపిన ఈ మధుర ఘడియలు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని కలిగిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా పిక్నిక్‌ను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు డీఈవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల ముఖాల్లో కనిపించిన ఆనందమే ఈ కార్యక్రమానికి నిజమైన విజయమని ఆయన పేర్కొన్నారు.

### డిసెంబర్ 3 న విజయవాడ లో జరిగే

# అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన దీక్ష ను జయప్రదం చేయండి

### అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వై. ఎన్ భద్రం పిలుపు



**అనకాపల్లి, నవంబర్ 28 (మనసు లో మాట):** విజయవాడలో డిసెంబర్ 3 న నిర్వహించనున్న అగ్రిగోల్డ్ బాదితుల అవేదన దీక్ష ను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వై. ఎన్ భద్రం, అధ్యక్ష కార్యదర్శులు కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాలరమణ పిలుపు నిచ్చారు. అనకాపల్లి సిపిఐ కార్యాలయం లో శుక్రవారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వై.ఎన్ భద్రం మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు గత 11 సంవత్సరాలుగా అలుపెరిగిన పోరాటం చేస్తున్నా న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వాలు హామీ లకే పరిమితమవు తున్నయి తప్పా బాధితులకు సరైన న్యాయం అందలేదన్నారు. చాలా మంది భాదితులు తనువు చాలిస్తున్న యాజమాన్యానికి చీమకుట్టినట్టు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా బాధితులకు తక్షణం డిపాజిట్లు చెల్లించాలని విజయవాడలో డిసెంబర్ 3 న జరిగే ఆవేదన దీక్షలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాలరమణ, ఆ అసోసియేషన్ ప్రతినిధులు జెర్రిపోతుల దుర్గారావు, ఎం. చిన్నప్పారావు, కొణతాల శ్రీనివాసరావు, మత్తు సూరిబాబు, జి. వెంకటేశ్వరరావు, ఎస్ అప్పలనాయుడు తదితరులు ప్రసంగించారు. అగ్రిగోల్డ్ సంస్థ కు విలువైన ఆస్తులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొని బాధితులకు పరిహారం చెల్లిస్తామని ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు జరగకపోవడం అన్యాయమన్నారు. ఏవో కారణాలతో కాలయాపన కాకుండా వెంటనే డిపాజిట్ దారులకు సొమ్ము తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నెల మూడో తారీఖున విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన దీక్షకు బాధిత మిత్రులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం

### - పల్లా శ్రీనివాసరావు



**గాజువాక (మనసులోమాట)నవంబర్ 28..** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 135 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు.ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ లకు,బడుగు బలహీన వర్గాలకు,ఆరాధ దైవం, ప్రత్యేకంగా స్త్రీ లకు విద్యాదాత, మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రతిఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు గాజువాక నియోజవర్గం సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాసరావు వహించారు. గాజువాక నియోజకవర్గం బీసీ సెల్.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మార్కెటింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్ బాయి,బీసీ సెల్ అధ్యక్షులు తమిరె శివ ప్రసాద్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డీవీ. సత్యారావు, గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని,నాయకులు అరుణ్ కుమార్ వెంకట్రావు,పోలారావు, 85 వార్డు అధ్యక్షులు కర్రి దశంర్ర , మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ ,రెహమాన్, గంధం యజ్ఞప్రియ ,జ్యోతి, స్వాతి , కిల్లాడి సంతోష్ కుమారి, గల్లా హనిత్, శ్వేత కుమారి,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మోదకొండమ్మ వారికి గ్రైండర్ను అందించిన శివ భక్తులు

**వి మాడుగుల నవంబర్ 28 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయానికి శుక్రవారం గ్రామానికి చెందిన శివ మాల ధరించిన భక్తులు 20 వేల రూపాయలు విలువచేసే గ్రైండర్ను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవెల్లి సంజీవరావుకు ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మకు అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ దాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## సీఐటీయూ అఖిల భారత మహాసభలను

# జయప్రదం చేయాలి

- లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్
- పోస్టర్లు విడుదల చేసిన సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ



**హుకుంపేట నవంబర్ 28 (మనుసు లో మాట)** డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చుతూ సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ నాయకులతో మండల కేంద్రంలో శుక్రవారం గోడపత్రికలు, పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు వి.లక్ష్మణరావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేక విధానాలేనని పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తీవ్రస్థాయి కార్మిక ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.
సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే స్కీమ్ వర్కర్లను, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, కనీస పెన్షన్ నెలకు రూ.9,000 ఇవ్వాలని, ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం)ను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు హైమావతి, కె.రామారావు, జి.ఆనంద్, కౌసల్య, టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత మహాసభలను విజయవంతం చేసేందుకు హుకుంపేట మండలంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## కోటి సంతకాల సేకరణ చేసిన పత్రాలను చిక్కాలకి అందించిన వైసిపి నాయకులు



**పాయకరావుపేట నవంబర్ 28 మనసులో మాట.** వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ లో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం మంగవరం సర్పంచ్ వంగలపూడి సరస్వతి రామారావు మరియు ఈదటం గ్రామశాఖ అధ్యక్షులు పడాల గోవింద్ అధ్యక్షతన కోటి సంతకాలు సేకరణ చేసిన పత్రాలను వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అందించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాస్ రావు, దేవవరపు రాజేష్ ఖన్నా,కిల్లాడా సత్యనారాయణ,దేవవరపు నాగభూషణం, అల్లు చంటి బాబు,పెనుమచ్చు నాగేశ్వరావు మేక శోభన్ బాబు,దేవవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు చేతుల మీదుగా




**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** ఎలమంచిలి నియోజకవర్గం ఎలమంచిలి పార్టీ ఆఫీసులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది .దీనిలో మునగపాకలో ఎస్సీ కాలనీకి చెందిన మోస రాజేష్ కి 41000 300 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు చేతుల మీదుగా మరియు నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి స్టేట్ డైరెక్టర్ బిల్లా స్రవంతి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడాలి మంజు, మునగపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బిల్లా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో కలిపి ప్రజలకు కష్టాలు తేకండి

### మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు

**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** స్థానిక విలేకరులతో శుక్రవారం అచ్చయ్య నాయుడు మాట్లాడుతూ ఏదైనా ఒక ప్రభుత్వం ఏర్పడితే ఆ ప్రాంత ప్రజలకు ఏది చేస్తే మంచి జరుగుతుంది . ఏ పథకం ద్వారా ప్రజలను మంచి చేయగలుగుతాము ,ఏమి చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుంది, ఏం చేయడం ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి యువత ఉత్తమమైనటువంటి బాటలో నడవడానికి అవకాశం ఉంటుంది, ఏమి చేయడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి, ఏం చేయడం ద్వారా ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి, ఏం చేయడం ద్వారా ప్రజలు ఆర్థికంగా బలపడడానికి అవకాశం ఉంటుంది అని ఆలోచించి చేసే ప్రభుత్వం ఉత్తమమైనటువంటి ప్రభుత్వం అవుతుంది. ఎక్కడో విశాఖపట్నంలో ఉన్నటువంటి రెవిన్యూ డివిజన్ లో కాకుండా అనకాపల్లి పరిసర ప్రాంత ప్రజలకు దగ్గరగా ఉండే విధంగా అనకాపల్లిలో ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ఆ రెవెన్యూ డివిజన్లో అనకాపల్లి, కసింకోట, మునగపాక మండలాలు అన్నిటినీ కూడా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లో గతంలో ఉన్నటువంటి పాలకుల పుణ్యమా అని సేవలు చేస్తూ ఉంటే ఇప్పుడు వచ్చినటువంటి ఈ కూటమి ప్రభుత్వం మునగపాక మండలాన్ని అనకాపల్లికి దగ్గరగా ఉన్నప్పటికీ కూడా మీకు సేవలు అందాలంటే నాలుగైదు కిలోమీటర్లు వెళ్తే సరిపోదు 60 - 70 కిలోమీటర్లు వెళ్తేనే మీకు దాని తాలూకా విలువ తెలుస్తుంది అని భావించారో ఏమో కానీ నక్కపల్లిలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేసి అందులో మునగపాక కలపాలని భావిస్తున్నారు. దయచేసి యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు , స్థానిక ప్రజాప్రతినిధులు , స్థానిక కూటమి నాయకులు ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మునగపాక మండలాన్ని యధావిధిగా అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లో కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాను.

## ఇసుక దోపిడీపై మాడుగుల ఎమ్మెల్యే కన్నెర్ర

- అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలకు పిలుపు
- భవిష్యత్తు అవసరాల కోసం ఇసుక మేటలను కాపాడుకోవాలి



- మాడుగుల నియోజకవర్గం సరిహద్దులు దాటితే ఊరుకునేది లేదు

**దేవరాపల్లి,నవంబర్ 28(మనుసులో మాట):** మాడుగుల నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, తరలింపు వ్యవహారంపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి గళమెత్తారు. ఇసుక దోపిడీని అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేసారు. స్థానిక వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. ?దేవరాపల్లి లో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇసుకను పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ధైర్యంగా, ఎంతైనా వాడుకోవచ్చని, అయితే అది మాడుగుల సరిహద్దులు దాటకూడదు అని తేల్చి చెప్పారు. ఎవరైనా సరే, పై నుంచి వచ్చి గుండాయిజం చేసి, లారీలు, ట్రాక్టర్లు ఎక్కించి ఇసుకను అక్రమంగా అర్బన్ ప్రాంతాలకు తరలించాలని చూస్తే ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, సచివాలయ అధికారులకు ఇప్పటికే తాను ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. భవిష్యత్తులో హౌసింగ్ పథకాలు అమలైనప్పుడు ఇసుక కొరత ఏర్పడితే పేదలు ఇబ్బంది పడతారని, కాబట్టి ఇసుక మేటలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## 15.5 కోట్లతో నిర్మించిన బౌద్ధ క్షేత్ర లేజర్ స్క్రీన్ థియేటర్, హరిత రిసార్ట్ లు నిరుపయోగంగా మారాయి

### తక్షణ వినియోగానికి సిద్దార్థ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం, ప్రజా సంఘాలు వినతి



**అనకాపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):** అనకాపల్లి మండలం శంకరం లోని ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రం ప్రాంగణంలో పదిహేను నెలల క్రితం అర్భాటంగా 15.5 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన బుద్ధుని చరిత్ర తెలిపే లేజర్ స్క్రీన్ థియేటర్, హరిత రిసార్ట్ లను వినియోగించక పోవడం వల్ల నిరుపయోగమయ్యాయి. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని నుంచి పర్చువల్ పద్ధతిలో ప్రారంభించి 15 నెలలు కావస్తున్నా, పర్యాటకులకు వినోదాల అందించే హరిత రిసార్ట్ ( ఫుడ్ కోర్ట్ ) , బుద్ధుని, బొజ్జన్నకొండ చరిత్రలతో కూడిన చిత్రప్రదర్శన ప్రదర్శించే లేజర్ స్క్రీన్ థియేటర్ లను ఇంత వరకు వినియోగానికి రాకుండా ఉన్నాయి. ఏదేమైనా పర్యాటకులు, సందర్శకులకు అహ్లాదాన్ని అందించే మౌలిక సదుపాయా లను దృష్టిలో ఉంచుకొని తక్షణమే హరిత రిసార్ట్ ( ఫుడ్ కోర్ట్ ) లను వినియోగం లోనికి తీసుకురావాలని సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం అన్నారు. ఈ సందర్భంగా బల్లా నాగభూషణం మాట్లాడుతూ 15.5 కోట్ల రూపాయల కేంద్ర రాష్ట్రా ప్రభుత్వ నిధులతో బొజ్జన్నకొండ ను అధునాతన రీతిలో మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి ప్రారంభించి 15 నెలలు గావస్తున్నా గాని ఇంతవరకు పర్యాటక సందర్శకులకు హరిత రిసార్ట్స్, ( ఫుడ్ కోర్ట్ ) గాని, బుద్ధుని చరిత్ర , బొజ్జన్నకొండ చరిత్రలతో కూడిన చిత్ర ప్రదర్శనను ప్రదర్శించే అధునాతన లేజర్ స్క్రీన్ థియేటర్ ను గాని అందుబాటులోకి రాకపోవడం తో ఇక్కడ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఎంతో అసహనానికి గురవుతున్నారని తెలిపారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్ , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తక్షణమే స్పందించి తగు చర్యలకు ఆదేశాలను ఇచ్చి ఈ సమస్యలను పరిష్కరి%శీ%చాలని నాగభూషణం కోరారు. ఈ కార్యక్రమంళలో సిద్దార్ద సంస్థ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, జిల్లా బుద్దిస్ట్ సొసైటీ ప్రతినిధి బండి అప్పారావు పాల్గొన్నారు.

## శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహం నిర్మాణానికి భూమి పూజ

### భూమి పూజ చేస్తున్న తోటాడ సర్పంచ్ దొడ్డి మంగ వేణికోటేశ్వరరావు



**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** మండలంలో గల తోటాడ - గవర్లఅనకాపల్లి గ్రామంలో త్రిమూర్తుల గుడి సమీపాన శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహం నిర్మాణముకు భూమిపూజ చేయడ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు మాట్లాడుతూ సత్తమ్మ తల్లి విగ్రహ నిర్మాణానికి వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని అన్నారు. మాజీ సర్పంచ్ పోలమరశెట్టి నాగేశ్వరరావు, తోటాడ క్లస్టర్ గౌరిసేవసంఘం అద్యక్షులు పోలమర శెట్టి ఆనందరావు, భాగేశ్వరావు, భుజంగరావు, సాంబశివరావు, పరమేశ్వరరావు, ప్రసాద్, అనిల్ కుమార్, మహాలక్ష్మి నాయుడు, కొండమ్మ, సుధాకర్, మల్ల ప్రసాద్, వెంకట్, నాయుడు, బుజ్జి, గంగాజీ పాల్గొన్నారు.

## కాణిపాకం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా రైవాడ వాసి

- మాజీ సర్పంచ్ 'చల్లా కృష్ణవేణి' కి రాష్ట్ర పదవి - చల్లా నానాజీ పార్టీ సేవలకు గుర్తింపు
- ఎమ్మెల్యే బండారును మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణవేణి



**దేవరాపల్లి,నవంబర్ 28(మనుసులో మాట):** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా దేవరాపల్లి మండలం, రైవాడకు చెందిన చల్లా కృష్ణవేణి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఈ పదవికి నియమించగా, బుధవారం ఆమె కాణిపాకంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం కృష్ణవేణి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రస్థాయి పదవిని చేపట్టిన కృష్ణవేణిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. తనకు ఈ కీలక పదవి దక్కడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కూటమిలోని నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత శ్రద్ధ, భక్తులతో నిర్వహిస్తానని ఆమె తెలిపారు. కృష్ణవేణి గతంలో రైవాడ సర్పంచ్ గా పనిచేశారు. కృష్ణవేణి భర్త చల్లా నానాజీ తెలుగుదేశం పార్టీలో జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పటిష్టతకు కృషి చేసిన సీనియార్టీ కలిగిన నాయకుడిగా ఆయనకు పేరుంది. నానాజీ సేవలను గుర్తించి, ఆయన సతీమణికి ఈ పదవి లభించడం పట్ల పలువురు టీడీపీ సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణవేణికి పలువురు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పీఎం జన్మన్ పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### బీసివై పార్టీ జిల్లా కమిటీ కే రాజన్ డిమాండ్



**గూడెం/సీలేరు నవంబర్ 28:( మనసు లో మాట)..** అల్లూరి జిల్లా పాడేరు! కలెక్టర్ గారికి బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్ వారి ఆదేశాల మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత 6నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చెయ్యాలి రాష్ట్రపతి గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పీఎం జన్మన్ గృహ నిర్మాణాలు చేసుకోవడం కోసం లబ్ది దారులు తమకున్న పాత ఇల్లులను కూల్చి కొత్త నిర్మాణాలు చేపట్టారు సమయానికి బిల్లులు చెలిపు లేక నిర్మాణాలు అర్ధంతరంగా ఉండిపోయాయి ఉన్న ఇల్లులు తీసివేసి వర్షంకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అలాగే నేటి చలికాలంలో తీవ్ర ఇబ్బందులు గురవుతూ వృద్ధులు పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు కవర్లు కప్పుకుని రేకు షెడ్లో నివాసం ఉంటున్నారు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వారు తక్షణమే నిధులు విడుదల చెయ్యాలి మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా లక్ష రూపాయలు ఇస్తామన హామీని తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టు కోవాలి మరియు ( ఎన్ ఆర్ జీఈస్) నుండి 39వేల రూపాయలు ఇప్పటికీ ఏ ఒక్కరికి జామ కాలేదు దీనికి రాష్ట్ర ప్రభుత్వమా..? లేదా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మా అనుబ్రశ్నించారు..? తక్షణమే చెల్లించకపోతే బారి ఎత్తున్న బీసీ వై పార్టీ లబ్ది దారులు పక్షమున పోరాడుతుందని హెచ్చరించారు ఇంకా అధికారులు స్పందించని పక్షమున పార్టీ అధ్యక్షులు రామ చంద్ర యాదవ్ స్పందిస్తూ ఈ సమస్యను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకునివెళ్లి 20రోజులో పూర్తి సమాచారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిల్లో రాజన్, అరకునియోజకవర్గ నాయకులు సీదేరి భాస్కర రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాంగి నవీన్, మండల ఉపాధ్యక్షులు కిల్లో సోమేష్, అరకు నియోజక టీడీపీ యూత్ అధ్యక్షులు కొర్ర సత్తిబాబు, పెదబయలు మండల నాయకులు కొర్ర అఖిల్, అనంతగిరి మండల నాయకులు వంతల రాజేష్, %+%.మాడుగుల బీసీ వై పార్టీ మండల అధ్యక్షులు వంతల మల్లేశ్వరరావు, హుకుంపేట మండల నాయకులు కిల్లో ప్రసాద్, దుంబ్రిగుడ మండల నాయకులు సీదేరీ బాలరాజు, కొర్ర కామేష్, పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో పాల్గొన్న పెదమాకవరం

## బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని లకు గోల్డ్,సిల్వర్ మెడల్స్



**కొయ్యూరు నవంబర్ 28 (మనసులో మాట):** శ్రీకాకుళం లో ఈనెల 23వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని పెద మాకవరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు 14 మంది పాల్గొని వారిలో పది మంది గోల్డ్ మెడల్స్, నలుగురు సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరికి ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య చేతుల మీదుగా సర్టిఫికేట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం సంధ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆత్మ రక్షణ కోసం బాలికలు కరాటే వంటి విద్య నేర్చుకోవడం ఎంతో అవసరమని, దీని ద్వారా క్రమ శిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని లకు ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ పద్మావతి, పాఠశాల సిబ్బంది, కరాటే మాస్టర్ మర్రి శ్రీను పాల్గొన్నారు.



## నక్కపల్లి రెవిన్యూ డివిజన్ వద్దు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ ముద్దు

### మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్

**మునగపాక, నవంబర్ 28, మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. మునగపాకలో శుక్రవారం బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో,అదేవిధంగా యలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపవద్దని కోరుతూ ప్రెస్ మీట్ ద్వారా డిమాండ్ చేస్తున్నారు.

## సంకాంగ్రెస్ పార్టీ సంఘటిత నిర్మాణ కార్యక్రమం



**వి మాడుగుల నవంబర్ 28 (మనసులో మాట)..** దేశంలో కాంగ్రెస్ పార్టీ సంఘటిత నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా జాయింట్ సెక్రెటరీ సుశాంత్ మిశ్రా పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మాడుగులలో నాలుగు మండలాలకు సంబంధించి నిర్వహించిన సమావేశంలో సుశాంత్ మిశ్రా మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి 8 రోజులు జిల్లాలో పర్యటిస్తామని పేర్కొన్నారు ఆసక్తి ఉన్నవారు ఎవరైనా జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు అన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కాంగ్రెస్ కర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే సుశాంత్ మిశ్రా ను దుశాలవతో సత్కరించారు ,దేశంలో జరుగుతున్న ఎన్నికలలో ఓట్లు చోరీ ఎక్కువగా జరుగుతుందని దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల కొండలరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న, ఏఐసీసీ జాయింట్ సెక్రెటరీ మేడ సురేష్, ఎం ఏసు రాజు, బొంతు రమణ అనకాపల్లి పార్లమెంట్ పరిశోధన సమాన్యయ కర్త బోయిన భానుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### పంచాయితీ యువ నాయకుడు దామోదర్..



**దుంబ్రిగుడ, నవంబర్ 28, (మనసులో మాట):** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని పోతంగి పంచాయితీ యువ నాయకుడు దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని పోతంగి పంచాయతీ బోడిగూడ, శీలం గొంది యువతకు శుక్రవారం వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలనిచెప్పారు. అనేకమంది యువత విద్యకు క్రీడలకు దూరమై మత్తు పదార్థాలకు బానిసై కుటుంబానికి, విద్యకు బంగారు భవిష్యత్తుకు దూరమై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో ఉన్న చదువుకున్న యువత మత్తు పదార్థాలపై వల్ల కలిగే నష్టాలపై తెలియని వాళ్లకు అవగాహన కల్పించే అవసరం కూడా ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ చాంబర్ ప్రారంభం



**చీడికాడ నవంబర్ 28, (మనసులో మాట)..** చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కురచా జయమ్మ ఎంపీపీ చాంబర్ ను శుక్రవారం ప్రారంభించారు ఇటీవల ఎంపీపీ ఛాంబర్ మరమ్మతులు చేపట్టారు మరమ్మతు పనులు పూర్తి కావడంతో ఎంపీపీ జయమ్మ ప్రారంభించారని ఎంపీడీవో హేమ సుందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో పట్నాల గోపి సూపర్డెంట్ శ్రీనివాస్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు స్వాతి చిన్నమ్మలు మండల పరిషత్ కోప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ ఎంపీటీసీలు గెంజి స్వాతి బాలాజీ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు



## గ్రేడ్ 1 అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా కన్నూరు అప్పలనాయుడు

**కశింకోట, మనసులో మాట** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ..లా డిపార్ట్‌మెంట్ నుంచి జారీ అయిన ఉత్తర్వుల మేరకు ప్రముఖ న్యాయవాది కన్నూరు అప్పలనాయుడు విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయస్థానం సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల పరిధిలో గ్రేడ్-1 అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా అధికారికంగా విధుల్లో చేరారు. ఈ కార్యక్రమానికి అప్పలనాయుడు కుటుంబ సభ్యులు, కసింకోట మండలం మాజీ మండల ప్రెసిడెంట్ కుంద్రపు రామానాయుడు, పి.పి ఎస్ .నాయుడు, రెడ్డి అప్పలనాయుడు, యడ్ల సత్యనారాయణ, స్వగ్రామమైన అనకాపల్లి జిల్లా కసింకోట మండలం పాత కన్నూరు పాలెం గ్రామానికి చెందిన రెడ్డి మహాలక్ష్మి నాయుడు, బండారు అప్పలనాయుడు, మంగి శ్రీను, హరీష్, కర్రీ అప్పారావు, కన్నూరు నూకి నాయుడు, కన్నూరు నాయుడు, కోనేటి పెంటయ్య, కర్నూలు రామనాయుడు, పైడితల్లి, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై, ఈ ఘనతను మరింత ప్రత్యేకంగా నిలిపారు.

ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, అప్పలనాయుడు తన వినయం, నిబద్ధత, న్యాయపరమైన అవగాహనతో ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పలువురు అభినందనలు అందుకున్న అప్పలనాయుడు మాట్లాడుతూ తనపై ప్రభుత్వం ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల న్యాయ ప్రయోజనాల పరిరక్షణకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు సత్వర న్యాయం అందే విధంగా ప్రభుత్వం తరపున నిజాయితీతో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని అప్పలనాయుడుకు శుభాకాంక్షలు అందజేశారు.

## సుబ్బరాజు ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**ఎస్. రాయవరం, నవంబర్ 28,(మనసులో మాట)::** ఎస్. రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ కొవ్వూరు సుబ్బరాజు ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటూ ఎస్. రాయవరం కు చెందిన సోమిరెడ్డి నూకరాజు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసారు. సుబ్బరాజు బిక్షాటన కోసం గెడ్డపాలెం వచ్చి ఇక్కడ స్థిర పడ్డారని, ఆయనకు తిమ్మాపురం తదితరప్రాంతాల్లో సుమారు మూడున్నర ఎకరాలు పోలం కల్గి ఉన్నారన్నారు. సుబ్బరాజుకు వివాహం కాలేదని, ఎవరూలేరని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. సుబ్బరాజు ఈ ఏడాది మార్చిలో స్వర్గస్థులయ్యారని, అనంతరం ఆయన వద్ద కూలీగా పనిచేసిన గ్రామానిచెందిన వ్యక్తి ఆ ఆస్తిని అనుభవిస్తున్న ట్లుతెలిపారు. సుబ్బరాజు గతంలోతన భూములను స్థానిక శివాలం నిర్వహణకు ఇస్తానంటూ గ్రామస్తులు కు తెలిపినందున ఆయన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆలయ అభివృద్ధి కీ అప్ప గించాలంటూ సి ఎంకు పంపిన విజ్ఞాపనలో కోరారు.

## కొంగ సింగిలో వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య

### పోలిసులు కేసు నమోదు

**గొలుగొండ,నవంబర్ 28(మనసులో మాట)..** గొలుగొంద మండలం, కొంగసింగి గ్రామంలో గురువారం తెల్లవారుజామున జరిగిన హృదయ విదారక ఘటనలో వివాహిత అరిటా లక్ష్మీపార్వతి (26) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి భర్త అరిటా ప్రసాద్ విరమణ పొందిన నేవీ ఉద్యోగి. ఇటీవలి కాలంలో ప్రసాద్ బెట్టింగ్‌లలో పాల్గొంటూ అప్పుల పాలవుతున్నాడు. భర్తను పలుమార్లు మందలించినా, బెట్టింగ్ ఆపకపోవడంతో లక్ష్మీపార్వతి తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.సంఘటనపై సమాచారం అందుకున్న గొలుగొండ ఎస్సై పి. రామారావు వెంటనే స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి పప్పల కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతురాలికి మూడున్నర ఏళ్ల బాబు వున్నారు.

# ఆ వ్యక్తి బహువచనం...




ఒక చినుకు ఎడారిలో పడుతుంది. మరొకటి సముద్రంలో పడి సముద్రమైపోతుంది. ఇంకొకటి నెర్రెలు విచ్చిన నేలమీద... ఎండిపోతున్న మొక్కమీద పడి దానికి జీవమై...తన అస్తిత్వాన్ని నిలుపు కుంటుంది. అ చినుకే అవిభక్తకుటుంబానికి ..విశ్వవీచికల్కె విలువలని విస్తరించుకుంటుంది. మనసు కూడా చినుకు లాంటిదే. మనసు మనిషిని ,మనీషిని చేసేందుకు పవిత్రమైన పయనంలో పరుగులు పెట్టిస్తుంది. దాని మాట వింటే మనుగడ చూపెడుతుంది. పుట్టుకతోనే మహనీయుల కు వారసత్వసంపదగా పుట్టి తన ఆలోచనలు.. ఆలంబనగా తండ్రి నీడన పదనుపెట్టుకుని పరులకోసం..పాటుపడని నరుని బతుకు దేనికని ప్రశ్నించుకుని కృష్ణాజిల్లా చీమలపాడు నుంచి విజయనగరం బాబామెట్ట వరకు తన సేవలను వివిధ రూపాల్లో ప్రజల ఒడికి చేర్చిన మహోన్నత వ్యక్తిత్వం సంతరించుకున్న మనీషి...డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్. అతని సేవలకు స్పందించే ఇచ్చిన గౌరవం డాక్టరేట్. వారి తండ్రి పేరు సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా. వారి గురుదేవులు హజరత్ ఖాదర్ష్ ఖాదర్ వలి బాబా(ర.అ). వారి అడుగుజాడల్లో నడవటం తన జీవన విధానం. విజయనగరం కేంద్రంగా ఏటికె అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎందరికో మార్గదర్శకులుగా మారారు. వివిధ సేవాకార్యక్రమాలు ముఖ్యంగా అన్నదానం... వస్త్రదానం, విద్యా తదితర రంగాల్లో ఆర్థిక ప్రోత్సాహం, వృద్ధాశ్రమం..దానికి బాటగా... మట్టి పాత్రల తయారీ కేంద్రం(టెర్రాకోట్), ఇలా బహురూపంగా తన సేవాధృక్పథాన్ని విస్తరించుకున్నారు. అలాగే ఆధ్యాత్మిక ప్రవచనాలద్వారా పలువురుని ఆకట్టుకున్నారు. ఆధ్యాత్మిక కేంద్రమయిన బాబామెట్ట ఖాదర్‌వలి ఆశ్రమ పునరుద్ధరణ పనుల్లో తానూ కూడా మట్టిగా..తట్టగా..... పనివాళ్ళతో పరికరంగా మారాడు. శిధిలమవుతున్న ఆధ్యాత్మిక కేంద్రానికి విద్యుత్ కాంతులతో కొత్త వెలుగులు పంచాడు. అలాగే ఆ మట్టిరోడ్లని మలిచి తారురోడ్డుగా చేయాలన్నతలంపుతో స్థానిక పురపాలక సంఘానికి అర్జిపెట్టి ఆ పనులకు తన సాయం అందించారు. ప్రకృతి వైపరీత్యాలతో సతమతమయిన ఆంధ్రరాష్ట్ర ప్రజలకు గత తుఫాన్లు కన్నీటి మిగల్చగా..తాను "నేనున్నానని ఆదుకుంటూ విజయవాడ.. పరిసరప్రాంతాల్లోనే కాదు.. విజయనగరం పరిసరప్రాంతాల్లో ప్రజలకు అన్నదాన కార్యక్రమాలతో బాటు వెసులుబాటుకు తగ్గట్టుగా వస్త్రదానాన్ని చేశారు. ఇక కరోనా సమయంలో తాను కరోనా బాధితుల చెంతకు వెళ్ళి నిత్యం క్వారెంటెన్ రూమ్‌లో ప్రవేశించి వారికి ఆహారాన్ని అందించేవారు. అంతేకాకుండా కుల, మత వర్గ, మత, రహితంగా ఎందరినో ఆదరించి వారి పరిస్థితులని

## వైద్యకళాశాలల ప్రవేటీకరణ ను వ్యతిరేకిస్తూ సంతకాలు సేకరణ



**ఎస్. రాయవరం, నవంబర్ 28,(మనసులోమాట):** మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపి చేపట్టిన కోటిసంతకాల సేకరణలో భాగంగా ఎస్. రాయవరం మండలం లోని కర్రవానిపాలెం, లింగరాజుపాలెం గ్రామాలలో శుక్రవారం సంతకాలు సేకరణ చేపట్టారు. వైఎస్సార్సీపి పాయకరావుపేట నియోజకవర్గ ఇన్ చార్జి కంబాల జోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రవేట్ వ్యక్తులు కు అప్పగించేందుకు చూస్తుందనిఅన్నారు. మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూతూ కోటిసంతకాల సేకరణ ఉద్యమం చేపట్టిందన్నారు. పార్ట అధినేత జగన్ ఆదేశాలు మేరకు గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టామని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణ వద్దంటూ సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు మధు, నూకినాయుడు, బంగారి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి



**నర్సీపట్నం ,నవంబర్ 28 (మనసులో మాట)..** నర్సీపట్నం సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సీఐటీయూ సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని, బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. వెనుకబడిన వర్గాలు చదువుకోవాలని, మహిళలు చదువుకోవాలని పాఠశాలలను ఏర్పాటుచేసి జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పేదలకు మహిళలకు విద్య నేర్పించేవారని అన్నారు. అటువంటి సంఘ సంస్కర్తలు ఆశయం కోసం అందరూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఎల్.గౌరీ, కేవి.సూర్యప్రభ, సీఐటీయూ నాయకులు అడిగర్ల రాజు, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మిడ్డేమిల్ సంఘం నాయకులు ప్రసన్న, ముఠా సంఘం గోవిందు, నానాజీ, సత్య తదితరులు పాల్గొన్నారు.

## 69వ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు లంకెలపాలెం లో ఘనంగా ప్రారంభం



**పరవాడ:** నవంబర్ 28: (మనసులో మాట) జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో లారస్ ల్యాబ్స్ సహకారంతో మూడు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాల బాలికల ఖో ఖో ఛాంపియన్షిప్ అండర్ 14 పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాల బాలికలు పాల్గొనే ఈ క్రీడా పోటీలను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు పొడవు ఉండే జాతీయ త్రిపార్న పతాకాన్ని క్రీడాకారులు ర్యాలీగా ప్రదర్శించారు. జాతీయ జెండా ర్యాలీని అతిథులు జండా ఊపి ప్రారంభించారు. లంకెలపాలెం జంక్షన్ మీదుగా పోటీలలో పాల్గొనే విద్యార్థులు జాతీయ పతాకాన్ని ఊరేగింపుగా ర్యాలీగా చేస్తూ ప్రదర్శించారు. జాతీయ ఐక్యత భావాన్ని కలిగించే విధంగా దారి పడువునా నినాదాలు చేశారు. బాణాసంచా పెద్ద ఎత్తిన కాల్చుతూ విద్యార్థులు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వెళుతూ క్రీడా స్ఫూర్తిని నెలకొల్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు పలువురని ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, జిల్లా విద్యాశాఖ అధికారి సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ప్రశాంత, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. క్రీడల వల్ల సంతోషం. ఆనందం, ఆరోగ్యం, స్ఫూర్తి, స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడాలన్నారు. ఈ క్రీడా పోటీలకు ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ ఫార్మా సంస్థ లారస్ ల్యాబ్స్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు , క్రీడల అభివృద్ధికి లారస్ ల్యాబ్స్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ పూజారి శైలజ, ఉప విద్యాశాఖాధికారి పీ. అప్పారావు, 79 వ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ గుర్రం అప్పలరాజు, ఎంఈఓ దివాకర్రావు, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం శ్రీధర్ రెడ్డి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, క్లస్టర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శులు టి. నాగేశ్వరరావు, కేఎం నాయుడు, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు గోపీనాథ్, పెద్ది నాయుడు, గ్రౌండ్ ఇంచార్జ్ ఎం.వి నాగేశ్వర రావు, లక్ష్మి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వాడకం వల్ల మానవుని మనుగడకు ఎంతో మేలు..

### గోమంగి మండల సాధన సమితి బృందం



**పాడేరు నవంబర్ 28 మనసులో మాట:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తమ చేతుల్లో లేదనడానికి ఎటువంటి సందేహమే లేదు. వ్యవసాయ ఉత్పత్తులు మొత్తం ఎరువుల కోరల్లో చిక్కుకుపోయింది. దాంతో ప్రజా ప్రయోజనానికి ఎంతో నష్టం వాటిల్లే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చిరుధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని బారి ఎత్తున ప్రచారం కూడా ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ టి డి ఏ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సాధికారత సంస్థ ద్వారా ప్రతి శుక్రవారం ఐ టి డి ఏ లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో నుండి వస్తున్న కల్పిదారులకు ప్రచారం చేయడంతో పాటు కొనుగోలు వాటి వాడకం వల్ల మానవుని మనుగడకు ప్రయోజనాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేసే క్రమంలో పెదబయలు మండలానికి చెందినా గోమంగి మండల సాధన సమితి బృందం బొంజు బాబు జెడ్పీటీసీ ఎంపీపీ బోండా వరహాలమ్మ, కూడా రాధాకృష్ణ, కొమ్ము అనంత పద్మనాభం, వై కుమార్, రవి వర్మ, రమేష్ బాబు, యువరాజ్, లు స్వయాన మిలిట్స్ తో తయారు చేసిన రాగి అంబలి కొని తాగుతూ ప్రచారం చేశారు. దాంతో స్పందనకు వచ్చిన పలువురు వారి ప్రచారానికి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి బృందం వారు మీడియాతో మాట్లాడుతూ.. మన పూర్వీకులు చిరుధాన్యాలు పండించి వాటినీ వడ్డం వల్ల ఆరోగ్యంగా ఉంటూ ఎక్కడ పని చేసేవారని, అదికంగా ప్రోటీన్స్ మానవుని మనుగడకు ప్రయోజనాలను అందించే విధంగా ఉండేదని అన్నారు. కాగా ఇప్పుడున్న జనరేషన్లో ఇదేమీ ఎక్కడం లేదని రకరకాల తినుబండారాలు తింటూ కావాలనే అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటూ ఆసుపత్రి పాల్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికార్ల చిరుధాన్యాల వ్యవసాయ రంగం అభివృద్ధి కి ఎంతో కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సాధికారత సంస్థ ప్రతినిధి చిట్టపులి. జగదాంబ పాల్గొన్నారు



## పెదవలస గ్రామంలో రైతన్నా! మీకోసం

**గూడెం/ సీలేరు నవంబర్ 28:(మనసు లో మాట)..** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం పెదవలస గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో రైతన్నా! మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డిమాండ్ ఆధారిత పంటలు సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరిగు ఉండదని ప్రభుత్వం నుంచి మద్దతుగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద సంవత్సరానికి రూ. 20000 సాయం అందిస్తున్నారని ఇప్పటికే రెండు విడతలుగా రూ 14000 సాయం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, మాజీ జెడ్పిటిసి గంట నలిని, ఏఎంసి డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, సంకడ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, ఉపాధ్యక్షులు పాడి శ్రీనివాసరావు, పెదవలస గ్రామ కమిటీ అధ్యక్షులు నూకరాజు, పైసా ఉపాధ్యక్షులు కంకిపాటి గిరిబాబు, దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ కొరుప్రోలు మహేష్,గడుతూరి ఈశ్వరరావు 43 బూత్ ఇంచార్జి, కంకిపాటి శ్రీనివాసరావు 42 బూత్ ఇంచార్జి, లక్కవరపేట గ్రామాకమిటీ ప్రధాన కార్యదర్శి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీలేరులో మెగా వైద్య శిబిరం

### - సినీ నటుడు సాయికుమార్ ప్రారంభం



**గూడెం/సీలేరు నవంబర్ 28:(మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీస్ మేకర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జీకే వీధి మండలం సీలేరులో శుక్రవారం రోజున మెగా వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, మరియు జనరల్ వైద్య నిపుణులు పాల్గొన్నారు. గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక గిరిజనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, నిపుణులైన వైద్యుల నుంచి వైద్య సేవలను మరియు సలహాలను పొందారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మైత్రి కార్యక్రమం గిరిజనుల నుంచి మంచి స్పందన పొందింది.

## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

### స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మపతి



**నర్సీపట్నం ,నవంబర్ 28 (మనసులో మాట),,** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తెలిపారు. పట్టణంలోని శ్రీకామాక్షి ఏకాంబరేశ్వర, శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ పున:నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శంకు స్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆలయ నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) ద్వారా మంజూరు చేయించిన రూ.60లక్షల నిధులతో చేపడుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాల అభివఅద్ధి పనులు వేగవంతమయ్యాయన్నారు. నిన్నటి రోజున నూకాలమ్మ వారి గుడి పనులు, నేడు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ పనులు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఆలయాల అభివృద్ధికి ఉదారంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఆమె ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణ పనులను కమిటీ సభ్యులు త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తేవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు మార్షల్ ఆర్ట్స్, కరాటే, ఉష్ణుపై శిక్షణలు



**నర్సీపట్నం ,నవంబర్ 28 (మనసులో మాట)..** నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్లో మార్షల్ ఆర్ట్స్, కరాటే, ఉషూపై శిక్షణలు ప్రారంభమయ్యాయి. ఎంఇఒ తలుపులు, సీహెచ్.తలుపులు, ఇన్చార్జ్ హెచ్ఎం గంగాధర్ ఆధ్వర్యంలో మహిళా కోచ్ ప్రియాంక విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఎనిమిది మంది కోచ్ లను ఏర్పాటు చేశారు. బాలికల ఆత్మరక్షణ కోసం ఇటువంటి శిక్షణలు దోహదపడతాయని ఎంఈఓ అన్నారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు

శనివారం 29 నవంబర్ 2025




# నిడదవోలు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం

- మంత్రి కందుల దుర్గేష్
- వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు: మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు మున్సిపాలిటీ వజ్రోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- నిడదవోలు అభివృద్ధికి మంత్రి కందుల దుర్గేష్ చేస్తున్న కృషిని అభినందించిన ఎంపీ పురందేశ్వరి





**నిడదవోలు (మనసులో మాట), నవంబరు 28:** నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలు శుక్రవారం ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ ముగింపు కార్యక్రమానికి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి కందుల దుర్గేష్ ఆమెకు ఘన స్వాగతం పలికి, అనంతరం ఇద్దరూ కలిసి నిడదవోలు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రతిని సభా వేదికపై ఆవిష్కరించారు. నిడదవోలు ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ గ్రేడ్ హోదాను వజ్రోత్సవాల ముగింపు వేళ ప్రకటించే అవకాశం రావడం ఆనందకరమని మంత్రి దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సాధారణ నిధులతో రూ.72.45 లక్షల వ్యయంతో 4, 12, 18, 19, 26వ వార్డుల్లో చేపట్టే సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు చారిత్రక పట్టణమని, తూర్పు చాళుక్యులు, కాకతీయులు ఏలిన పవిత్ర నేల ఇదని పేర్కొన్నారు. రాణి రుద్రమదేవి అత్తారిల్లుగా నిలిచిన నిడదవోలు గోలింగేశ్వర స్వామి, కోట సత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లి వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలతో ప్రసిద్ధి చెందిందని, పురాతన మసీదులు, చర్చిలతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గ్రేడ్-2 మున్సిపాలిటీగా ఉన్న నిడదవోలు అభివృద్ధిలో వెనుకబడి ఉందని, దీనికి శాశ్వత పరిష్కారంగా గ్రేడ్-1 హోదా అవసరమని భావించి మంత్రి నారాయణకు తాను వినతి చేసినట్టు వివరించారు. మున్సిపాలిటీ ఆదాయం పెరుగుదల వంటి నిబంధనలను పరిశీలించిన వెంటనే సంబంధిత శాఖలు చర్యలు తీసుకుని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదాను ఆమోదించటం నిడదవోలు అభివృద్ధికి కీలక ఘట్టమని అన్నారు. స్పెషల్ గ్రేడ్ హోదాతో పట్టణానికి మరిన్ని కేంద్ర, రాష్ట్ర నిధులు లభించే అవకాశముండి పచ్చదనం, పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి నూతన మార్గాలు తెరుచుకుంటాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. గత 15 నెలల్లో నిడదవోలు పట్టణంలో రూ.151 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. ఇందు వరకూ ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఎంపీ ల్యాడ్ నిధుల ద్వారా కూడా దాదాపు కోటిన్నర రూపాయలు నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించబడినట్టు ఎంపీ పురందేశ్వరి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ నిధులను దారి మళ్లించిందని విమర్శిస్తూ, ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గోదావరి జలాలను నిడదవోలు ఇంటింటికీ చేరుస్తామన్నారు. త్వరలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో మినీ స్టేడియం, మార్కెట్ యార్డ్, సాటర్ హౌస్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో నిడదవోలు కీలక భాగంగా రూ.3 కోట్లు మంజూరై పర్యాటక కేంద్రంగా అభివృద్ధి జరుగుతున్నదని చెప్పారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ముఖ్య రహదారుల అభివృద్ధి వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ముగింపు వేడుకలను విజయవంతం చేసిన ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. నిడదవోలు జంక్షన్‌లో అన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పురందేశ్వరిని కోరారు. తాను అధికారాన్ని అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి ప్రజాక్షేత్రంలోకి వచ్చానని స్పష్టం చేశారు. మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ నిడదవోలు అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ మంత్రి కందుల దుర్గేష్ నిరంతర శ్రద్ధతో, నిబద్ధతతో పనిచేస్తున్నారని అభినందించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు అందించిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిడదవోలు వజ్రోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని ప్రశంసించారు. నిడదవోలు యొక్క 13వ శతాబ్దపు చరిత్రను, నిరవద్యపురం, నిడదప్రోలు అనే పూర్వ నామాలను స్మరించారు. అమృత్ స్టేషన్ అప్‌గ్రేడ్‌లో భాగంగా రూ.27 కోట్లు, ఎన్టీఆర్ నగర్‌కు రూ.4.5 కోట్లు, టిడ్కో గృహాలకు రూ.85 లక్షలు కేటాయించిన విషయాన్ని వివరించారు. టిడ్కో గృహాలను 2026 జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందించనున్నట్టు మంత్రి నారాయణ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. నిడదవోలు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ 65 శాతం పూర్తి అయ్యిందని, మిగతా భాగాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దుర్గేష్ వివిధ మార్గాల్లో నిధులు సమీకరించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె ప్రశంసించారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను సక్రమంగా నెరవేరుస్తోందన్నారు. 2024లో ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని, రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ట్రిబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సూచించిన వికసిత్ భారత్%-%2047 లక్ష్యంలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని, గత ప్రభుత్వం అనుచిత విధానాల కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నదని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.



## తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరు చేయించేందుకు

# కృషి చేస్తా

- సర్టిఫికెట్లు కోసం విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తా
- తూర్పుకాపు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ పాలవలస యశస్వి హామీ
- తూర్పుకాపు విద్యా, విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ యశస్వికి ఘన సన్మానం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** తూర్పు గోదావరి జిల్లాలోని తూర్పుకాపు విద్యార్థులు ఓబీసీ సర్టిఫికెట్లు కోసం పడుతున్న ఇబ్బందులు తొలగించి వారికి ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరు చేయించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర తూర్పు కాపు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్వి హామీ ఇచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా తొలిసారి రాజమండ్రి వచ్చిన పాలవలస యశస్వికి శుక్రవారం నగర తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రౌతు తాతాలు కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశానికి నగర తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి మజ్జి రాంబాబు అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యే, రౌతు సూర్య ప్రకాశరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రామరాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌతు, మజ్జి రాంబాబు మాట్లాడుతూ తూర్పుకాపు విద్యార్థులకు ఏడెనిమిది సంవత్సరాలుగా ఓబీసీ సర్టిఫికెట్లు పెండింగ్ లో ఉన్నాయని, దీనివల్ల వారికి అందాల్సిన రాయితీలు అందడం లేదని, వారు పొందాల్సిన ఉద్యోగ అవకాశాలు పొందలేకపోతున్నారన్నారు. తూర్పుకాపు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. దీనికి స్పందించిన కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ ఈ జిల్లాలో తూర్పుకాపు విద్యార్థులను చిన్నచూపు చూస్తున్న సంఘటనలు తనకు బాధ కలిగిస్తున్నాయని, వారికి ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం చైర్ పర్సన్ పాలవలస యశస్వినిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లంక సత్యనారాయణ, యజరపు మరిడియ్య, ఆర్ వెంకట్రావు, బురిడి త్రిమూర్తులు, వై శ్రీనివాసరావు, కోరాడ కృష్ణారావు, పోలాకి పరమేష్, చింతా జోగి నాయుడు, మజ్జి పద్మ, రుంకాని విజయ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో పరిశుభ్రత విషయంలో

# నిర్లక్ష్యం తగదు

- విద్యార్థులతో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం' సహపంక్తి భోజనం
- పిల్లలు పట్ల బాధ్యత, మమకారం, పర్యవేక్షణ ఉండాలి
- వసతి గృహాలలో మెరుగైన వసతులు
- పిల్లల భద్రత కోసం బాలికల వసతి గృహాలలో మహిళా వాచ్ ఉమెన్లు నియామకం
- వంటశాల, వసతి గృహాల పరిసరాలు పరిశీలించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్ భార్గవి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ సంచాలకురాలు ఎస్ భార్గవి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల ఆవరణలో శానిటేషన్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం ఆమె దృష్టికి రావడంతో, వెంటనే సంబంధిత పంచాయితీ అధికారులను పిలిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఇంటి విషయంలో ఎంత పరిశుభ్రత పాటిస్తామో, విద్యార్థుల వసతి గృహాలలో అంతకంటే ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలసి ఆమె స్వీకరించారు. ఆహార నాణ్యత, వంట శాల నిర్వహణ, పౌష్టికాహారంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలసి భోజనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. "మీతో కలిసి సహభోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మీ సమస్యలను తెలుసుకోవడానికే మీ మధ్యకు వచ్చాను" అని విద్యార్థులతో మాట్లాడుతూ తెలిపారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో సమగ్ర చర్చలు జరిపినట్లు ఆమె వెల్లడించారు. ముఖ్యమంత్రి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ విద్యార్థుల బాగోగుల కోసం నిరంతరం ఆలోచిస్తూ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు తెలియజేసిన సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పరిశుభ్రతపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని అన్నారు. బాలికల భద్రత కోసం వసతి గృహాల్లో మహిళా వాచ్ వుమెన్లను నియమించనున్నట్లు తెలిపారు. బోధన వృత్తి ధర్మమే అయినప్పటికీ, విద్యార్థులతో మమేకమవుతూ వారి ఆలోచనలు, అవసరాలు తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. హెడ్ మాస్టర్లు చీఫ్ వార్డెన్లుగా బాధ్యత వహిస్తూ ప్రతి రోజు తరగతులు పూర్తయ్యాక కనీసం 5-10 నిమిషాలు పిల్లలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. సంచాలకురాలు భార్గవితో పాటు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్ లో

# విలీనం

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖహన్ సగిలి

**కాకినాడ( మనసులో మాట) నవంబర్ 28..** కాకినాడ జిల్లా కాకినాడ రెవెన్యూ డివిజన్ లోగల సామర్లకోట మండలం ను కాకినాడ రెవెన్యూ డివిజన్ నుండి పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కు బదిలీ చేస్తూ గెజిట్ విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లా కాకినాడ రెవెన్యూ డివిజన్ లోగల సామర్లకోట మండలం ను కాకినాడ రెవెన్యూ డివిజన్ నుండి పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కు బదిలీ చేస్తూ గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని 30 రోజుల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమర్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆ ప్రకటనలో సూచించారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు 2026 జనవరి 31 వరకు

# గడువు పెంపు

**అమలాపురం మనసులో మాట నవంబరు 28:** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు నవంబరు నెల ఆఖరువుకు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01, 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ చేసే ప్రక్రియ పూర్తి అయ్యే వరకు (ఏది ముందు అయితే) పొడిగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసారు. నవంబరు 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందనీ ఆ మేరకు ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందనీ డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సిహెచ్. శ్రీనివాస్ తెలియ చేశారు. గతంలో తమ సంస్థ ద్వారా అక్రిడిటేషన్ పొందినా ప్రస్తుతం ఆ సంస్థల్లో పనిచేయని మీడియా ప్రతినిధుల వివరాలను సంబంధిత మీడియా యాజమాన్యాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి అందించాలని, వారి వివరాలను మినహాయించి మిగతా వారందరికీ అక్రిడిటేషన్ గడువు పొడిగింపు అమలు చేస్తామని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు.

## అమలాపురం మున్సిపల్ చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి

# ప్లాస్మా గ్రూప్ కాంట్రాక్టర్ తో మంతనాలు




**అమలాపురం (మనసులో మాట) నవంబరు 28:** అమలాపురం పురపాలక సంఘ డంపింగ్ యార్డ్ వద్ద చెత్తా చెదారాలను ప్రాసెసింగ్ చేసేందుకు ప్లాస్మా గ్రూపు కాంట్రాక్టర్ ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ద్వారా పురపాలక సంఘ పరిధి లోని చెత్తాచెదా రాలను ప్రాసెసింగ్ చేయడం ద్వారా చెత్తను నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి మునిసిపల్ అధి కారులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

## పూలే అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### - భారత రాజ్యాంగ పరిరక్షణ పౌరులందరి బాధ్యత - ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ కే తిలక్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గోదావరి గట్టు మీద ఉన్న పూలే కాంస్య విగ్రహానికి పూలే సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంటు ఇంజనీర్ కే తిలక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం- సవాళ్లు' అనే అంశం మీద స్థానిక పూలే అంబేద్కర్ భవన్ లో సెమినార్ నిర్వహించారు. సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు నైనాల కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశంలో మెజారిటీ వర్గీయులైన బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు సమైక్యమై పూలే, అంబేద్కర్ ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిలక్ కుమార్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ అందించిన స్ఫూర్తిని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణ దేశ ప్రజలందరికీ రక్షణ కవచమని ఆయన అభిప్రాయపడ్డారు. మరో ముఖ్య అతిథి అంబేద్కర్ సేవా కేంద్రం చైర్మన్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ప్రజల సమ్మతి లేకుండా అనేక సంస్కరణలు చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాలను తుంగలో తొక్కుతున్నాయి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తటస్తులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కు తీసుకునేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేకే సంజీవరావు, న్యాయవాది ఇసుకపట్ల రాంబాబు, కేఎస్ఎన్ మూర్తి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, విశ్రాంత అధ్యాపకులు సీహెచ్ కూర్మయ్య, రామ్మోహన్, మార్గాన్ని చంటిబాబు, రేలంగి శేఖర్, తాగూర్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన, పలువురు బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు ఈ సెమినార్లో పాల్గొన్నారు. తొలుత పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జ్యోతి రావు పూలేకి నివాళులు అర్పించిన భరత్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** స్వర్గీయ జ్యోతి రావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని సిటీ జాగృతి బ్లడ్ బ్యాంక్ వద్ద పూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన విశిష్ట కృషికి ఎల్లపుడు అందరి హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన పథకానికి

# రూ.50 వేలు విరాళం

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 28..** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వెంకటేశ్వర స్వామి, ఆలయ అన్నదాన పథకానికి, ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కొండూరు గ్రామం చెందిన, గోరిపతి నాగరాజు, వెంకట నరసమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు రూ. 50 వేలు11 విరాళం,ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు ఆలయ ఇంచార్జ్ వై.శ్రీనివాస్ స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

సామాజిక సమానత్వం కోసం

# శ్రమించిన పూలే

- బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం సాధించడమే పూలేకు నిజమైన నివాళి
- దారా యేసురత్నం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి కార్యక్రమం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని దేవిచౌక్ లోని రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దారా యేసురత్నం మాట్లాడుతూ మహాత్మ పూలే బ్రిటిష్ పాలకులతో చర్చించి అసమానత చట్టాలను రద్దు చేయించి, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దళిత నాయకుడు జంగం సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాత్మ పూలేను స్ఫూర్తిగా తీసుకుని పూలే చేపట్టిన చైతన్య ఉద్యమాలన్నింటిని కొనసాగించి ఈనాడు బడుగు బలహీన వర్గాల మహిళల అభ్యున్నతిని రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఐక్యతతో రాజ్యాధికారం సాధించిన రోజే పూలేకి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన రాష్ట్ర నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, చాపల చినరాజు, ఉసురుమర్తి రామారావు, అర్థాల కుమార్ బాబు, అజ్జరపు రమేష్, మోతా నాగలక్ష్మి, కప్పల వెలుగు కుమారి, తురకల నిర్మల, బొర్రా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే

# సేవలు మరువలేనివి

వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి



**కొత్తపేట మనసులో మాట) నవంబర్ 28..** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రావులపాలెం వైసిపి క్యాంప కార్యాలయంలొ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రీ నాగిరెడ్డి,వైసీపీ నాయకులు, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, భారతదేశ సామాజిక, విద్యా, మహిళా సాధికారత ఉద్యమాలకు పునాదులు వేసిన మహాత్మా పూలే, సమానత, న్యాయం, సమాజాభివృద్ధికి నిరంతరం పోరాడిన మహానుభావులు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం శ్రమించిన పూలే సేవలు ఎప్పటికీ మరువలేనివి. ఆయన చూపిన మార్గం నేటి తరాలకు మార్గదర్శకలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుడుపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బొక్క వెంకటలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, కొత్తపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బొక్కా ప్రసాద్, రావులపాలెం మండల అధ్యక్షులు బొక్కా కరుణాకరం, ఎంపీటీసీ కోట సత్తిబాబు, ఎంపీటీసీ వీరంశెట్టి ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

- ఆయన ఆశయలు, సేవలను స్మరించుకోవటం అందరి బాధ్యత
- జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వైసీపీ కార్యాలయంలో ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి చెల్లుబోయిన..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ కొనియాడారు. శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి చెల్లుబోయిన ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత అని అభివర్ణించారు. ఈ రోజు మన మధ్యన లేకున్నా ఆయన అందించిన సేవలను స్మరించుకోవడం మన అందరి భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, చెల్లుబోయిన నరేన్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు, విప్పర్తి ఫణి కుమార్, చాప రాజా, పరిమళ నాని, చొల్లంగి సత్యగిరి, ఓదూరి రామకృష్ణ, మేడిశెట్టి కిరణ్, సోమన శ్రీను, జాలా మోషే, బలగం ప్రమోద్, షారోన్, షేక్ భాజీ, రీసు సతీష్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించండి

- శ్రీ షిరిడీ సాయి 'కేరింతలు'లో ప్రముఖ సినీ గేయ రచయిత భాస్కరభట్ల






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** తమ పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రముఖ సినీ గేయ రచయిత, కవి భాస్కరభట్ల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక శ్రీ షిరిడీ సాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో 'కేరింతలు' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి భాస్కరభట్ల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పిల్లల భవిష్యత్తుకు విద్య ఒక్కటే కొలమానం కాదని, తమ పిల్లల్లో విద్యతో పాటు యే ఇతర రంగాలలో ఆసక్తి ఉందో గమనించి వారి అభిరుచికి అనుగుణంగా ప్రోత్సహించాలని, తద్వారా వారు ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని స్వీయ ఉదాహరణలతో వివరించారు. మరో ముఖ్య అతిథి 9వ అదనపు జిల్లా సివిల్ జడ్జి మాధురి మద్దాలి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కొంత సమయం కేటాయిస్తే బంధాలు బలపడతాయన్నారు. పిల్లలు చెప్పిన విషయాలను వింటూ, మంచి చేడులను వారికి తెలియజెప్పాలన్నారు. పిల్లలను గారాబంగా పెంచడం తప్పు కాదుగాని అతిగారాబం మంచిది కాదని అన్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు చూసిన అతిథులు అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శ్రీ షిరిడీ సాయి యాజమానాన్ని కొనియాడారు. తొలుత శ్రీ షిరిడీ సాయి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ పాలేశ్వరరావు సతీమణి నాగమణి చేతుల మీదుగా అతిథులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన పాశ్చాత్య, జానపద, దేశభక్తి ప్రబోధిత నృత్యాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. వెలాది మంది తల్లిదండ్రులు హాజరైన ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి విద్యా సంస్థల చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, సివిల్స్ అకాడెమీ డైరెక్టర్ శ్రీలేఖ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీని ఉపయోగించి అద్భుతాన్ని సృష్టించిన

# జాస్తి బుల్లమ్మాయి కాలేజ్ విద్యార్థులు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** కౌశల్ జిల్లా స్థాయి పోటీలు ఆన్ లైన్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు నిర్వహించారు. విద్యార్థులు వారి మొబైల్స్ లో వారి స్కూల్ లోనే ఎగ్జామ్ రాశారు. ఆన్ లైన్ లో ప్రోక్టరింగ్ ద్వారా వారిని చేర్చడం జరిగింది. దీనిని కౌశల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ మేకా సుసత్యరేఖ డిజైన్ చేసి జాస్తి బుల్లమ్మ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి ప్రాక్టరింగ్ చేయించారు. కోడ్ తంత్ర ద్వారా ఈ ప్రోగ్రామ్ ని డిజైన్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులని ప్రాక్టరింగ్ చేయడం జరిగిందని, స్కూల్ విద్యార్థులకి ఈ టెక్నాలజీ ద్వారా 3 వేల మంది ఇన్విజిలేషన్ చేయడం జరిగిందని మేకా సుసత్య రేఖ తెలిపారు.

ప్రోక్టరింగ్ అంటే పరీక్ష లేదా టెస్ట్ సమయంలో చీటింగ్ నివారించడానికి, న్యాయాన్ని కాపాడటానికి అనుసరించే పర్యవేక్షణ ప్రక్రియ. ఇది రెండు విధాలుగా జరగవచ్చు: -వెబ్ క్యామ్, ఏఐ, స్క్రీన్ మోనిటరింగ్ వంటి సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులను దూరం నుండి పర్యవేక్షించే ఆన్‌లైన్ ప్రోక్టరింగ్. అలాగే గుర్తింపులను ధృవీకరించడం, నియమాలను అమలు చేయడం, దుష్ప్రవర్తనను నిరోధించడం ద్వారా అస్సెస్మెంట్ యొక్క సమగ్రత, భద్రతను కాపాడటం దీని ప్రధాన లక్ష్యం.

యువతీ యువకులు రక్తదానం

# అవసరాన్ని గుర్తించాలి

- రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ తొగరు మూర్తి -



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 28..** యువతీ యువకులు సమాజ హిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు తొగరు మూర్తి పిలుపునిచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్టోస్ ఫ్యాక్టరీ అధినేత అడ్డూరి జగన్నాథవర్మ పుట్టినరోజు సందర్భంగా తొగరుమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సౌజన్యంతో ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులతో రక్తదానం శిబిరంఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో 19 మంది రక్తదానం చేయగా 50 మంది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.రక్తదానం అనంతరం రక్తదాతలకు అభినందన సభ ఏర్పాటు చేసి సర్టిఫికెట్లను,బ్లడ్ డోనర్ అవార్డులను అందజేశారు. మూర్తి మాట్లాడుతూ పట్టణ ఏరియా హాస్పిటల్ కు గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యవసాయ కూలలు,మహిళలు, పేదవారు గర్భిణీలు డెలివరీ కొరకు, పేషెంట్లు ఆపరేషన్ల నిమిత్తం ఎక్కువగా జాయిన్ అవుతారనీ వారిలో ఎవరికైనా రక్తం కావలసి వచ్చినప్పుడు అవగాహన లేక చాలామంది వెనుకంజ వేయడం వల్ల పేషంట్ ప్రాణాపాయ స్థితికి వెళుతు న్నారన్నారు ఇటువంటి సమయంలో హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో బ్లడ్ కొరత లేకుండా చూడవలసిన బాధ్యత రామచంద్రపురం నియోజకవర్గ యుతీ,యువకులపై ఎంతైనా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులు పట్టణ బ్లడ్ బ్యాంక్ కు రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని అభినందించారు. భారతదేశంలో ప్రతిరోజు ఆపద సమయంలో రక్తం దొరకక 12,000 మంది చనిపోతున్నారని 135 కోట్లు జనాభా ఉన్న ఈ దేశంలో ఇంతలా చనిపోవడానికి కారణం బ్లడ్ డొనేట్ చేయడానికి అవగాహన లేక ముందుకు రాకపోవడమే కారణం.18 నుండి 60 సంవత్సరముల వయసుగల ఆరోగ్యవంతమైన ప్రతీ ఒక్కరు రక్తదానం చేయవచ్చునని మూర్తి తెలిపారు.రక్తదాన శిబిరానికి సహకరించిన ఫ్యాక్టరీ ఎండి శ్రీ అడ్డూరి సంతోష్ వర్మ ,జనరల్ మేనేజర్ మోహన్ రాజు కి ధన్యవాదాలు తెలియజేశారు. బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ చింతపల్లి వాసు మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో రక్త నిధి నిలువలు తక్కువగా ఉన్న సమయంలో బ్లడ్ డోనర్స్ క్లబ్ వారు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి విజయవంతం చేయడం అభినం దనీయమని ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ డి ఎఫ్ సి మేనేజర్ జి శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ చంద్ర శేఖర్, వులిశెట్టి బాబి,గుని శెట్టి రోహిణి, మణిక త, గుండుగోగుల వెంకటేశ్వరావు, ఆర్టోస్ రమేష్, చక్రధర్,వాసు తదితరులు పాల్గొన్నారు.



మానవీయ సమ సమాజ స్థాపనకు

# మహాత్మ పూలే కృషి

సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలే

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 28..** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అయన సేవలను స్మరించుకుంటూ స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ వర్ణ, కుల, వ్యవస్థకు ప్రాణం పోసిన మనుస్మతి కి, కుల వివక్షతకు, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా మానవీయ సమ సమాజ స్థాపనకు అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడుగా అభివర్ణించారు. ఆయన సతీమణి సావిత్రిబాయిని విజయవంతులుగా చేసి మహిళా విద్యను ప్రోత్సహించారన్నారు. బాల్యవివాహాల నిర్మూలన, కుల, మత, లింగ, ప్రాంత వివక్ష బేధాలు లేకుండా సమాజాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ప్రగతి శీల భావజాల వ్యాప్తి కోసం తన రచనలు ద్వారా సమాజాన్ని జాగృతం చేశారన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలని ఈ సందర్భంగా సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 28..** జగ్గంపేట పరివర్తన స్థలంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి ఆర్పిఐ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్,జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చేసారని,1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, అంటరాని కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు,కులాల ప్రజలు చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని ఆయన భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. మహిళలకు,తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నం చేసారని.ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని.వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి భారతీయులలో ఈ జంట ఉన్నారని విద్యను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని అన్నారు.ఎం.ఆర్ పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముకూరు శ్రీను మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం రెచ్చిపోయినటువంటి రోజుల్లో మనిషిని మనిషిగా చూడనటువంటి పరిస్థితులలో అందరూ సమానమే అని సమాజానికి చాటిచెప్పి అంటరానితనం మీద మొట్టమొదటిగా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆయన ప్రారంభించిన ఉద్యమాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారు. వారి యొక్క కృషి ఫలితమే అంటరానితనానికి స్వస్తి పలికింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు కురుమళ్ళ నాగేశ్వరరావు గంధం శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బారింగుల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో టిడిపి ను బలోపేతం చేద్దాం

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి
- పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేసిన టిడిపి సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబర్ 28..** పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృతంగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో జరిగిన నియోజవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుంచే సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని కలుపుకొని ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు ఏమైనా సమస్యలు ఉంటే ఆయా మండలాల అధ్యక్షులు పరిష్కారానికి కృషి చేయాలని, ఆ స్థాయిలో పరిష్కారం గాని సమస్యలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమల పట్ల అవగాహన పెంచుకుని ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ ఆదేశాలు ప్రకారం మండల, బూత్,క్లస్టర్, డిసిలు అన్ని విభాగాల నాయకులు నడుచుకోవాలని ఈ సందర్భంగా సత్యం సూచించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు, పట్టణ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, డిసీలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు

# మహాత్మ జ్యోతిరావు పూలే

**రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు**

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 28..** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని కూటమి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అయన సేవలను స్మరించుకుంటూ స్థానిక హై స్కూల్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు.ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వర్ణ, కుల, వ్యవస్థకు ప్రాణం పోసిన మనుస్మృతి కి, కుల వివక్షతకు, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా మానవీయ సమ సమాజ స్థాపనకు అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడుగా అభివర్ణించారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలని ఈ సందర్భంగా కొండబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ 25 వేలు విరాళం



**ఐ. పోలవరం,( మనసులో మాట) నవంబర్28..** నిత్య కళ్యాణం పచ్చ పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మహిమా నితుడైన మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి శుక్రవారంభక్తుడు విరాళం అందించారు. తణుకు కి చెందిన జొన్నలగడ్డ శ్రీరామ చంద్రమూర్తి రు ll25001 వేలు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందజేశారు. ఈసందర్భంగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి వి సత్యనారాయణ అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు శ్రీ వీరేశ్వర స్వామి టెంపుల్ కాం పి టెంపుల్ ఏపీ గవర్నమెంట్ ఇన్ ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలనిఆయన సూచించారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు (మనసులో మాట) నవంబరు 28..** విద్యుత్ సరఫరా లో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ కోరారు. శుక్రవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూ శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లోని గ్రామాలైన కాజులూరు , ఐతపూడి , తిప్పరాజుపాలెం గ్రామములకు, కాజులూరు ఇండస్ట్రియల్ పరిధిలో గల ఆక్వా సర్వీస్ లకు కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) వేయుటకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున ప్రతి వినియోగదారుడు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించవలసిందిగా కోరారు.

# శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యం

- ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల శుభవేళ సంకల్ప దీక్ష
- రాజకీయాలకు అతీతమైన వ్యక్తుల కలయికతో హిందూ సమ్మేళనాలు
- సమితి నగర అధ్యక్షుడు డాక్టర్ గన్ని భాస్కరరావు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందని హిందూ సమ్మేళనం సమితి నగర అధ్యక్షుడు, జీఎస్ఎల్ సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు చెప్పారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించేందుకు శుక్రవారం ఉదయం స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మరో వందేళ్లు హిందూ సమాజాన్ని చైతన్యవంతంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు డాక్టర్ భాస్కరరావు చెప్పారు. మొబైల్ లో ఒక శ్లోకాన్ని ఆయన వినిపించి, చివరిలో శాంతి శాంతి అనడాన్ని ప్రస్తావిస్తూ, హిందూ సమాజం ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని అన్నారు. ఒకప్పుడు విశ్వ గురువుగా భాసిల్లిన భారతదేశం విదేశీ దాడుల వలన, ఆక్రమణల దెబ్బతిన్నప్పటికీ ఆర్ఎస్ఎస్ కృషి వలన హిందూ సమాజంలో చైతన్యం వచ్చిందని, భారత్ మళ్ళీ పూర్వ వైభవం సంతరించుకోడానికి మార్గం ఏర్పడిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ చేసే కార్యక్రమాలకు తోడుగా ఊళ్లోని ప్రముఖులతో హిందూ సమ్మేళనం ఏర్పాటు చేసి, హిందూ సమాజంలో చైతన్యాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా రాజమహేంద్రవరం నుంచే ప్రారంభించాలన్న నానుడి ఉందని డాక్టర్ భాస్కరరావు చెబుతూ అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల్లో కూడా రెడ్ క్రాస్ వంటి సంస్థలతో కల్సి ఎలా పనిచేయాలో ఆలోచన చేస్తామన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ హిందువులను చైతన్య పరిచి, శక్తివంతం చేయడం, సాంస్కృతిక పునరుజ్జీవనం చేయడానికి గడిచిన వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ దేశంలో పనిచేస్తోందన్నారు. అందరితో ఆత్మీయ బంధాలను ఏర్పరచుకుంటూ, నిరంతరం ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను సాగిస్తోందన్నారు. వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో సమాజంలోని ప్రముఖులు, సానుకూల దృక్పథమున్న వ్యక్తులను తాము కలవడం, అటు నుంచి కూడా స్వచ్ఛందంగా స్వీకరించి పెద్దలు ముందుకు రావడం శుభపరిణామమని ఓలేటి సత్యనారాయణ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పెద్దలతో కమిటీలు వేసి ముందుకు వెళ్తామన్నారు. శతాబ్ది వేడుకల సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే ఆర్ఎస్ఎస్ శాఖతో ప్రశిక్షణ లక్ష స్థలాల్లో పూర్తి స్థాయి యూనిఫారంతో కార్యక్రమాలు జరిగాయని ఆయన చెప్పారు. దాదాపు 50 -60కోట్ల కుటుంబాలను వ్యక్తిగతంగా కల్సి హిందూ సంఘటన గురించి వివరించడం చేస్తున్నట్లు తెలిపారు. హిందూ సమాజంలో అనివార్య కుల వ్యవస్థ కారణంగా కుల సమూహాల సమావేశాల్లో కుల పెద్దల ద్వారా హిందూ సంఘటన వైపు దృష్టి కేంద్రీకరించేలా చేసి, జాతీయ దృక్పథాన్ని తీసుకురావాలని చూస్తున్నట్టు తెలిపారు. సమాజంలో ప్రభావితం చూపించే పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించటం, కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు, శిబిరాలు ఏర్పాటు చేయడం, చదువుకోకుండా వివిధ వృత్తుల్లో కొనసాగుతున్న వారిని కూడా కలిసి ఇందులో భాగస్వామ్యం చేయడం, వచ్చే విజయ దశమి నాటికి దేశంలోని అన్ని గ్రామాల్లో, అన్ని బస్తీల్లో శాఖల నిర్వహణ సాగేలా చూడటం వంటి కీలక నిర్ణయాలను ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా తీసుకుని పనిచేస్తున్నట్లు ఓలేటి సత్యనారాయణ వివరించారు. ఆరాధన, హిందూ ధర్మం బతికి ఉంటేనే మిగిలిన ధర్మాలు కూడా బతికి ఉంటాయని ప్రగాఢంగా నమ్మి, అందుకు అనుగుణంగా పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు. అదే సమయంలో వివిధ దండయాత్రలు, దాడుల వలన హిందూ సమాజంలో కూడా లోపాలను ఉన్నాయని, అయితే వాటిని సరిదిద్దేలా అవగాహన కల్పించి చైతన్యవంతంగా తీర్చిదిద్దడం, పర్యావరణం కాపాడితేనే మన మనుగడ ఉంటుందన్న వాస్తవాన్ని తెలియజెప్పడం స్వదేశీ భావన, మన సంస్కృతి, వేష భాషలు మౌఖికంగా బతికించుకోవడం అవసరమని ఆయన స్పష్టం చేశారు. బండ్ల శంకర్ స్వాగతం పలుకగా ఆర్ సుబ్బారావు, డీహెచ్చీ శాస్త్రి, గొర్రెల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల స్థిర జీవనోపాధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

- గిరిజన ప్రాంతాల ప్రజల కోసం స్థిర జీవన ప్రణాళికలు రెండు రోజుల శిక్షణ తరగతులలో రాష్ట్ర గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఎస్ భార్గవి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** గిరిజనుల వాతావరణ రక్షణ, వారికి స్థిర జీవనోపాధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఎస్ భార్గవి వెల్లడించారు. అందులో భాగంగానే రాష్ట్ర స్థాయి రెండు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి రెండు రోజుల వర్క్షాప్ ను లయ, గిరిజన సంక్షేమ శాఖ, ఈఎఫ్ఎస్టీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నగరంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో (లీలా పావిలియన్ హోటల్) ప్రారంభమైంది. తొలి రోజు కార్యక్రమానికి గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఎస్ భార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు పంచాయతీ స్థాయికి చేరేలా సులభమైన, అమలు చేయగలిగే చర్యల ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె స్పష్టం చేశారు. అమలు చేయాల్సిన అవసరాన్ని ఆమె బలంగా ప్రస్తావించారు. స్థానిక జ్ఞానం, సహజ వనరుల వినియోగం, శాఖల మధ్య సమన్వయం, గిరిజనుల జీవనోపాధిని రక్షించే చర్యలు వివరించారు.

మొదటి రోజు శుక్రవారం ప్రధాన అంశాలపై వక్తలు వారి అనుభవాలను పంచుకున్నారు. వాతావరణ ప్రమాదాల అంచనా, పర్యావరణ దుర్బలతపై వచ్చిన సూచనలను పంచాయతీ స్థాయికి తగ్గట్టు మార్చి ఉపయోగించాలన్నారు. వ్యవసాయం, నీటి వనరులు, అడవులు, సాంప్రదాయ జీవనోపాధిపై వచ్చిన సూచనలను శిక్షణలో ఉన్న అధికారులే తమ ప్రాంతాల్లో వెంటనే అమలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. కలప-రహిత అటవీ ఉత్పత్తులు (ఎన్టీఎఫ్పీ), స్థిర వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, యువత-మహిళల నైపుణ్యాభివృద్ధిపై వచ్చిన విషయాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని స్పష్టంగా సూచించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై వచ్చిన అన్ని అభిప్రాయాలు, స్థానిక అనుభవాలు, గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రతిబింబించేలా సర్వ ప్రణాళికలు ఉండాలన్నారు. రెండోవ రోజు శనివారం శిక్షణలో ప్రధానంగా చేపడుతున్న అంశాలను కూడా ముందుగానే సమావేశంలో తెలియజేశారు. వీటిపై పూర్తి స్థాయిలో అవగాహనతో సంసిద్ధతతో రావాలని తెలియజేశారు. పంచాయతీ స్థాయి వాతావరణ అనుకూల ప్రణాళికలు రూపకల్పన, ఎకో-టూరిజం అవకాశాలు, జీవ వైవిధ్య సంరక్షణ, గిరిజన ప్రాంతాలకు సరిపోయే స్థిర జీవనోపాధి నమూనాలు, శాఖల సమన్వయంతో అమలు ప్రణాళికలు, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం పై సూచనలు సలహాలతో రావాలని తెలియజేశారు. ఇందులో సంబంధిత శాఖల అధికారులు, నిపుణులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి కేఎన్ జ్యోతి, మాజీ ఎంపీపీ ఎ ా వ ా ం ్ క ్ నీలకంఠేశ్వర రావు , మాజీ సర్పంచ్ బీ దుర్గారావు , గిరిజన నాయకులు కే ప్రభావతి, పీ బొంజుబాబు, మాజీ సర్పంచ్ ఆందల మంగిరెడ్డి, శారంకోట అబ్బిరెడ్డి, కాథుల సగ్గిరెడ్డి, మారిగెలా నర్సమ్మ, ఉద్యాన పరిశోధన కేంద్రానికి చెందిన వెంకయ్య పులివర్తి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ (కేవీకే), ఎల్ఆర్బీ పత్రుడు (వ్యవసాయ శాఖ), ఎం పెద్దిరాజు (ఇరిగేషన్), ఆర్. నాగేశ్వరరావు (ఇరిగేషన్), రవికుమార్ (వీజీఎన్), కే కోటేశ్వరరావు (లయ), డాక్టర్ రాయుడు వేణుగోపాలరావు, వీ శ్రీనివాసరావు (జీసీసీ), సుమిత్ర, బీ సింహాచలం, పీ లక్కు, కే జయప్రకాశ్, జీ బుల్లయ్య, కాంతా రావు తదితరులు పాల్గొన్నారు. తొలుత శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సంచాలకులు భార్గవికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించాలి



**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 28:** మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అందరికీ విద్య, సామాజిక న్యాయం సాధించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాత బస్టాండ్ సెంటర్లో పూలే విగ్రహానికి అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, జిజిహెచ్ ఎదురుగా ఉన్న విగ్రహానికి పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రామేశ్వరరావు, సత్తిరాజులతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ, మాజీ జెడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు మాట్లాడుతూ బడుగుల జీవితాల్లో అక్షర వెలుగులు నింపిన జ్యోతి మహాత్మా పూలే అని కొనియాడారు. కుల వివక్షత, అంటరానితనంపై పోరాడిన పూలే దేశంలో తొలి సామాజిక విప్లవకారుడన్నారు. తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పి తన ద్వారా బాలికల విద్యావ్యాప్తికి విశేషమైన కృషి చేశారన్నారు. 1874లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి, యువతను అభ్యుదయ మార్గంలో నడిపించారన్నారు. 188లో హంటర్ కమిషన్కు విద్య, రిజర్వేషన్లు గురించి పూలే వినతి పత్రం సమర్పించారన్నారు.

ప్రపంచ మేధావిగా పేరు గాంచిన అంబేద్కరే పూలేను తన గురువుగా భావించారన్నారు. పూలే స్ఫూర్తితో అందరికీ విద్య, సామాజిక న్యాయం సాధనకై నేటి తరం ఉద్యమం సాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, కెవిపిఎస్ నాయకులు జి సత్యానందం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు చంద్రమళ్ళ పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు ఎస్ఎఫ్ఐ కార్యకర్త డి ఆదర్శతో పాటు టి రాణి, డి శారద, వెంకట్రావు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్ కు విశేష స్పందన

**- ఎమ్మెల్యే బండారు**

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 28..** ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్ ఉపయోగపడుతుందన్నరు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి 311 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను సానుకూలంగా, పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముల్లపూడి భాస్కరరావు, శ్రీరామచంద్రమూర్తి, ఎంపీడీవో బికే ఎస్ ఎస్ వెంకటరమన్, ఎమ్మార్వో టి రాజేశ్వరరావు, వీఆర్వోలు వ్యవసాయ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎంపిక కార్యకర్తలదే

**- జిల్లా పరిశీలకులు అఖిలేష్ శుక్లా**



**కొత్తపేట(మనసులో మాట) నవంబర్ 28..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమకం కార్యకర్తలదేనని జిల్లా పరిశీలకులు అఖిలేష్ శుక్లా అన్నారు. శుక్రవారం కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు అధ్యక్షతన రావులపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశీలకులు అఖిలేష్ శుక్లా, పాలక్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ముఖాముఖి లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ జిల్లా అధ్యక్షులను నియమించేందుకు పలువురు పరిశీలకులును నియమించారన్నారు, దానిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఉత్తరప్రదేశ్ చెందిన అఖిలేష్ శుక్లా, పాలక్ వర్మలు, జిల్లాలో నాలుగు రోజులు పర్యటన చేసి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి కొత్త జిల్లా అధ్యక్షులు నియమించే బాధ్యత కార్యకర్తలదే అన్నారు.

తొలుతుగా రావులపాలెం రింగ్ రోడ్ లో కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిడుగు రుద్రరాజు, జంగా గౌతం, కామన ప్రభాకర్ రావు, కొత్తపేట నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు (కాశి) ముల్లపూడి రాంబాబు,కొత్తూరి శ్రీనివాస్, కుప్పాల రాంబాబు, గ్రంధి శేషగిరిరావు, నక్క సుబ్బారావు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్ళే సమయంలో బస్సులు ఆపాలి

- లేని పక్షంలో డిసెంబర్ 2వ తారీఖున జిల్లా వ్యాప్తంగా బస్సులు ఆపివేస్తాం
- సమస్యలను పరిష్కారం చేస్తామని చేస్తామని హామీ ఇచ్చిన డీపీటీ ఓ
- ఎస్ ఎఫ్ ఐ డిమాండ్



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ ఎఫ్ ఐ ) కాకినాడ జిల్లాలోని కాకినాడ ఏలేశ్వరం తుని డిపో పరిధిలో జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు కళాశాల విద్యాసంస్థలకు వెళ్లి చదువుకుంటున్నారు. విద్యాసంస్థలకు వెళ్లడం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విద్యార్థులు చెయ్యి పెట్టగానే ఆర్టీసీ బస్సులు ఆగితాయని అనేక సందర్భాల్లో కూడా చెప్పారు కానీ మన జిల్లాలో ఆర్టీసీ బస్సులు విద్యార్థులు విద్యాసంస్థల సమయాల్లో వివిధ బస్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదు. విద్యాసంస్థల సమయాల్లో బస్సులను విద్యార్థులు ఉన్న వద్ద ఆపాల్సిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు సమస్యలను విద్యాసంస్థల సమయాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతి చోట ఆర్టీసీ బస్సులను ఆపాలి. విద్యా సంస్థల సమయాల్లో అదనపు బస్సులు నడపాలి. వికే రాయపురం. మాధవపట్నం. కరప. వేళంగి. ప్రతిపాడు. పిఠాపురం. పటవల తుని వెళ్ళంగి తుని డిగ్రీ కళాశాల. అన్నవరం డిగ్రీ కళాశాల అన్నవరం డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేదు. ఆయా బస్ పాయింట్లు వద్ద బస్సుల ఆపల్సిందిగా డిమాండ్ చేశారు. కాకినాడ పిఆర్ డిగ్రీ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలి. అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ పెట్టవలెను. అన్నవరం పిఠాపురం జగ్గంపేట పెద్దాపురం బస్ కాంప్లెక్స్ లో ప్రతినెల బస్సు పాసులు ఇవ్వాలి.

కాకినాడ నుండి జి.మామిడాడ వరకు బడి బస్సు వెయ్యాలి. విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలి. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాకినాడ నగర కార్యదర్శి. పగడాల సత్యం. జిల్లా ఉపాధ్యక్షులు. సిహెచ్ సాహిత్. జిల్లా నాయకులు. సిహెచ్. నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే డిసెంబర్ 2 తేదీన జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలుపుకొని ఎక్కడికి అక్కడ బస్సులు ఆపేయడం జరుగుతుంది. అని తెలియజేశారు.వినతి పత్రం స్పందించిన డీపీ టీ ఓ శ్రీనివాస్ సమ్యసను తక్షణమే పరిష్కారం చేస్తామని విద్యార్థులు అందరికీ బస్సులు ఆపేలా చూస్తామని హామీ ఇచ్చారు.



### రౌతులపూడి మండలం లో

# ప్రజా దర్బార్

**రౌతులపూడి (మనసులో మాట) నవంబర్ 28 :** మండలంలోని దారపల్లి గ్రామంలో రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ అనే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నలుమూల గ్రామాల నుండి వివిధ రకాల సమస్యలను అర్జీల రూపంలో వరుపుల సత్య ప్రభ రాజాకు ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను త్వరిత సమయంలో పరిష్కరిస్తామని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని వరుపుల సత్య ప్రభ రాజా తెలిపారు. గ్రామాల అభివృద్ధి కూటమి పార్టీతోనే సాధ్యమని వరుపుల సత్య ప్రభ అన్నారు, ఈ ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడంపై రౌతులపూడి మండలం లో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడునియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్, రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైలా సాంబశివరావు, రౌతులపూడి మండల తెలుగుదేశం నాయకులు లెక్కల రాము, మాజీ ఎంపీపీ ఇట్టమ్ శెట్టి సూర్య భాస్కర్ బాబు, మరియు రౌతులపూడి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

### నిడదవోలు మున్సిపాలిటీకి

# 'స్పెషల్ గ్రేడ్' హోదా

- ▸▸ నిడదవోలు పురపాలక సంఘాన్ని 'స్పెషల్ గ్రేడ్'గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ▸▸ గత మూడేళ్ల ఆదాయం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- ▸▸ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.. మంత్రి కందుల దుర్గేష్ హర్షం
- ▸▸ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్
- ▸▸ ఎస్కేవీటీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి



**నిడదవోలు (మనసులో మాట), నవంబరు 28:** నిడదవోలు పురపాలక సంఘం చరిత్రలో మరో కీలక మైలురాయి దాటింది. గత మూడేళ్లుగా మున్సిపాలిటీకి పెరిగిన ఆదాయం, ఇతర అభివృద్ధి ప్రమాణాలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, నిడదవోలును 'గ్రేడ్-2' నుంచి 'స్పెషల్ గ్రేడ్' మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ గురువారం కీలక ఉత్తర్వులు (జీఓ ఎంఎస్ నెంబరు 242) జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ జీఓలో పేర్కొన్నారు.

**వజ్రోత్సవ వేళ వరించిన వరం - నిలబెట్టుకున్న మాట..**

నిడదవోలు మున్సిపాలిటీ ఆవిర్భవించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రస్తుతం నిడదవోలు పట్టణంలో వజ్రోత్సవ (డైమండ్ జూబ్లీ) వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పీ నారాయణ దృష్టికి, స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1 కి మార్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ, వజ్రోత్సవ వేడుకలు పూర్తయ్యేలోగా (నవంబరు 28 సాయంత్రం నాటికి) హోదా పెంపుపై ఉత్తర్వులు జారీ చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, నిర్ణీత సమయంలోనే ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల మంత్రి కందుల దుర్గేష్, నిడదవోలు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నిడదవోలు అభివృద్ధికి బాటలు వేస్తూ స్పెషల్ గ్రేడ్ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురపాలక శాఖ మంత్రి నారాయణకు నిడదవోలు ప్రజల తరపున మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఉత్తర్వుల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని కూడా గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు పెంచుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలు రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా

# చర్యలు తీసుకోవాలని - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 28:** ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్ర అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదా తల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపె ట్టిన రైతన్నా. మీ కోసం! కార్యక్రమం స్ఫూర్తితో అడుగులేస్తూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాలు పట్ల మక్కువ పెంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు సేవలను రైతులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించా లన్నారు. రబీ సాగులో యూరియా అంచనాలను కూడా ఇప్పటినుంచే గత సీజన్ వినియోగాన్ని, అంచనా వేయాలని, పెరిగిన పంటల విస్తీర్ణతను దృష్టిలో ఉంచుకొని గ్రామం, మండలం వారిగా యూరి యా ఎంత అవసరమో అంచనా లు రూపొందించాలన్నారు. రైతులకు అధిక ఆదాయా లు లభించేలా పంటల వైవిధ్యతను ప్రోత్సహించి అవగాహన పెంపొందించాలన్నారు. రైతులకు విస్తృత ప్రజాప్రయోజన కార్యక్రమాలకు సంబంధించి విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు, జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోళ్ల ప్రక్రియ అత్యంత పారద ర్శకంగా, జవాబుదారీతనం తో ముందుకెళ్లేలా చూడాలన్నారు. ఇందులో మరింత వేగం పెంచి, లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచే యాలని ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాకు జమవుతున్నాయన్నారు. విస్తృత ప్రజాప్రయోజన కార్యక్రమాల్లో నిర్లక్ష్యం చూపితేచర్యలు తప్పవని హెచ్చరించారు. పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళు తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసె సింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూ త్రాల విధానాన్ని చేపట్టా మన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం ఫో కస్ పెట్టిందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వరకూ 'రైతన్నా మీ కోసం" పేరుతో కార్యక్ర మాలు జరుగుతున్నాయని డిసెంబర్ 3 వ తేదీన - రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహించాల న్నారు .ఎప్పుడు ఏ కష్టం వచ్చినా రైతు నిలబడేలా, వ్యవసాయం కొనసాగించేలా ప్రభుత్వం అన్ని విధాల అండగా భరోసాగా నిలుస్తోందని. ఆ నిర్ణయమే 'రైతన్న మీకోసం' కార్య క్రమం అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధిచెందాలనేది ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండటం తో, రైతుల సంక్షేమానికి ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పంచ సూత్రాలను ప్రతి రైతు ఇంటికి వెళ్లి, కనీసం 20 నిమిషాల పాటు వివ రించేందుకు పెద్ద స్థాయి కార్యక్రమం కొనసాగుతోంద న్నారు. ఈ పంచసూత్రాలు రైతుకి ఎలా మేలు జరుగుతుంది, భవిష్యత్తు లో ఎలా స్థిర ఆదాయం వస్తుంది? ఏ ఇబ్బందులు లేకుండా వ్యవసాయం ఎలా ముందుకు సాగుతుంది? అనే విషయాలు ప్రతి రైతుకు స్పష్టంగా తెలపా లన్నారు. నీటి పారుదల, రైతు అభివృద్ధికి మొదటి అస్త్రం అని, వ్యవసాయం చేయాలంటే ముందుగా నీరు అవసరమని నీటి రంగాన్ని అత్యంత ప్రాధా న్యతగా తీసుకున్నారన్నారు. ప్రకృతి సేంద్రియ వ్యవసాయంలో రసాయన ఎరువులు, కీటక నాశకాలు వాడకుండా ప్రకృతి వన రులు, సహజ ఎరువులు పంచగవ్యం, కంపోస్ట్ ఉప యోగించి పంటలు పండిం చాలన్నారు. రైతుల ఖర్చులు తగ్గించి, మట్టి ఆరోగ్యం మెరుగుపరచడం లక్ష్యం అన్నారు. ఆవుల మలం ఆధారిత ఎరువులు బీజామృతం, ఘనామృతం తో సాగును నిర్వహించాల న్నారు అంతరపంటలు ప్రయోజ నాలుమట్టి సం రక్షణ, నీటి ఆదా, ఆరోగ్య కర పంటలు, దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో 'రైతన్న మీ కోసం'లో జేసీ మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** రాజానగరం మండలంలోని జి. యెర్రపలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం 'రైతన్న మీ కోసం' నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతుల సమస్యలు, పంట రవాణా, కొనుగోలు కేంద్రాలకు ధాన్య పంపిణీ వంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం, తగిన అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని, కోతలు పూర్తి చేసిన పంటను తక్షణమే కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సిన అవసరం ఉన్నట్లు రైతులకు ఆయన వివరించారు. రైతులు తమ కష్టానికి తగినంత సంతృప్తి వ్యక్తం చేస్తూ, అనుకున్న మిల్లులకు ధాన్యాన్ని పంపిస్తున్నారని తెలిపారు. అలాగే రవాణా, మిల్లు సంబంధిత ఏవైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగారు. ఏమీ సమస్యలు లేవని, సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు 24 నుంచి 48 గంటల్లో ఖాతాలలో జమ అవుతున్నాయని రైతులు తెలిపారు. జాయింట్ కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ భవిష్యత్తులో వరి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. భూసారం పరిరక్షణ పద్ధతులు, పంటల మార్పు ద్వారా భూమి ఆరోగ్యం మెరుగు పడతుందని వివరించారు. సాధారణ వేరైటీ పంటలు సాగు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ కు రైతులు తెలియజేశారు. ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పర్యటన రైతులతో ముఖాముఖి సంభాషణ జరపడం ద్వారా వారి సమస్యలను తెలుసుకుని, అవగాహన కల్పించడం ద్వారా వాటి పరిష్కార మార్గాలను సూచించామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ్ రావు, డీఎస్ఓ వీ పార్వతి, ఇతర అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొత్తూరు నుండి దారపల్లి రోడ్డు శంకుస్థాపన

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ తంగళ్ళ ఉదయ శ్రీనివాస్**



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 28:** మండలంలోని కొత్తూరు దారపల్లి బీటీ రోడ్ను కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుకుల సత్యప్రభ రాజా తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారపల్లి ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పల్లెల్లోనూ సుభిక్షమైన రోడ్లు ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్మణ్ ఆ దిశగానే ప్రతి పల్లెకు రోడ్లు వేస్తున్నామని ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ సుమారు 2.5 కిలోమీటర్ల ఈ బీటీ రోడ్డు కొరకు 1.95 కోట్లు వ్యయంతో ఈ రోడ్లు నిర్మిస్తున్నామని ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన ఈ రోడ్డు మంజు రావడం కూటమి చిత్తశుద్ధి తెలియజేస్తుందని ఈ పనులు శరవేయంగా మొదలు పెట్టాలని అధికారులకు తెలియజేశామని సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల తెలుగుదేశం అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి, కత్తిపూడి బుచ్చి సీతమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఇట్టం శెట్టి సూర్య భాస్కర బాబు, ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్, తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, రౌతులపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, రౌతులపూడి మండల జనసైనికులు పల్లా శ్రీను, తంటపు రెడ్డి జయ గంట, బచ్చుల నానాజీ, షేక్ షరీఫ్, రమేష్, లంకా బాబ్జి ఏ మల్లవరం తెలుగుదేశం నాయకులు లెక్కల రాము, గవిరెడ్డి గుర్నాథ్ మరియు రౌతులపూడి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే మంచి పాలన సాధ్యం

**- విప్, ఎమ్మెల్యే దాట్ల -**




**ఐ. పోలవరం,(మనసులో మాట) నవంబర్ 28.** కూటమి ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలను తీర్చడము తద్వారా మంచి పాలన సాధ్యమని ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అన్నారు. ప్రజల నుండి ప్రతి ఒక్క అర్జీని తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం మురమళ్ళలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక %-% ప్రజాదర్బార్కు విశేష స్పందన వచ్చింది. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పశువులంక టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దూలిపూడి రాంబాబు నేతృత్వంలో పలువురు ప్రజలు తొ వచ్చిశాసన సభ్యులు బుచ్చిబాబు కలిసి సమస్యలపై ఏ కరువుపెట్టారు. వారితో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించగా, వెంటనే శాసన సభ్యులు దాట్ల స్పందించారు. కొన్ని సమస్యలను అదే సందర్భంలో సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఆన్లైన్ ద్వారా సంబంధిత విభాగాల అధికారులకు పంపుతూ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ,"ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలి. ప్రతి ఫిర్యాదును నేను వ్యక్తిగతంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తాను" అని తెలిపారు. స్థానిక స్థాయి చిన్న చిన్న సమస్యల నుండి గ్రామ, మండల అభివృద్ధి పనుల వరకు ప్రభుత్వం సమగ్రంగా పని చేస్తోందని చెప్పారు. ప్రజల నుండి వచ్చే సూచనలు, ఫిర్యాదులు ప్రభుత్వానికి మార్గదర్శకాలు అవుతాయని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమైతేనే మంచిపాలన సాధ్యమవుతుంది. అలాంటి ప్రజా-ఆధారిత పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్ ,, ఎమ్మెల్యే పి.ఎస్ మాచిరాజు సుబ్బారావు, కోనసీమ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రతినిధి ఏళ్ల ఉదయ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్, దాట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.



### అన్నదాత సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** రైతుల సంక్షేమం అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ, బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. రైతులు సుఖసంతోషాలతో జీవించాలనే ఏకైక ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందుకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, బీజేపీ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలంలోని పండూరు, నేమం గ్రామాలలో వ్యవసాయశాఖాధికారులు ఏర్పాటు చేసిన 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని, ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి రైతులతో ఆత్మీయంగా మాట్లాడారు. రైతుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వాటి అమలు తీరుపై రైతులకు వివరించారు. రైతులు ఆనందంగా ఆర్థికంగా స్థిరంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసిందని తెలిపారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటూ వారికి కావాల్సిన సదుపాయాలు, మద్దతు ధరతోపాటు మెరుగైన వ్యవసాయ విధానాలను అందుబాటులోకి తెస్తుందని వారు రైతులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించి లాభాల బాట పట్టాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని నాయకులు ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం కూటమి నాయకులు చిలుకూరి రాంకుమార్ బొలిశెట్టి వెంకట రామకృష్ణ బచ్చుల కామేశ్వరరావు దమ్ము నూకరాజు ఇంజరపు సుబ్బరాయుడు నందూరి సత్తిబాబు పెండెం సత్యనారాయణ పాలిక శివ ములస బాబురావు పెంకే సత్యనారాయణ వ్యవసాయశాఖ అధికారులు పాండూరు నేమం రైతులు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న దర్శించిన ఒడిశా నుండి వచ్చిన భక్తులు



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 28..** వాడపల్లి వెంకన్న ఆలయంలో శుక్రవారం అష్టోత్తర,నిత్య కళ్యాణం పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులకు ఏర్పాట్లు చేశారు. అలాగే ఒడిశా రాష్ట్రం నుండి ప్రత్యేక బస్సు లొ ప్రయాణించి ఏడు శనివారాల వెంకన్న ను దర్శించేందుకు వచ్చినట్లు భక్తులు తెలిపారు. ఆలయ విశిష్టత తెలుసుకొని ఆనందించారు. అయ్యప్ప దీక్ష స్వాములు, వెంకన్న దర్శించేందుకు అధిక సంఖ్య లో వచ్చారు.

### రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

# ప్రజాదర్బార్ కు విశేష స్పందన



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** కాకినాడ జిల్లా ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తోన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు మంచి స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆయన కార్యాలయంలో 32వ వారం ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై తమ అర్జీలను సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తులు ఇంటి స్థలం రేషన్ కార్డు దివ్యాంగులు, వితంతువు వృద్ధాప్య పింఛన్ల వంటి అంశాలపై మొత్తం 28 అర్జీలు అందాయి. వాటిలో 9 అర్జీలను సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదించి పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి నాయకులు న్యూటన్ ఆనంద్ మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రజాదర్బార్‌ను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని గత 31వారాల్లో అనేక సమస్యలకు పరిష్కారాలు చూపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జున్నూరు బాబ్జి నులుకుర్తి వెంకటేశ్వరరావు చింతపల్లి అర్జున్ హరి, డి.ఆర్.యు.సి.సి సభ్యులు ముత్యాల అనిల్ కొండబాబు ఐటిడిపి నాయకులు పాలిక సతీష్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### సామాజిక విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 28..** స్త్రీలకు విద్యను నిషేధించిన కాలయంలో తన భార్యకు అక్షరాలునేర్పించి చీకటి సమాజానికి వెలుగునిచ్చిన సూర్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వైఎస్ఆర్ సీపీ నేతలు కొనియాడారు. పూలే 135వ వర్ధంతిని పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య మాత్రమేనని నిమ్మి తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. పట్టణ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, పార్టీ నేతలు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, గీసాల గోపీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శాఖా బాబి తదితర పార్టీ నేతలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 28..** వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చి అన్నదాతను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నరు. ఆత్రేయపురంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొని రైతులతో సంభాషించారు. వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాలతో రైతు సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అధిక లాభాలు వచ్చే పంటల సాగుతో రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయానికి ప్రభుత్వం విస్తృత ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులు భూసార పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని వివరించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు సాగుచేసేలా అధికారులు సూచించిన మార్గదర్శకాలను రైతులు పాటించాలని సూచించారు.

పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కలిపి రెండు విడతల్లో ఇప్పటికే రూ.14,000 అందించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో కేవలం రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారని విమర్శించారు.

వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇచ్చి కూటమి ప్రభుత్వం రైతును రాజు గా మార్చేందుకు కట్టుబడి ఉందని,అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, జక్కంపూడి బాలాజీ, ముళ్ళపూడి భాస్కరరావు, ముక్క వల్లి శ్రీరామచంద్రమూర్తి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లిద్దాం, గ్రామం అభివృద్ధి చేద్దాం!

**- చిన్న జగ్గంపేట గ్రామంలో ఇంటి పన్నుల సేకరణపై అవగాహన కార్యక్రమం**
**- ఎంపీడీఓ ఎస్ సెలట్ రాజ్**



**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబర్ 28:** గొల్లప్రోలు మండల పరిధిలోని చిన్న జగ్గంపేట గ్రామంలో ఎంపీడీవో ఎస్. సెలెట్ రాజ్ ఆధ్వర్యంలో ఇంటి పన్నుల చెల్లింపు పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజా ఆదేశాల మేరకు, జిల్లా పంచాయతీ కమిషనర్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మండల అభివృద్ధి అధికారి సెలెట్ రాజ్ తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పన్నుల చెల్లింపు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఇంటి పన్నులను సకాలంలో చెల్లించడం వల్ల గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని ఆయన గుర్తుచేశారు.

మండల అభివృద్ధి అధికారి ఎస్ సెలెట్ రాజ్ మాట్లాడుతూ....ప్రజలు తమ బాధ్యతను నెరవేర్చితేనే ప్రభుత్వం ప్రతిపాదించిన రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక సౌకర్యాలు మరింతగా మెరుగుపడతాయి అని పేర్కొన్నారు.ఇంటి పన్నులు బకాయిలు ఉన్నవారంతా వీలైనంత త్వరగా గ్రామ సచివాలయంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి పి విద్యాసాగర్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ వరహాలు, కూటమి నాయకులు,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సినీ సీమ... కోనసీమ

**- కోనసీమ లో అందాలకు దాసోహం అవుతున్న సినిమా వాళ్ళు**
**- కోనసీమ లో తీస్తే హిట్ అవుతాది అనే నమ్మకం**













**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 28 :** కోనసీమ లో ఎటు చూసినా పచ్చదనమే... ప్రకృతి రమణీయమే... కోనసీమ లోని ఊళ్ళు... అందులోని ఇళ్ళు... గుడి... బడి.. పంట చేలు... వాగులు... వంతెనలు ఇలా ఏ దృశ్యం చూసినా కనువిందే. అందుకే దశాబ్దాలు తరబడి సినీ దర్శకులను ఆకర్షిస్తున్నాయి. హీరో ఎవరైనా... సన్నివేశం ఏదైనా.. ఇక్కడ చిత్రీకరణ జరిగితే విజయం సాధిస్తుందనే నమ్మకం చాలా మంది దర్శక, నిర్మాతల్లో ఉండడం విశేషం. అందుకే తమ సినిమాలో కనీసం ఒక పాటనైనా ఇక్కడ చిత్రీకరించాలని కోరుకుంటున్నారనడంలో అతిశయం లేదు. వరుణ్ తేజ్ మొట్ట మొదటి సినిమా ముకుంద ఎక్కువ భాగం అమలాపురం లోనే చిత్రీకరణ జరిగింది. అల్లు అరవింద్ నిర్మాణం లో "ఆయ్ "సినిమా కూడా ఎక్కువ భాగం అమలాపురం లోనే జరిగింది. మామిడికుదురు మండలం లో అంబాజీపేట బాండ్ మేళం, ప్రస్తుతం పెదపట్నంలంక లో గెద్దాడ ప్రసాద్ దర్శకత్వం లో "రాజీ"అనే మూవీ చిత్రీకరణ జరుగుతుంది. ఇలా కోనసీమ లో రోజూ ఏదోక మూల ఏదోక షూటింగ్ జరుగుతూనే ఉంటుంది

**సినిమా కి అనుకూల ప్రాంతాలు:**

ముమ్మిడివరం మండలం పళ్ళ వారిపాలెం గ్రామం లో అతి పురాతన మండువా లోగిలి, అతి ప్రాచీన వెంకటేశ్వర స్వామి ఆలయం, పళ్ళవారిపాలెం లో సువర్ణ కృషి,ఉయ్యాలా జంపాలా, కమిటీ కుర్రాళ్ళు లాంటి మూవీస్ ఈ ఊరిలోనే చిత్రీ కరణ జరిగాయి.అలానే అన్నంపల్లి ఆక్విడెక్ట్, గేదెల్లంక త్రివేణి సంగమం, లంకా అఫ్ రాణేలంక లో పచ్చని పంట పొలాలు సినిమా చిత్రీకరణకు అనుకూలంగా ఉంటాయి

అల్లవరం మండలం గూడాలలో పురాతన మండువా లోగిళ్ల లో శర్వానంద్ నటించిన శతమానం భవతి, నితిన్ హీరోగా శ్రీనివాస కళ్యాణం, నాని హీరోగా అష్టా చమ్మా సినిమా ను ఇక్కడే నిర్మాణం చేశారు రాజోలు, మామిడికుదురు, సఖినేటిపల్లి, అయినవిల్లి, కాట్రేనికోన, ఐ. పోలవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండలాల్లో ఎన్నో సినిమాలు చిత్రీకరణ జరిగాయి, జరుగుతున్నాయి కూడా

**అక్కినేని నుండి అమీర్ ఖాన్ వరకూ :**

కోనసీమ ప్రాంతం లో అక్కినేని నాగేశ్వరావు నుండి బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ నటించిన సినిమాలు ఇక్కడే షూటింగ్ జరిగాయి. సీనియర్ ఎన్టీఆర్ "ఎదురీత "మూవీ, దాసరి, నాగేశ్వరరావు ల రాయుడు గారు నాయుడు గారు, మోహన్ బాబు కొండవీటి సింహాసనం, కార్తికేయ "బెదురలంక "మూవీస్ ఎదుర్లంక లో చిత్రీకరణ జరిగినవే. ఇవే కాకుండా చాలా మూవీస్ ఇక్కడ చిత్రీకరణ జరిగాయి.

**పర్యాటకాభివృద్ధి :**

కోనసీమ లో సినిమా చిత్రీకరణ లు జరిగితే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వ్యాపారాలకు పునాది పడుతుంది. యువత కు సినీ అవకాశాలు పెరుగుతాయి.

**భూతల స్వర్గం కోనసీమ :**



కోనసీమ సినిమా షూటింగ్ కి అనువైన ప్రాంతం. ఇక్కడ అందాలు సినిమా లో చూసిన ప్రేక్షకులను మైమరచి పోయేలా చేస్తాయి. కోనసీమ ఒక భూతల స్వర్గం. ఈ కోనసీమ లో పుట్టడం నా అదృష్టం

**- ఎల్. బి. శ్రీరామ్, రచయిత, నటుడు, దర్శకుడు**

**ఈ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం :**



కోనసీమ ప్రాంతం అంటే నాకు చాలా ఇష్టం. కోనసీమ ప్రాంతం లో షూటింగ్ జరుపుకున్న ఏ చిత్రం అయినా హిట్ అవుతుందనే అభిప్రాయం సినీ ఇండస్ట్రీ లో ఉంది

**- రాజీవ్ కనకాల, నటుడు**





## సామాజిక విప్లవకారుడు మహాత్మ పూలే



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 28..** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం మోహన్ కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్క్ ఆవరణలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ మరియు మాతా రామబాయ్ అంబేద్కర్ మహిళా సంఘం సంయుక్తంగా వడ్డి నాగేశ్వరరావు అధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐ మోహన్ కుమార్ తోలుత అంబేద్కర్ మరియు మహాత్మ పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి సమాజంలో హిందూ మతంలో ఉన్న సనాతన మనువాద భావాలను ధిక్కరించి, స్త్రీ విద్యా వ్యాప్తికి సావిత్రిభాయ్ తన భర్త సహకారంతో చదువు నేర్చుకోవడమే కాకుండా,ఎన్నో పాఠశాలలను స్థాపించారన్నారు. అంతే కాకుండా సామాజిక రుగ్మతలైన అంటరానితనం, కుల నిర్మూలన కు విశేష కృషి చెసారని కొనియాడారు. అలాగే ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు పూలే జయంతి వేడుకలు జరిగాయి. అదే విధంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక బళ్ళగేటు సెంటర్ లో జరిగిన పూలే జయంతి వేడుకల్లో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు జి. దుర్గా ప్రసాద్ లు పాల్గొని పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో కాశి బాబు జగజీవన్ రామ్, పుణ్యమంతుల రజిని,కాశి వెంకటాచార్య, నేరేడుమిల్లి అబ్బులు, జనిపల్లి సత్యనారాయణ,బాలకృష్ణ, పి. డెనియల్ పాము బాలయ్య ల తో పాటు పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ నూతన గృహానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 28 :** గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో పీఎం ఆవాస్ యోజన నూతన గృహానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన చేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమయుక్తంగా గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో పీఎం ఆవాస్ యోజన పథకం కింద సుమారు 919 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా కృష్ణునిపాలెంలో ఉంగరాల తాతబ్బాయి నాగరత్నం దంపతుల నూతన గృహానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఇల్లు కట్టిస్తుందని , గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు అన్యాయం చేశారన్నారు. అర్హులందరికీ ఇల్లు కట్టే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుం దని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, ఉప సర్పంచ్ కిషోర్, టిడిపి నాయకులు మండిగ బాలాజీ , మండిగ గంగాధర్ , సిద్ధ చంటి, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ అల్లాడ అరుణ, గుండా శివప్రసాద్, మలిరెడ్డి శ్రీకృష్ణ, సిద్ధ సురేష్, నల్లమిల్లి కోటిరెడ్డి, వార్డ్ మెంబర్ గొర్రెపూడి పోసిబాబు, గొర్రెపూడి సూర్య ప్రకాష్ రావు( చిన్న), సెనంశెట్టి తాతబ్బాయి, దిబ్బ శ్రీను, ఉరుం వాసవి, మిరప రాజు తదితరులు పాల్గొన్నారు.



### రైతులను ఇబ్బంది పెట్టకుండా వినయంతో
## వారికి సమాధానం చెప్పాలి

**పల్నాడు, నవంబర్ 28,(మనసులో మాట):** రైతులను ఇబ్బంది పెట్టకుండా వినయంతో వారికి సమాధానం చెప్పాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ తెలిపారు. బెల్లంకొండ మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం లో ప్రజా దర్బార్ ను శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, గ్రామంలో ప్రజల సమస్యలను స్వయంగా విని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులను నేరుగా ప్రజల వద్దకు తీసుకువస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకతని పేర్కొన్నారు. సామాన్య మానవుడు ఎక్కడ ఇబ్బంది పడకుండా సులభంగా తన సమస్యను అధికారులు దృష్టికి తీసుకువెళ్లే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రెవిన్యూ, పెన్షన్లు, ఇంటి స్థలాల సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి సమస్యలను పరిష్కరించేలా పనిచేయాలని ఆయన తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా కుండీలు ఏర్పాటు చేసి చెత్తను సేకరించాలని పంచాయతీ అధికారులను హెచ్చరించారు.ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో విని పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ కోసమే
## కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**పల్నాడు నవంబర్ 28,(మనసులో మాట):** శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం సత్తెనపల్లి సబ్ డివిజన్ ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామమైన మాదల గ్రామం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా... ఇళ్ళు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో గ్రామంలో సరైన పత్రాలు లేని 29 ద్విచక్ర వాహనాలు, 1 కారు మరియు 1 ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పాత కేసుల నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారి ఎం. హనుమంతరావు, సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సి.ఐ పి.కిరణ్ ,సత్తెనపల్లి టౌన్ సిఐ ఎన్. నాగమల్లేశ్వరరావు, అమరావతి సీఐ వై. అచ్చయ్య,పెదకూరపాడు సర్కిల్ సిఐ సురేష్,ముప్పాళ్ళ ఎస్సై పి.అనిల్ కుమార్, రాజుపాలెం ఎస్సై మణి కృష్ణ, 4 ఎస్సై లు,3 పిఎస్ఐలు, 90 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో
## అన్ని సౌకర్యాలు పెంచాలి

**- ఐద్వా డిమాండ్**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) బృందం కాకినాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ ఆసుపత్రిలో సౌకర్యాలు కరువయ్యాయని అన్నారు. ఎమర్జెన్సీ పేషెంట్లకు ప్రాథమిక చికిత్స అందించే క్రమంలో ఒక మంచానికి ఇద్దరూ లేక ముగ్గురిని ఉండమంటున్నారని ఇది చాలా దారుణమైన పరిస్థితి అని వాపోయారు. గతంలో గర్భిణీ స్త్రీలను కూడా మంచానికి ఇద్దరు చొప్పున ఇచ్చేవారని తెలిపారు. ఇటీవల జరిగిన రెండు సంఘటన లో గర్భిణీ స్త్రీలు సిబ్బంది నిర్లక్ష్యం వలన మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు జిల్లా నలుమూలల నుండి సామాన్య ప్రజలు వైద్యం నిమిత్తం ప్రతిరోజు వందలాదిమంది వస్తారని. వారు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని బాధ ను వ్యక్తం చేశారు. మండల పట్టణ ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలనిప్రజలకు అందుబాటులో ఉండేలా సౌకర్యాలు, కల్పించి నట్లయితే కాకినాడ వరకు రావలసిన అవసరం ఉండదని దానివలన ఇబ్బందులు తగ్గుతాయని, సిబ్బందిని పెంచాలని దీనికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఆసుపత్రులకు తక్కువ బడ్జెట్ ఖర్చు పెట్టడం వలన యంత్ర పరికరాలు మరియు ఇతర సౌకర్యాలు లేక సిబ్బంది కొరత కారణాల వలన పేద మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడవలసి వస్తుందని తెలిపారు .అలాగే సిబ్బందికి మరింత అవగాహన కల్పించాలని లంచం నివారించే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. భూలక్ష్మి, సి. హెచ్. కిరణ్మయి, గౌరీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం లో కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 28..** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని అమలాపురం లో ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల మహా సంఘటన అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్ కోరారు. దివ్యాంగులకు ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా తాను ముందుంటానని తెలిపారు



## ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 28..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో పలు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులు పై ఆరా తీశారు. ఎందుకు ఇంత కాలంగా కేసులు పెండింగ్లో ఉంటున్నాయని పరిష్కార మార్గాలు ఎందుకు చూపడం లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు దర్యాప్తులో తీసుకుంటున్న చర్యలు కేసులు పురోగతిపై ఎస్పీ సమీక్షించారు. అలాగే నిత్యం కోనసీమలో ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. దీనివలన రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని ఎస్పీ సూచించారు. ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్లో కోర్టు మానిటరింగ్ విభాగాల్లో చేస్తున్న కృషికి ఎస్పి సిబ్బందిని అభినందించారు. ఆయన వెంట అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్ అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ ఎస్బిసిఐ పుల్లారావు స్టేషన్ ఎస్ఐ రాజేష్ సిబ్బంది ఉన్నారు.

## మా జాతికి అన్యాయం చేయొద్దు



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 28..** ఆదివాసి యేతర బీసీ వర్గాలకు చెందిన వారిని ప్రభుత్వ అధికారులు ఎరుకుల కుల కులానికి చెందిన ఎస్టీలుగా గుర్తిస్తూ ధ్రువపత్రాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం ఆదివాసి ఎరుకల జాతికి అన్యాయం చేయవద్దని తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు మాను పాటి రామకృష్ణ కాకినాడ జిల్లా అధ్యక్షుడు సంగడాల వెంకటరమణ కోనసీమ జిల్లా అధ్యక్షుడు మా నుపాటి గోవిందు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో లయిన్స్ కల్యాణంలో ఆదివాసి ఎరుకల జాతి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎరుకుల కులానికి చెందిన విద్యార్థులు ఉద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తక్షణమే తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులపై సమగ్ర దర్యాప్తు జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తక్షణమే తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి సంబంధిత అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఆదివాసి ఎరుకుల కుల సంఘీయు లు హాజరయ్యారు.

## ఘనంగా ప్రారంభమైన సప్తాహ మహోత్సవాలు



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 28:** పట్టణంలోని శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నందు దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం మొదటి రోజున పురస్కరించుకుని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారిని దత్తాత్రేయుడను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీపాద శ్రీ వల్లభుల పాదుకులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీపాద శ్రీ వల్లభ స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సప్తహ మహోత్సవాల సందర్భంగా సకల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఆర్ సౌజన్య ప్రభాకర న్ అని తెలిపారు.

### వసతి గృహాలలో మెరుగైన సదుపాయాలు కల్పనకు అధికారులు

# అవసరమైన చర్యలు చేపట్టండి..

### - కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి





**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పనకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం శాఖల క్రింద జిల్లాలో నిర్వహిస్తున్న వసతి గృహాల నిర్వహణ, వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, అవసరమైన సదుపాయాలు, అధికారులు నిర్వహించిన తనిఖీల వివరాలపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆయా సంక్షేమ శాఖల అధికారులు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వైద్య ఆరోగ్యం మున్సిపల్ కార్పొరేషన్ పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సంక్షేమ వసతి గృహాల సక్రమ నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వసతి గృహాల నిర్వహణలో చిన్న, చిన్న పొరపాట్లకు ఇతర అవకతవకలకు ఎటువంటి ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ గృహాల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ యాప్ ను అందుబాటు లోకి తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. ఈ యాప్ నిర్వహణపై వసతి గృహాల అధికారులు సిబ్బంది అవగాహన పెంపొం దించు కోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలను తప్పనిసరిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజులకు ఒకసారి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో ఆర్ఓ ప్లాంట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా మస్కుటో నెట్స్, బెడ్స్ కాట్స్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వసతి గృహాల్లో ఉన్న పనులపై ప్రతినెల ఒక ప్రత్యేక అంశం మీద దృష్టి సారించడం ద్వారా క్రమంగా సమస్యలు పరిష్కారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా బాలికల వసతి గృహాల నిర్వహణను మరింత పటిష్టం చేయాలన్నారు. బాలికలను వసతి గృహాల నుంచి తీసుకువెళ్లడానికి వచ్చే తల్లిదండ్రులు, గార్డెన్స్ ఫోటోలు ఒక ప్రత్యేక రిజిస్టర్ లో అతికించి, వివరాలు ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు లైంగిక విద్య, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ప్రతి శనివారం రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. లీకేజీ సమస్యలు ఉన్న వసతి గృహాల వివరాలను నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, బీసీ సంక్షేమఅధికారి ఎం.లల్లి, గిరిజన సంక్షేమ అధికారి ఎన్. నాగమల్లేశ్వరరావు, డీపీవో వి. రవికుమార్, ఏడీసీ కేటీ.సుధాకర్, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, సీపీవో పీ.త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్, పంచాయతీరాజ్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం - పరిశుభ్రతతో గ్రామాల అభివృద్ధి

### ఎంపీడీవో రాంబాబు: తడి చెత్త - పొడి చెత్త పై అవగాహనకు పథనిర్దేశం




**కాజులూరు (మనసులో మాట) నవంబరు 28..** గ్రామాల అభివృద్ధిలో పచ్చదనం, పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తాయనీ అభివృద్ధి అంటే పెద్ద భవనాలు, రహదారులు మాత్రమే కాదనీ శుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవన విధానం అని ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలకు పచ్చదనం పరిశుభ్రతపై ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామాలలో తడి చెత్త - పొడి చెత్త వేరు చేసే అలవాటుపై ప్రజల్లో గొప్ప స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామనీ ఇది గ్రామా ల అభివృద్ధికి శాశ్వతమైన పునాదనీ తెలిపారు.

**తడి చెత్త - పొడి చెత్త వేరు చేయడం ఎందుకు అవసరం?**

చెత్తను సరిగా వేరు చేయడం ఒక చిన్న చర్యలా కనిపించినా, దాని ఫలితం చాలా పెద్దదనీ తడి చెత్త అంటే వంటింటి చెత్త కూరగాయలు, పండ్ల తొక్కలు ఆహార అవశేషాలు ఇవి సహజంగా కుళ్లి ఎరువుగా మారతాయనీ తెలిపారు. పొడి చెత్త అంటే ప్లాస్టిక్ కాగితం లోహాలు గాజు ఇవి రీసైక్లింగ్ ద్వారా మళ్లీ ఉపయోగించవచ్చునీ తెలిపారు. తడి చెత్తను పొడి చెత్తతో కలిపితే రీసైక్లింగ్ ప్రక్రియ దెబ్బతింటుంది, చెత్త కుప్పలు పెరుగుతాయని వాతావరణం కలుషితం అవుతుందని అందుకే వీటిని విడిగా వేయించడం అత్యంత అవసరం అని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి మాట్లాడుతూ పంచాయతీల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, పరిశుభ్రతపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఇంటికి రెండు డస్ట్బిన్లు ు పచ్చ బుట్ట (తడి చెత్త), నీలి బుట్ట (పొడి చెత్త) వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు. మహిళ సంఘాలు, యువత సంఘాలతో కలిసి ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత తెలియజేస్తు న్నమని చెత్తను కుదువలో పడేయ డం, రోడ్లపక్కన వేయడం వంటి చెడు అలవాట్లను విడిచిపెట్టాలని ప్రజలకు తెలియజేయాలన్నారు.

**పచ్చదనంతో గ్రామాల అభివృద్ధి**

చెత్తను సరైన విధంగా నిర్వహిస్తే గ్రామాలు ఇలా అభివృద్ధి చెందుతాయని చెత్త కుప్పలు తగ్గడందోమలు, వ్యాధులు తగ్గడం వాతావరణం శుభ్రంగా మారడం ఎరువుల తయారీతో వ్యవసాయానికి మేలు, రీసైక్లింగ్తో పర్యావరణ రక్షణ ఏర్పడుతుందన్నారు. ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడితేనే స్వచ్ఛ గ్రామం – సుస్థిర గ్రామం లక్ష్యం నిజమవుతుంది. ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలం అనీ అధికారులు ఎంత కృషిచేసిన ఎంత కృషి చేసినా, ప్రజలు సహకరించకపోతే పరిశుభ్రత సాధ్యం కాదనీ ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ఇవి ప్రతివాడి బాధ్యతనీ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం రాము మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మహాలక్ష్మి ,నాగరాజు ,మైథిలి ,సత్యనారాయణ వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# జనసేనతో భరోసా - పిఠాపురంలో ఐదుగురికి సీఎంఆర్ఎఫ్ లబ్ధి

### రు 3.25 లక్షల చెక్కులను అందజేత



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 28:** పిఠాపురం నియోజకవర్గ పరిధిలో పలు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా డీసీసీబీ చైర్మన్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు, పిఠాపురం నియోజకవర్గ ఫైర్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, పెండెం దొరబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ చెక్కులను పిఠాపురం నియోజకవర్గ ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 3,24,400 విలువైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కింద చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ.... అసహాయ పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం వారికి బలాన్నిస్తుంది అని భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది లబ్ధిదారులు ఈ సేవలను పొందేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలవల్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఓదూరి కిషోర్ మాట్లాడుతూ... ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి అనేది వేలాది మంది జీవితాల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న పథకం అని, ఈరోజు చెక్కులు పొందిన కుటుంబాల వెనుక ఉన్న బాధను మేము చూసాము అని అంతేకాకుండా భవిష్యత్తులో అర్హులైన ప్రతి వ్యక్తి సాయం కోసం ఎదురు చూడకుండా జనసేన పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఎవరు ఇబ్బందులు పడినా, ఆసుపత్రి చికిత్స అవసరం ఉన్నా, ప్రజలు నమ్మి జనసేన పార్టీ కార్యాలయం సంప్రదించాలని కోరారు. నియోజవర్గం ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిసిజిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు పెండెం దొరబాబు, ఓదురి కిషోర్ పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, బొజ్జ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# హెవీ డ్రైవింగ్ లో 12వ బ్యాచ్ ప్రారంభం



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 28:** అమలాపురం ఆర్టీసీ డిపోలో నిర్వహిస్తున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 12వ బ్యాచ్ లో 16 మంది అభ్యర్థులతో శిక్షణ ప్రారంభమైందని డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి డి శ్రీనివాసరావు పాల్గొని ఆర్టీసీ డ్రైవర్ చేతిలో ప్రయాణికుల ప్రాణాలు ఉంటాయని ఎంతో జాగ్రత్తగా డ్రైవ్ చేసి ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చే బాధ్యత వారిపై ఉంటుందన్నారు. మరో ముఖ్యఅతిథి జిల్లా ప్రజా రవాణాధికారి ఎస్టిపి రాఘవ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో హెవీ డ్రైవింగ్ లో శిక్షణ పొందుతున్న డ్రైవర్లు డ్రైవింగ్ తోపాటు బస్సు మెయింటినెన్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎస్ సి కార్పొరేషన్ ఈడీ సత్యవతి చేతుల మీదుగా డ్రైవింగ్ శిక్షణ టెక్స్ట్ పుస్తకాలు శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ జి.ఆర్ దేవి ట్రాఫిక్ ఇంచార్జ్ ప్రతిమా కుమారి ఓపిఆర్ఎస్ ఇంచార్జి వరహాలబాబు తో పాటు పలువురు పాల్గొన్నారు.



### బాల్యం నుంచే భాద్యత గల పౌరులుగా

# తీర్చిదిద్దే అవకాశం కల్పిద్దాం

### - విశ్రాంతి ఉపాధ్యాయుడు పి దాలినాయుడు

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** జిల్లాలోని ప్రతి విద్యార్థికి స్వయంగా ధాన్యం కుంచె తయారి నేర్పించి పిచ్చుకలు పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని కోరుతూ తునికి చెందిన హరిత వికాస్ ఫౌండేషన్ ఫౌండర్, విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు పి.దాలినాయుడు కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. హరిత వికాస్ ఫౌండేషన్ ద్వారా పిచ్చుకుల పరిరక్షణకు తాను చేపట్టిన కార్యక్రమం వివరాలను ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రతి విద్యార్థికి పర్యావరణ, జీవ వైవిధ్యం పట్ల మంచి భావన కలిగించడం ద్వారా బాల్యం నుంచే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. జీవ వైవిధ్యానికి, రైతులకు ఎంతోగానో మేలు చేకూర్చే పిచ్చుకలు, ఇతర పక్షులను కాపాడుకోవడం ద్వారా పంటలకు కీడు చేసే ఎన్నో పురుగులను తిని రైతులకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. పక్షులు తిని విసర్జించిన విత్తనాల వల్ల మనకు తెలియ కుండానే కొన్ని కోట్ల మొక్కలు ఈ భూమిపై పెరుగుతున్నాయని ఆయన వివరించారు. అలాగే వరికుంచెలు తయారీ ద్వారా ఏడాదికి ఒక ఎకరం పొలంలో ధాన్యం కుంచెలు తయారు చేసి అమ్మితే, లక్ష రూపాయలు పైగా ఆదాయం వస్తుందిని, వరికుంచెలు తయారీ ద్వారా గ్రామీణ మహిళలకు 6 నెలలు ఉపాధి దొరకని సమయంలో నెలకు 10 వేల రూపాయలు నుంచి 15 వేలరూపాయలు వరకు ఆదాయం వస్తుందన్నారు. ఇలా బహుళ ప్రయోజనాల కలిగిన ధాన్యపు కుంచెలు తయారీ ప్రాజెక్టు ద్వారా నిరుద్యోగ యువతకు కూడా మేలు చేకూరేలా చేయవచ్చున్నారు. మార్చి 20 తేది న ప్రపంచ పిచ్చుకలు దినోత్సవం రోజున జిల్లాలో అన్ని పాఠశాలల్లో ధాన్యం కుంచెలతో పిచ్చుకలు దినోత్సవం ఘనంగా నిర్వహించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా హరిత వికాస్ ఫౌండేషన్, ఫౌండర్ పోలుపర్తి దాలినాయుడు మాష్టారు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు.

## మహిళలకు ఉచిత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 28..** మండల కేంద్రమైన గండేపల్లి మహిళా సమైక్య కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏపిఎం పైల సన్యాసిరావు అధ్యక్షతన ఉచిత ఉద్యమ ఆధార్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ఏపీఎం నాన్ ఫామ్ అధికారిణి పి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైతే గ్రామస్థాయిలో వ్యాపారాలు చేసుకుంటారో వారందరికీ ఒక గుర్తింపు వచ్చే విధంగా ఈ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీనివలన భవిష్యత్తులో ఎవరైనా వ్యాపారాలకు సంబంధించి లోన్స్ కావాలనుకున్నట్లయితే లోన్స్ పెట్టుకోవడం కొరకు ఈ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలన్నారు. మొదటి విడతలో 20 మండలాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండో విడతలో 5 వ మండలం గా గండేపల్లి మండలం చేయడం జరుగుతుందన్నారు. సుమారు 90 మంది చిరు వ్యాపారస్తులకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ లు, వివోఏ లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండలో కంబాల రామసేన కార్యాలయం ప్రారంభం

### ప్రారంభించిన రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల




**గోకవరం (మనసులో మాట), నవంబర్ 28 :** రామసేన సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత విస్తృతం చేయడానికి మండల కేంద్రమైన కోరుకొండలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ, రామసేన కార్యాలయాన్ని రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోరుకొండ ప్రాంతం ఎన్నో ప్రసిద్ధి, విశిష్టమైన దేవాలయాలకు నిలయమన్నారు. రామసేన సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, పేద ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం కోరుకొండ గ్రామంలో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. రామసేన సంస్థను స్థాపించి గోకవరం గ్రామం నుండి గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నో విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కోరుకొండ మండలంతో పాటు సీతానగరం, రాజానగరం, రాజమండ్రి, పలు దూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ వద్దకు వస్తూ, పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అటువంటి వారి సౌలభ్యం కోసం కోరుకొండలో కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తమ సేవా కార్యక్రమాల కోసం నియోజవర్గం ప్రజలు గోకవరం రావాల్సిన పనిలేదని, కోరుకొండ కార్యాలయం నుంచి సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే అధిష్టానం ఆదేశిస్తే భారతీయ జనతా పార్టీ కార్యాలయంగా మార్చడానికి తమకు అభ్యంతరం లేదన్నారు. కోరుకొండ ప్రాంతంలో ఉన్న బీజేపీ నాయకులతో కలిసి పనిచేస్తూ, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దడా వెంకన్న దొర, కర్రిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, తాటికొండ సురేష్,, వీరాంజలి, కటకం చలం, నీరుకొండ బాబ్జి, నాయుడు, మాతా సీతారాముడు' దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహ మూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, రాయపాటి సత్యనారాయణ, అన్నం చెల్లరావు, మందపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



వివాదాల్లో చిక్కుకుంటున్న సినీ డైరెక్టర్

# 'గీతాకృష్ణ'

**- పలు జిల్లాలో పోలీసు కేసులు నమోదు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన అన్నందేవుల శేషగిరి గీతాకృష్ణ చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వల్ల వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఇటీవల దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో పలు జిల్లాల్లో కేసులు నమోదయ్యాయి. సుదీర్ఘ కాలంగా సినిమాలకు, వివాదాలకు దూరంగా ఉన్న ఈయన ఇటీవల ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అంతుపట్టడం లేదు. 1987లో నాగార్జున, భానుప్రియ నటించిన సంకీర్తన, 1990లో జగపతిబాబు, శోభన నటించిన కోకిల, 1991లో భానుచందర్, శోభన నటించిన కీచురాళ్లు సినిమాల నేపథ్యంలో ఈయనకు దర్శకుడుగా మంచి పేరుంది. ఆ తర్వాత నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించి పలు సినిమాలు చిత్రీకరించారు. అనంతరం అంతగా ఈయన ప్రస్తావన సినీరంగంలో ఉండేది కాదు. అయితే గత కొద్ది రోజులుగా ఈయన చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమవుతున్నాయి. పలు యూట్యూబ్ ఛానల్ కు ఇస్తున్న ఇంటర్వ్యూలలో గీతాకృష్ణ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. వాళ్ళు వ్యూస్ కోసం ప్రసారం చేస్తున్నారు. దీంతో మరింత వివాదాలకు దారితీస్తున్నాయి. ఇప్పటి వరకు అనేక అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ పెద్దగా ఎవరు పట్టించుకోలేదు. కానీ దళితుల రిజర్వేషన్ల విధానంపై ఆయన మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరం. అందుకనే మహాసేన రాజేష్ తో సహా అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నాన్ బెయిల్ బుల్ కేసు నమోదైంది. అలాగే గత ఏడాది ఓ ఇంటర్వ్యూలో సినిమా హీరోయిన్లు అవకాశాల కోసం కాస్టింగ్ కౌచ్ కు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్యలు చేసి దుమారం లేపారు. దీనిపై కూడా విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే కీరవాణి, బోయపాటి శ్రీను వంటి సినీ ప్రముఖులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొద్ది రోజుల క్రితమే హీరో మహేష్ బాబుకు నెత్తి మీద జుట్టు లేదని విగ్గు పెట్టుకుని నటిస్తున్నారని, రాజమౌళి దర్శకత్వంలో నటించే అంత గొప్ప హీరో కాదంటూ మాట్లాడి ఆయన అభిమానుల ఆగ్రహానికి గురయ్యారు. సినిమా రంగంలో ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వాళ్ళు అరుదుగా ఉంటారు. అయితే కొన్ని యూట్యూబ్ ఛానల్స్ వారు గీతాకృష్ణను పనిగట్టుకుని ఇంటర్వ్యూ చేస్తూ అందులో వివాదాస్పద వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో గీతాకృష్ణ లేనిపోని వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆయనకు ఇనిస్టాగ్రామ్, యూట్యూబ్ వంటివి ఉన్నా అంతగా ప్రాచుర్యం పొందలేదు. దీంతో వాటిలో పెట్టే పోస్టులకు పెద్దగా పట్టించుకోలేదు. కానీ యూట్యూబ్ ఛానల్స్ లో ప్రసారం చేయటం వల్ల ఆయనపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చాలా తెలివైన దర్శకుడు ఇలా అందరిలోనూ వ్యతిరేకత మూట కట్టుకోవడం ఏ మాత్రం మంచిది కాదంటున్నారు. ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ పై కూడా విమర్శలు చేశారు. ఆ తర్వాత సోషల్ మీడియా నుండి తొలగించారు. అలాగే ఆయన స్వగ్రామం మాదవరాయుడుపాలెంలో ఓ స్థల వివాదం కూడా కొద్ది నెలల క్రితం తీవ్ర దుమారం లేపింది. గీతా కృష్ణ హైదరాబాద్ నుంచి వచ్చి ఆ స్థలం తనదేనంటూ కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేయడం, ప్రెస్ మీట్లు పెట్టడం జరిగింది. ఆయనకు వరుసకు సోదరుడైన ఆ గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి అతని కుటుంబ సభ్యులపై అనరాని మాటలంటూ తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసేవారు. చివరికి ఆ స్థలం గ్రామ పంచాయతీకి సంబంధించిందని, ఆ స్థలంతో గీతాకృష్ణ కు ఎలాంటి సంబంధం లేదని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటికైనా గీతాకృష్ణ వివాదాలకు దూరంగా ఉండాలని ఆయన స్వగ్రామానికి చెందిన పలువురు సూచిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవం



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 28:** కోలాటాలు తీన్మార్ డబ్బులు వాయిద్యాలతో స్వామివారి రథోత్సవం గ్రామ పురవీధుల్లో సాగింది, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమము మంగళవారం వరకు జరుగుతుందని వేడుకలు మంగళవారం అన్నదానం కార్యక్రమంతో ముగుస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు





**ఉంగుటూరు/ఏలూరు, నవంబరు 28 (మనసులో మాట)..** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఉంగుటూరు మండలంలో శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారు. , అనంతరం అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు డిసెంబరు 01వ తేదీన (సోమవారం) ఉంగుటూరు మండలంలో యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లు పంపిణీ మరియు, బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించు తారని, దీనితో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. గ్రామంలో పెన్షన్లు పంపిణీ మరియు ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రాంతాలను గుర్తించి, లబ్ధిదారులు గృహాలను ముందుగానే పరిశీలించి సిద్ధం చెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. బహిరంగ సభ, కార్యకర్తలు సమావేశంనకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పర్యటన అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసి, పర్యటన పూర్తయ్యే వరకు అధికారులకు కేటాయించిన పనులు పూర్తిచేసి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పథకాలు అమలు చేసే ప్రాంతాలలో ముఖ్యమంత్రి స్వయంగా గృహాలకు వెళ్లే ప్రదేశాలను, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికలు పటిష్టంగా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో జల్లెడ పడుతున్నామని, ఈ ప్రక్రియ పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం కొనసాగు తుందని తెలిపారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ మా నియోజక వర్గంలో తొలి ముఖ్యమంత్రి పర్యటనను ఒక పండుగ వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మా నియోజకవర్గ ప్రజలు డిసెంబరు 01వ తేదీ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారని, నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పుటకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, హెలిఫ్యాడ్ స్థలాన్ని పరిశీలించి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసే ప్రాంతం ఎంపిక, రూట్ మ్యాప్, రైతన్న మీకోసం కార్యక్రమం, భద్రత చర్యలు, క్యాడర్ సమావేశం వేదిక, పార్కింగ్, ప్రజాల సౌకర్యర్థం చేపట్టవల్సిన అన్ని ఏర్పాట్ల నిమిత్తం గ్రామంలో ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించారు.

# రసాభాస గా మారిన నగర పంచాయతీ సమావేశం

**- నిధులు దుర్వినియోగం అంటూ సభ్యులు ఆందోళన**



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 28:** ముమ్మిడివరం నగర పంచాయతీ సాధారణ నిధుల గల్లంతుపై చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. నగర పంచాయతీ కౌన్సిల్ హాల్ నందు చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సమావేశం జరిగింది.తొలుత 8 అంశాలతో కూడిన అజెండా మరియు 10 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను ప్రవేశపెట్టి చర్చించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ప్రవీణ్ కుమార్ గత ఆరు నెలల కాలంలో మున్సిపాలిటీ ఖాతా నిధుల బుక్ రిజిస్టర్ నిల్వకి, అజెండా లో చూపిన నిల్వకి సుమారు రూ. 10లక్షలు వ్యత్యాసం ఉండటంతో చైర్మన్ గట్టిగా నిలదీశారు. ఆ రూ.10 లక్షల నిధులు ఏమైయ్యాయో అధికారులు సమాధానం చెప్పాలంటూ కౌన్సిల్ సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ దశ లో చైర్మన్ కలుగజేసుకుని, రికార్డులను సమావేశానికి రప్పించి,గత 6 నెలలుగా రికార్డులలో నమోదు చేయకపోవడాన్ని సభ్యులకు చూపించారు. అలాగే అజెండా లో చూపించిన రూ. 56 లక్షల నిల్వలకు, సిస్టమ్ ఖాతాలో చూపిస్తున్న రూ. 46 లక్షల నిల్వలకు మధ్యన రూ. 10 లక్షలు నిధులు వ్యత్యాసం ఉండటంతో రికార్డులన్నింటిని చైర్మన్ స్వాధీనం చేసుకుని ఆడిట్ అధికారులకు అప్పగిస్తాం అని చెప్పడంతో కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.తదుపరి 17వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ అజెండా లోని 17వ అంశంలో జంగిల్ క్లియరెన్స్ పనులకు కేటాయించిన నిధులకు, అదనంగా సాధారణ నిధులను కేటాయించాలనే తీర్మానం పై చర్చిస్తూ ఇప్పటి వరకు ఎన్ని గంటలకు ఎంత ఎస్టిమేషన్ రూపొందించారు. ఎక్కడెక్కడ ఎన్ని గంటలు యంత్రాలతో పనులు నిర్వహించారో వివరించాలని ఇంజనీరింగ్ అధికారిని నిలదీశారు. ఎఇ శ్రీనివాస్ వివరణనిస్తూ 300 గంటలకి ఎస్టిమేషన్ రూపొందించి,ఇప్పటికి 240 గంటల పనులు పూర్తి చేసి 13 వార్డులలో జంగిల్ క్లియరెన్స్ ప్రక్రియ చేపట్టాగా,ఇంకా 7 వార్డులలో చేయాల్సి ఉందన్నారు. దీనిపై కౌన్సిలర్లు స్పందిస్తూ జంగిల్ క్లియరెన్స్ పనుల సమాచారం తెలపకుండా 10 గంటల పని చేసినా కిలోమీటర్లు మీటర్ పని జరగక పోవడమే కాకుండా, ప్రజా ధనం దుర్వినియోగం చేయడమేనని ఆరోపించారు.లైసెన్స్ టౌన్ ప్లానింగ్ ద్వారా ఒక బిల్డింగ్ కి అనుమతి తీసుకుని, పక్కనే మరో బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని దుయ్యాబట్టారు. అనంతరం వార్డులలో వీధి లైట్లు, శానిటేషన్ సక్రమ నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. కౌన్సిల్ సమావేశానికి వివిధ శాఖల అధికారుల గైర్హజరు పై సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హబిబుల్లా ఖాన్ కు వైఎస్సార్ సీపీ నాయకులు ఘన నివాళి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:**రాజమండ్రి సిటీ అజాద్ చౌక్ వద్ద జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ హబిబుల్లా ఖాన్ దువా కార్యక్రమంలో పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ హబిబుల్లా ఖాన్ తో మంచి అవినాభావ సంబంధాలు ఉన్నాయని, ఎన్నోసార్లు ఆయన తనకి చేదోడుగా ఉన్నారని, ఆయన ఆకస్మిక మరణం తనను కలచి వేసిందన్నారు. పార్టీ కి తీరని లోటని, ఆయనను స్ఫూర్తి గా తీసుకుని ఇక్కడకు వచ్చిన ముస్లిం యువత నడుచుకోవాలని కోరారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేరని, రాజశేఖర రెడ్డి తరం నుండి ఆయన పార్టీకి నిబద్ధతతో సేవలు అందించారని గుర్తు చేశారు. అజాద్ చౌక్ అంటే తమకు ముందు గుర్తుకు వచ్చే పేరు హబిబుల్లాయే అన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ వైసీపీ సమన్వయ కర్త డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాన్ తో తమకు ఉన్న సాన్నిహిత్యం గుర్తుకు చేసుకున్నారు. పార్టీకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ఏసీవై రెడ్డి శిష్యులలో ప్రథముడు ఖాన్ అని, పార్టీ కోసం శ్రమించే నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఆయన మరణం వైసీపీకి తీరని లోటని పోలు విజయలక్ష్మి నివాళులర్పించారు. సభకు విచ్చేసిన ముస్లిం నాయకులు, పెద్దలు హబీబుల్లా చేసిన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. అనంతరం జ్ఞాపకార్థం ముస్లిం పెద్దలు దువా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది పేద వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలను భరత్ పంచిపెట్టారు. ముస్లిం పెద్దలు అందరూ దువా చేసి హబిబుల్లా ఖాన్ ఆత్మకు శాంతిని చేకూరాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మాజీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ ఇబదుల్లా ఖురేషి, ఏపీఎంఎఫ్సీ మాజీ డైరెక్టర్ నిజాం, కోనసీమ జిల్లా ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, సిటీ ప్రెసిడెంట్ అరిఫుల్లా ఖాన్, నిడదవోలు మైనారిటీ ప్రెసిడెంట్ చాంద్ బాషా, సీనియర్ లీడర్ మదీనా భాష, అక్రమ్, రమీజ్, షబ్బీర్ ఇతర మైనారిటీ విభాగాల సభ్యులు, నగర పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో కలిసి

# ప్రయాణం చేసిన నలుగురు విద్యార్థులు..

**- ఆటో రోటరీ సోలార్ ప్యానల్ రైతులకు వ్యవసాయంలో విద్యుత్ ఉపకరణ యంత్రాన్ని తయారు చేసిన విద్యార్థులు.**

**- విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 28..** జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ పోటీలు, ఢిల్లీ ఎక్స్పోజర్ విజిట్ ఫ్లైట్లో ప్రయాణించిన విద్యార్థులు ఇతర సైన్స్ కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ తో కలిసి శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను కలిశారు. సమగ్రశిక్ష, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఢిల్లీ ఎక్స్పోజర్ వీజిట్ కి కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో కలిసి విమానంలో ప్రయాణించిన నలుగురు విద్యార్థులు కేవీవి రమణ, ఎం.నవీన్, మహమ్మద్ తమన్నా కాటూన్, ఎం.సాయిబాబులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బెండపూడి జడ్పీ పాఠశాలకు చెందిన కంచి బలరామ శివ భూపాల్ నందు జరిగిన జాతీయస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శినీలో ఆటో రొటేటరీ సోలార్ ప్యానల్స్ ఉపయోగించి రైతులకు వ్యవసాయంలో విద్యుత్తు ఉకరణాలు పని చేసేలా రూపకల్పన చేసిన ప్రాజెక్టు వివరాలు గైడ్ టీచర్ డి.నాగజ్యోతితో కలిసి జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. అదేవిధంగా వారదీ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి డిబేట్ పోటీలో ప్రథమ స్థానం పొంది, రూ.36 వేల నగదు బహుమతి పొందిన సాంబమూర్తి నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు భవ్యశ్రీ, శ్రావణ సంధ్య, ప్రకృతి, గైడ్ టీచర్ పద్మావతి లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్, టెక్నాలజికల్ మ్యూజియం వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలో నాలుగో స్థానం పొందిన గొల్లప్రోలు జడ్పీ పాఠశాల విద్యార్థులు సూర్యకిరణ్,రవితేజ, లోకేష్, విశ్వాస్, గణపతి, దుర్గ గణేష్, వీరదుర్గ, పద్మరాజు, చిన్న, మహీధర్, గైడ్ టీచర్ భారతిని, ఉత్తమ బాల నటుడు అవార్డు పొందిన సూర్యకిరణ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి.రమేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



### విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన

# మహనీయుడు జ్యోతిరావు పూలే

**జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘన నివాళి**

**అనపర్తి( మనసులో మాట) నవంబరు 28:** విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి, స్త్రీ విద్యకు మార్గం చూపి, అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే, ఆయన వర్ధంతి సందర్భంగా అనపర్తి వైయస్ఆర్సీపీ కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన అనంతరం మాట్లాడిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పూలే ఒక భారతీయ సంఘ సంస్కర్త, ఆలోచనా పరుడు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి, తన సతీమణి సావిత్రి బాయిని చదివించి, దేశపు మొదటి మహిళా టీచర్గా నిలబెట్టడం పూలే దార్శనికతకు నిదర్శనం అని కొనియాడారు. అలా పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు వైయస్ జగన్ అని పేర్కొంటూ, బీసీలను బ్యాక్బోన్ క్లాస్గా గుర్తించిన ఘనత వైయస్ జగన్ కి చెందుతుందని, గత ఐదేళ్ల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కేబినెట్లో 17 మంత్రిత్వ పదవులు కల్పించడం, బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతీ కులానికి ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక న్యాయానికి ప్రతీక." అని చెప్పారు. అనపర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేశ్వర స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర పోలింగ్ బూత్ విభాగం కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు వల్లభశెట్టి రామ్ సతీష్, ఎంపీటీసీ కర్రి చిన్న వెంకటరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వాసంశెట్టి కోటేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిట్టూరి పుండరీ వాసు, మండల బీసీ సెల్ విభాగం సభ్యులు ఎం రాజు, జిల్లా బీసీ సెల్ కమిటీ సభ్యులు మాదాబత్తుల శంకర్ బాబు, పంచాయతీ పాలక మండల సభ్యులు రామకృష్ణారెడ్డి (యాసిడ్ రాము), కొటంశెట్టి వెంకట్రావు బీసీ నాయకులు గుడాల మాచర్రావు, అనుసూరి నాగమల్లేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, ర్యాలీ కృష్ణ, బొడ్డు వెంకట శ్రీను, ఒంటగుళ్ళ కన్నారావు తదితర బీసీ సెల్ వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సరఫరా పునరుద్ధరించాలని ఎమ్మెల్యేని కోరిన బిజెపి నాయకులు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 28 :** సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సరఫరా పునరుద్ధరించాలని ఎమ్మెల్యేని బిజెపి నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గోకవరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ ను బిజెపి నాయకులు కలిసి గత నెల రోజులుగా మండలంలో సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని , తాగునీరు పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో ఫోన్లో మాట్లాడి సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వెంకటరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇన కోటి బాప న్న దొర, ఉంగరాల ఆది విష్ణు, ముప్పిడి నాగేశ్వరరావు, కోన వెంకట సురేష్, మండిగ వెంకన్న దొర, పలువురు మహిళలు పాల్గొన్నారు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ను

# ముక్కలు చేయ వద్దు




**అమలాపురం (మనసులో మాట) నవంబరు 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి మండపేటను విడదీయ వద్దు అని ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గడియార స్తంభం వద్ద శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కోనసీమ జిల్లాలో వ్యవసాయం తప్ప పరిశ్రమలు లేవని అలాంటి పరిశ్రమలు లేని కోనసీమప్రాంతం నుంచి పరిశ్రమలు ఉన్న మండపేటను విడదీయవద్దు జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. నిత్యం కోనసీమ నుంచి వందలాది రైస్ మిల్లర్స్ ఉన్న మండపేటకు వందలాది లారీలు,ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యాన్ని అక్కడ రైస్ మిల్లర్స్ కి పంపుతుంటారు . ఎక్కువ రైస్ మిల్స్,బాయిలర్ మిల్స్, మరియు కోళ్ల ఫారం,అనేక ఉపాధి మండపేట లోనే ఉన్నాయని ఎక్కువ పరిశ్రమల ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల మొర ఆలకించండి అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ర్యాలీ లో ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్, సెక్రెటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, గౌరవ కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి,మోకా వెంకట సుబ్బారావు, ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, యర్రంశెట్టి నారాయణమూర్తి, ఒంటెద్దు బాబు, వలవల శివరావు వీరిన శేషుసుబ్బారావు, కట్టొజు సుబ్బారావు, నమ్మిన వీరబాబు, తటవర్తి నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బాలలల సంబరాలు

**-ఎస్కేవీటీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** చారిత్రక రాజమహేంద్రి నగరం నేటి నుంచి రెండు రోజుల పాటు బాలల ఉత్సవానికి సిద్ధమైంది. నగరంలోని ఎస్ కే వీటీ డిగ్రీ కళాశాలలో శని, ఆదివారాల్లో నిర్వహించే గోదావరి బాలోత్సవం నిర్వాహణకు అవసరమైన ఏర్పాట్లను ఆహ్వాన సంఘం పూర్తి చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు ఈ బాలోత్సవాన్ని పర్యాటక శాఖ మంత్రి, గోదావరి బాలోత్సవం చైర్మన్ కందుల దుర్గేష్ ప్రారంభించనున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, గౌరవ అతిథులుగా డీఈఓ కే వాసుదేవరావు, గోదావరి బాలోత్సవం అధ్యక్షుడు నున్న తిరుమలరావు, విశిష్ట అతిథులుగా అమరావతి బాలోత్సవం కన్వీనర్ పీ మురళీకృష్ణ, పంతం కొండలరావు, గోదావరి బాలోత్సవం గౌరవ అధ్యక్షుడు సత్తి భాస్కరరెడ్డి (కంద రెడ్డి) , షిరిడీ సాయి విద్యా సంస్థ డైరెక్టర్ తంబాబతుల శ్రీధర్, అక్షర శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ తుమ్మలచెరువు నాగరత్నం, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ చైర్మన్ రావిపాటి మదన వేణుగోపాలస్వామి పాల్గొననున్నారు. ప్రారంభ సభ బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వీఎస్ఎస్ కృష్ణకుమార్ అధ్యక్షతన జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే బాలల పండుగలో పాల్గొనేందుకు జిల్లాలోని సుమారు 145 పాఠశాల నుంచి సుమారు ఎనిమిది వేల మంది విద్యార్థులు తమ ప్రతిభను వివిధ రకాల పోటీల్లో చాటుకో నున్నారని గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ తులసి వెల్లడించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## పరారీలో ఉన్న పాత ముద్దాయిని పట్టుకొన్న పోలీసులు

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 28..** మల్లిసాల గ్రామములో తోకల వెంకటేశులు రంపచోడవరం మండలం సోకులగూడెం గ్రామానికి చెందిన ఆసామి తాను సహజీవనము చేయుచున్న నేష%శీ% లక్ష్మీ అనే ఆమెను చికెన్ కూర వండలేదని కర్రతో తలపై కొట్టి చంపడము జరిగినది.దానిపై జగ్గంపేట పోలీస్ స్టేషన్ నందు 86/2020 %ఖ/ం% 302, 201 ఐపీసీ గా కేసు నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి,ఛార్జ్ షీట్ వేయడము జరిగింది. అయితే సదరు తోకల వెంకటేసులు గత మూడు సంవత్సరాల నుండి కోర్టు కు హాజరు కాకుండా పరారి అయిపోవడము అయినది.ఈ రోజు సదరు ఆసామిని కాకినాడ జిల్లా ఎస్. పి జి.బిందు మాధవ్ ఐ.పి.ఎస్ ఆదేశముల మేరకుపరారీ లో ఉన్న సదరు అసామును ట్రేస్ చేసి పట్టుకొని కోర్ట్ వారి ముందు ప్రొడ్యూస్ చేయగా కోర్టు అతనికి రిమాండ్ విధించగా సదరు ఆసామిని పెద్దాపురం సబ్ జైలు నందు వశపరచడమైనది.

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బి ఎల్ సంతోష్ ని కలిసిన ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానాం (మనసులో మాట), నవంబరు 28:** పుదుచ్చేరి పర్యటనలో భాగంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర శక్తి కేంద్ర ప్రముక్, రాష్ట్ర మోర్చ మీటింగ్ కి హాజరైన కేంద్ర బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బి ఎల్ సంతోష్, రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి, నిర్మల్ కుమార్ సురానాలను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మర్యాదపూర్వకంగా కలిసారు. రాబోయే ఎన్నికలకు సంబంధించిన అనేక విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి రాష్ట్ర స్పీకర్ సెల్వం , హోమ్ మంత్రి నమఃశివాయ, స్టేట్ బిజెపి అధ్యక్షుడు వి పి రామలింగం పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి

### - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ధరణాలకోట




**ప్రత్తిపాడు,( మనసులోమాట) నవంబర్ 28..** అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప అభ్యుదయ వాది, సామాజిక విప్లవ పితామహుడని కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ధరణాలకోట శ్రీను అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు లోని ఏగులమ్మ గుడి సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పూలే స్ఫూర్తితో బహుజన వర్గాల అభ్యున్నతికి పోరాడుదామని పిలుపునిచ్చారు. సామాజిక దురాచారాలపై పోరాడిన విప్లవయోధుడు పూలే అన్నారు. పూలే వర్ధంతిని అణగారిన వర్గాలవారు పండగల చేసుకోవాలన్నారు. మహిళలు విద్య నేర్చుకోవాలని అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిన జ్యోతిరావు పూలే మహనీయుడని కాంగ్రెస్ నాయకుడు అన్నారు.యువత పూలేను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో సమాజంలోని పీడిత ప్రజలకు అండగా నిలబడడంతో పాటు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల శామ్యూల్, ఏనుగుపల్లి రాంబాబు, కాకర నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల మెరుగుదలపై కలెక్టర్ కీలక ఆదేశాలు

### - పాఠశాలల్లో ప్రత్యేక అకాడమిక్ ప్రణాళికలను కచ్చితంగా అమలు చేయాలి

### - జిల్లా విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్షా సమావేశం






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక అకాడమిక్ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారులకు సూచించారు. ఈ దిశగా ఉపాధ్యాయులు తరగతి వారీగా విద్యార్థుల అభ్యాస స్థాయిని విశ్లేషించి, ఏ%-%బీ గ్రేడుల్లో ఉన్నవారికి ప్రోత్సాహం, సీ%-%డీ గ్రేడుల్లో ఉన్నవారికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలన్నారు. తద్వారా 10వ తరగతిలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించటం సాధ్యమని స్పష్టం చేశారు.

**విద్యార్థుల డేటా నవీకరణ – ఆధార్, అపార్ ఐడీ పై దృష్టి..**

ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరిగా ఉండాలని, ఇందు కోసం ఆధార్ ఆధారిత విద్యార్థి వివరాల అప్డేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 1,684 పాఠశాలల్లో మొత్తం 3,13,958 మంది విద్యార్థులలో ఇప్పటి వరకు 2,86,311 మంది విద్యార్థులకు అప్డేషన్ పూర్తయిందని, ఇది 91.51 శాతం అని సమావేశంలో తెలిపారు. పూర్తి శాతాన్ని చేరేందుకు గ్రామ, వార్డు సచివాలయాల వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్ తదితర సిబ్బందిని స వ ం న ్వ య ం ం తో వి ని యో గి ం చా ల ని సూచించారు.

**మెగా టీచర్స్ - పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించాలి..**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం డిసెంబరు 5 వ తేదీన ప్రతి పాఠశాల పరిధిలో మెగా పూటీఎం 3.0 కార్యక్రమాన్ని అత్యంత శ్రద్ధతో, ప్రజాప్రతినిధుల సమక్షంలో, ఎటువంటి డైవర్షన్ లేకుండా విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఇందు కోసం పాఠశాల ఆవరణ సుందరీకరణ నుంచి కమిటీలు నిర్వహించాల్సిన బాధ్యతల వరకు స్పష్టమైన కార్యాచరణ జాబితా రూపొందించాలని అన్నారు. తల్లిదండ్రులతో విద్యార్థుల అభ్యాస స్థాయి, ప్రగతి నివేదికలు, తదితర లక్ష్యాలలో పురోగతి, కెరీర్-కౌన్సెలింగ్ వీడియోలు, టీఎల్ఎం-కిట్ల ప్రదర్శనలు వంటి అంశాలను ఒకే వేదికపై సమగ్రంగా తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం – పాఠశాల పురోగతికి కీలకం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి తరగతి గదుల్లోనే కూర్చునే విధంగా స్పష్టమైన సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి వి ద్యా ర్థి త ల్లి ద ం డ్రు ల తో వ్యక్తిగతంగా చర్చించి వారి పిల్లల పురోగతి పై ఒక అవగాహనకి రా వా ల న్నా ర ు. అవసరమైన సహకారం, హెల్త్ కార్డ్ వివరాలు, ఎన్ఐపీయూఎన్ లక్ష్యాలు వంటి అంశాలను క్లియర్‌గా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే 10వ తరగతి ఫలితాల్లో గుణాత్మక మార్పు సాధ్యం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కే వాసు దేవరావు, ఎస్ఎస్ఏ పీడీ ఎస్ సుభాషిణి, డిప్యూటీ డీఈఓ దిలీప్, డివిజనల్, మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు, ఇతర విద్యా శాఖ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవినీతి బాగోతం

# బిల్లులు స్వాహా

## పనులు గల్లంతు

### పైపునీటి నిర్మాణ పనులలో అక్రమాలు

### - పలు రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలలో నాణ్యత లోపాలు గుర్తింపు



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 28:** పట్టణంలో 2019 26వ సంవత్సరానికి సంబంధించిన 14వ ఆర్థిక సంఘం నిధుల్లో జరిగిన భారీ అవినీతిని విజిలెన్స్ అధికారులు తనిఖీల్లో వెలుగులోనికి తీసుకురావడంతో స్థానిక మున్సిపల్ అధికారులు అవినీతి బాగోతం బట్టబయలైంది. 2019- 20లలో విధులు నిర్వహించిన ఐదుగురు అధికారులకు శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసిన వంశి అభిషేక్,రత్నప్రియ డిప్యూటీ ఇంజనీర్ గా పనిచేసిన హుస్సేన్, భవాని శంకర్ లు సహ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసిన నరసింహపై చర్యలు కి ప్రభుత్వం ఆదేశించింది. నిర్మాణ చేపట్టకుండానే పలు పనులకు బిల్లులు చెల్లించినట్లు తేలడంతో ఐదుగురు అధికారులపై శాఖ పరమైన చర్యలుకు మున్సిపల్ శాఖ ఆదేశించింది ఈ ఘటనతో పట్టణంలో తీవ్ర దుమారం రేగుతుంది.

**విజిలెన్స్ తనిఖీలలో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు..**

జగ్గయ్య చెరువు, డ్రైవర్ కాలనీ నందు తాగినీటి సరఫరా పైపులైను నిర్మాణం చేపట్టినట్లుగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించినప్పటికీ వాస్తవంగా పనులు జరగలేదని విజిలెన్స్ తనిఖీలలో నిర్ధారణ అయింది. దీనిపై తీవ్రంగా స్పందించిన మున్సిపల్ శాఖ నిబంధనలకు వివిధ రంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ అవినీతి వ్యవహారం వెలుగులోకి రావడంతో ప్రజల్లో తీవ్ర చిచ్చుకు దారితీసింది. సామాజిక మాధ్యమాలు బహిరంగ చర్చల్లో పిఠాపురం ఇలాంటి అవినీతి బాగోతాలు మరెన్నో జరిగాయని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం కావడంపై పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం నిధులు వినియోగంపై పటిష్టమైన పర్యవేక్షణ విచారణ ఉండాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రతి పనిని ప్రజలందరూ పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పట్టణ అభివృద్ధికి నిధులు సక్రమంగా వినియోగించవలసిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు అందకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అజాగ్రత్త నిర్లక్ష్యం వల్ల నిధులు దుర్వినియోగం కావడం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన వారు కోరుతున్నారు.

14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మించాల్సిన పలు నిర్మాణాలలో నాణ్యత లోపాలు జరిగినట్లు విజిలెన్స్ తనిఖీలలో తేలింది. అలాగే పలు నిర్మాణాలు చేపట్టకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు మున్సిపల్ అధికారులు కుమ్మక్కై చెల్లించారు. తక్షణమే కాంట్రాక్టర్ల యొక్క లైసెన్సులను రద్దు చేయాలి, పురపాలక సంఘం లో ఇకనుండి నిర్వహించే అన్ని అభివృద్ధి పనులపై తప్పనిసరిగా నిఘాను పెంచాలి



**- కొండేపూడి శంకర్రావు,**
**మన ఊరి మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ,**
**అధ్యక్షుడు, పిఠాపురం.**

14వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయి నిర్మాణాలు చేపట్టకుండా బిల్లులు కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై తీసుకున్నారు ఆ సొమ్ము మొత్తాన్ని వెంటనే రికవరీ చేయాలి . ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.



**- ఈగల త్రిమూర్తులు,**
**మానవ హక్కుల కౌన్సిల్ డిఫెండర్,**
**పిఠాపురం.**

## విజయవాడ వేదికపై గొల్లప్రోలు విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన

### రాష్ట్ర ఉత్తమ పురుష నటుడిగా సూర్య కిరణ్ ఎంపిక



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 28:** విజయవాడలో ఇటీవల నిర్వహించిన దక్షిణ భారత సైన్స్ డ్రామా రాష్ట్రస్థాయి పోటీల్లో గొల్లప్రోలు బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి 4వ స్థానం సాధించారు. ఈ పోటీల్లో సత్తాచాటి స్టేట్ బెస్ట్ మేల్ యాక్టర్ అవార్డును అదే పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి సూర్య కిరణ్ గెలుచుకోవడం విశేషం.ఈ పోటీలను విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం, బెంగళూరు ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 26 బృందాలు పాల్గొన్నాయి. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు భారతి, అలాగే పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఈ. రాజ్యలక్ష్మి సేవలను అధికారులు ప్రశంసించారు.ఇది గొల్లప్రోలు పాఠశాల ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో మరింతగా పెంచిన విజయంగా పలువురు భావిస్తున్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, డీఈఓ పిల్లి రమేష్, డీఈస్ఓ శ్రీనివాస వినీల్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేశారు.



## ఎమ్మెల్యే సహకారం మరువలేనిది

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 28:** ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ముమ్మడివరం మండలంలోని గీసాల తులసి కుటుంబానికి ఎల్ ఓ సీ మంజూరు చేయబడింది.సుబ్బరాజు కార్యాలయంలో గీసాల తులసి కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,75,000/- విలువైన ఎల్ ఓ సీ మంజూరు చేసి మంజూరు పత్రం శాసన సభ్యుడు అందించారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న దాట్ల సుబ్బరాజు ఆ కుటుంబం ధన్యవాదాలు తెలిపారు

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చెయ్యాలి

- రాజకీయాలకు అతీతంగా హిందూ సమ్మేళనం
- 25 మందితో కమిటీ ఏర్పాటు
- నగరంలో 50 ప్రదేశాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలు
- డిసెంబరు నుండి జనవరి నెలాఖరి వరకు కార్యక్రమాలు
- హిందూ సమ్మేళనం కార్యక్రమ నగర అధ్యక్షుడు డాక్టర్ గన్ని భాస్కరరావు, ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోనేటి సత్యనారాయణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 28:** డిసెంబరు నెల ప్రారంభం నుండి జనవరి నెలాఖరు వరకు నిర్వహించబోయే హిందూ సమ్మేళన కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలని ప్రముఖ వైద్యుడు, హిందూ సమ్మేళనం కార్యక్రమ నగర అధ్యక్షుడు గన్ని భాస్కరరావు, ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోనేటి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్యాపురంలోగల సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ గన్ని భాస్కర రావు మాట్లాడుతూ బలీయమైన సమాజ నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా హిందూ సమాజాన్ని మరింత శక్తి వంతంగా, అదర్శ ప్రాయంగా, ప్రపంచంలో గురు స్థానంలో ఉంచే దిశలో దేశ వ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. హిందుత్వాన్ని సమాజంలో పునర్జీవనం పోసి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా హిందూ సమ్మేళన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. హిందుత్వం ఎప్పుడు సర్వలోకం శాంతి.. శాంతి.. శాంతి అంటూ శాంతిని మాత్రమే కోరుకోవడం జరుగుతుందన్నారు. హిందుత్వంలో విధ్వంసం కూడా శ్రీకృష్ణ భగవానుడు, శ్రీరాముడు వంటి వారు చూపించారన్నారు. అంతటి బలమైన శక్తి హిందుత్వానికి ఉందన్నారు. అనంతరం కోనేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నగర ప్రముఖులతో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని డిసెంబరు నెల నుండి ప్రారంభించి జనవరి నెలాఖరు వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజమహేంద్రరం నగరంలో 25 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి నగరంలో 50 ప్రదేశాల్లో హిందూ సమ్మేళనం నిర్వహించాలనే సదుద్దేశ్యంతో ఈ మహాయజ్ఞానికి అంకురార్పణ చేయడం జరిగిందని, దీనికి అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మెగా దంత వైద్య శిబిరం ప్రారంభం



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 28:** పిఠాపురం పట్టణంలో స్థానిక రాజావారి కోటలో గల రెడ్డి రాజా కళ్యాణ మండపం నందు జి.ఎస్.ఎల్ దంత వైద్య కళాశాల, ఆసుపత్రి, నియో విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ప్రారంభించారు. జనసేన వీర మహిళ బుర్ర దివ్యరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. పిఠాపురం నియోజకవర్గంలో గల 52 గ్రామాలలో 25వేల మందికి దంత పరీక్షలు నిర్వహించమని అనంతరం నేడు వారికి అవసరమైన శాస్త్ర చికిత్స లేని నిమిత్తం ఈ మెగా క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిఎస్ఎల్ మెడికల్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గన్ని సందీప్, నియో సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోహిత్, షి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనీమిషా , జిఎస్ఎల్ సీఈవోలు గోవిందరాజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 135 వ వర్ధంతి వేడుకలు



పలమనేరు నవంబర్ 28( మనసులో మాట) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 135 వ వర్ధంతి పురస్కరించుకొని పలమనేరులోని స్థానిక గ్రంథాలయంలో బిసి ఉద్యోగుల సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ.... మహాత్మ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం స్వాతంత్రము ముందుగా నుంచి పోరాడిన యోధుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ పూలే యొక్క ఆశయ సాధన సాధించడానికి కృషి చేయాలన్నారు. జ్యోతిబాపూలే చరిత్ర లో చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు గ్రంథాలయ శాఖ హేమంత్ కుమార్, బీసీ ఉద్యోగుల సంఘ సోషల్ కన్వీనర్, బాలసుబ్రమణ్యం, చాణిక్య, బీసీ సంక్షేమ సంఘ నాయకులు జెవి కృష్ణప్ప, లాడెన్, బీసీ యువజన సంఘం నాయకులు హేమంత్ కుమార్ యాదవ్,నయీమ్ భాష,సుభాష్, మహేష్, ప్రకాశ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



### నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

## కోర్సులకు దరఖాస్తు చేసుకోండి..

### - ప్రిన్సిపాల్ సురేష్ బాబు

ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట).. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం లో స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జె.వి. సురేష్ బాబు , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నేపథ్యంలో అప్లికేషన్ డెవలపర్,( వెబ్ అండ్ మొబైల్ అనే ఉచిత కంప్యూటర్ కోర్సును డిసెంబర్ 17 నుండిప్రారంభిస్తామని తెలిపారు. దీనికి 10వ తరగతి, ఇంటర్ పాస్, అలాగే డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా బిఎ, బీకాం విద్యార్హత కలిగిన ఆసక్తి గల యువతీ%-%యువకులు డిసెంబర్ 16 లోపు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. నమోదు ,వివరాల కోసం సెల్ నెంబర్ 91822 88465 లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను నేరుగా సంప్రదించవచ్చు అని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శిగా పూల మూర్తి ప్రసాద్ ఏకగ్రీవ ఎంపిక



ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట) పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు పూల మూర్తి ప్రసాద్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఎలక్ట్రానిక్-ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ"పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, వారి సంక్షేమం కోసం కృషిచేస్తాను" అని ప్రకటించారు.

## 30 న పలమనేరు తాలూకా ఏపీ ఎన్జీజీఓ సంఘం ఎన్నిక!

పలమనేరు నవంబర్ 28 ( మనసులో మాట) :ఆంధ్ర ప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పలమనేరు తాలూకా ఎన్నికల ప్రక్రియ నవంబర్ 30 తారీఖు ఆదివారం పలమనేరు ఎన్జీఓ హెూం నందు పూర్తి చేయనున్నట్లు ఎన్జీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కె వి. రాఘవులు తెలిపారు. ఈ ఎన్నిక నిర్వహించడానికి ఎన్నికల అధికారిగా రహ్మత్ ఆలీ ఖాన్ , సహాయ ఎన్నికల అధికారిగా సురేష్ బాబు, పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి కె. రమేష్ బాబు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సంఘ సభ్యత్వం పొందిన పలమనేరు తాలూకా పరిధి మున్సిపాలిటీ, రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లి మరియు వి.కోట మండలాల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు..

### మాల గుండ్ల గుర్రప్ప, జనసేన పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు



ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట) ముచ్చురామి గ్రామం 460-A సర్వే నెంబర్ లో ఉన్న భూమి జనసేన పార్టీకి సంబంధించిన మాలగుంట్ల గుర్రప్పది ఆయన భూమిలోకి వెళ్లి ఆయనే చెట్లు కొట్టారు అని అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని మాల గుండ్ల గుర్రప్ప, జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు నాగ సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అడ్డగిరి శ్యాం కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి నీ తమ్ముడిని గ్రామాల్లోకి పంపించి చిచ్చు పెట్టాలని చూస్తే ఖబర్దార్ అని వారి హెచ్చరించారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి మీద విమర్శించే అంతస్థాయి నీది కాదు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడడం ఇకనైనా మాను కో అని హితవ్ పలికారు. మామిడి చెట్లు నరికారు అని చెప్పిన తోటలో అసలు మామిడి చెట్లే లేవు లేని మామిడి చెట్లు ఎలా వచ్చాయో మీరే చెప్పాలి. ఎక్కడినుండో ఆ చెట్లు తీసుకొచ్చి వాటిని ముందు పెట్టి ఫొటోస్ దిగి జనసేన పార్టీ మీద ఆరోపణలు చేస్తే సహించము అని హెచ్చరించారు. పచ్చని చెట్లు నరికేసి కబ్జాలు చేసే సంస్కృతి కేతిరెడ్డి కుటుంబానిది అని తెలిపారు. ధర్మవరంలో చెరువును కబ్జా చేసి ఫామ్ హౌస్ నిర్మించుకుని గుర్రాల కోటను కట్టిన సంస్కృతి మీది పని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ డిష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ ద్వారా జంతువులను గుర్తించాలి

### - కన్సర్వేటర్ యశోదాబాయి



పలమనేరు నవంబర్ 28( మనసులో మాట) : పట్టణ సమీపంలోని ముసలమడుగు గ్రామం వద్ద ఉన్న ఎలిఫెంట్ యు పాయింట్ లో పుట్టపర్తి జిల్లా, అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లా లో పనిచేస్తున్న ఫారెస్ట్ అధికారులుఅనంతపురం ఫారెస్ట్ కన్సర్వేటర్ యశోద భాయ్, సత్యసాయి జిల్లా డిఎఫ్ఓ చక్రపాణి, చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతంలో ఉన్న జంతువులను గుర్తించి గణన చేయవలసిన అవసరం ఉన్నది. అటవీ శాఖకు సంబంధించిన అధికారులు అటవీ ప్రాంతంలోకి వెళ్లి అడవి జంతువులను గుర్తించి వాటి కాలు గుర్తులు ఆధారంగా గుర్తించాలన్నారు. అడవి ప్రాంతంలో ఏఏ జంతువులు సంచరిస్తున్నాయి. దానిని సులువుగా గుర్తు పట్టవచ్చును అన్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే ఆ జంతువులను అధికారులు సులువుగా గుర్తుంచువచ్చును. అదేవిధంగా జంతువులకు కావలసిన సౌకర్యాలు కూడా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారులు అటవీ ప్రాంతంలోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిపిఎస్ ద్వారా జంతువులను సులువుగా గుర్తించుకోవచ్చు అన్నారు. ఏనుగుల కోసం అడవిలో చెట్లు మేత ఏ ప్రాంతంలో ఉందో చూసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాలలో ఏనుగులు, పులులు, సింహాలు, జింకలు, దుప్పులు, నెమల్లు, కోడి, కోతులు, కోపర్ డాడ్, లపాడ్, ఊతప్ప,తదితర జంతువులు సులువుగా గుర్తించవచ్చు ను. వీరందరికీ డిసెంబర్ 1 నుండి రెండు కిలోమీటర్లు వెళ్లి మ్యాప్ చేయాలన్నారు. ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న అటవీ శాఖ అధికారులు దాదాపు 350 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ నారాయణ, ఎఫ్ ఎస్ ఓ లు రమేష్, సురేంద్ర, గార్డు,వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప

# మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి వేడుకలు



ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట).. ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాలేజీ సర్కిల్లో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాసగానపల్లి కుల్లాయప్ప మాట్లాడుతూ, మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సహా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఘనంగా నివాళులర్పించారని తెలిపారు. భారతదేశంలో మహిళల విద్యాభివృద్ధికి, మహిళల స్వేచ్ఛకు పునాది వేసింది మహాత్మ జ్యోతిరావు పూలేనేనని ఆయన గర్వంగా పేర్కొన్నారు. మహిళలు గ్రామీణ స్థాయి నుంచి రైలు నడిపే స్థాయికి ఎదగడానికి పూలే చేసిన సంస్కరణలే ప్రధాన కారణమని కుల్లాయప్ప చెప్పారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడానికి సంకోచించే పరిస్థితుల్లో, స్వయంగా తన భార్య సావిత్రిబాయిని పంతులమ్మగా ముందుకు పంపిన మహా సంస్కర్త మహాత్మ పూలేనని ఆయన అన్నారు. దేశంలో ఉన్న అంటరానితనం నిర్మూలన కోసం పూలే అమోఘంగా పోరాడినట్లు పేర్కొంటూ, ఆయన సేవలను తరతరాలకు స్ఫూర్తిగా నిలిచే మహత్వమైనవిగా కుల్లాయప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప, ఎస్సీ జన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప, మాల్యవంతం రాంప్రసాద్, బహుజన ప్రజారాజ్యం అధ్యక్షులు ఎమ్మెస్ ఆదినారాయణ, బీసీ నాయకులు జింకా ప్రదీప్ కుమార్, గణేష్, నాగేంద్ర, కోరుకుంట్ల గోవింద నాథ్ తదితరులు పాల్గొన్నారు

## పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాది ఎంపీ సుబ్బారావు



ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట).. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరాములు నుఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ న్యాయవాదిగా ఎంపికైన సుబ్బారావు వెంకటాపురం గ్రామానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లాయర్ సుబ్బారావు ఇరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు ఏ జి పి (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా ఎంపీ. సుబ్బారావు నియమితులయ్యారు తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ధర్మవరం టిడిపి పార్టీ ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. గత 26 సంవత్సరాలు నుంచి ధర్మవరం కోర్టు నందు న్యాయవాదిగా సివిల్, క్రిమినల్ కేసుల నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ సాబ్, ప్రసాద్, బాబు, మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు గాని చైర్మన్ అయితే నేను గుండు గీయించుకుంటా!



పలమనేరు నవంబర్ 28( మనసులో మాట): స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశాన్ని పట్టణ అధ్యక్ష కార్యదర్శిలైన కుట్టి, గిరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్ హాజరై మాట్లాడుతూ.... వైసిపి వాళ్లకు మేము ఒక ఛాలెంజ్ చేస్తున్నాము. ఎలుక చిట్టా అంటున్నావు. ఎలుకచిట్టా గురించి తెలపాలన్నారు? గతంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి చేసిన అభివృద్ధి పనులే తప్ప ఇంకేమీ లేదన్నారు. అప్పట్లో సిమెంట్ రోడ్లు, కాలవలు నిర్మించారే తప్ప మీరేమైనా అభివృద్ధి చేశారా? అభివృద్ధి చేసి ఉంటే చెప్పాలి? కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరం గడుస్తుందన్నారు. చదువుకున్నవారు ఎంత అభివృద్ధి జరిగిందో వారికి తెలుసన్నారు. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి బాటలో పైనేస్తుందన్నారు. 11 మంది ఎమ్మెల్యేలే కదా అని తెలిపారు. పలమనేరు ఎలా అభివృద్ధి చేయాలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి తెలుసన్నారు. మూడు నెలలకు ఒకసారి మీటింగ్ పెట్టి మామ అనిపించుకుంటున్నారు. రాజ కాలవ మీద రూములు కట్టారు. మొన్న కురిసిన వర్షానికి జనతా బజార్లోకి నీరు వెళ్లి నష్టం జరిగింది కదా? కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు రూపేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బ్రహ్మయ్య, డైరెక్టర్ నదీమ్, జనతా బజార్ డైరెక్టర్ కోటి, లోకేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాజా, కౌన్సిలర్ బిఆర్సి కుమార్, గంగమ్మ గుడి వైస్ చైర్మన్ చిన్ని, భాస్కర్, గణేష్, శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి అక్షిత్‌కు కొత్త జీవం

### మంత్రి సత్యకుమార్ యాదవ్ సహాయంతో విజయవంతమైన శస్త్రచికిత్స

ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట).. ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామానికి చెందిన కణం విశ్వనాథ్ కి ఇద్దరు కవల పిల్లలు. ఇద్దరిలో ఒక బాలుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉండగా, చిన్నారి అక్షిత్ పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయని పరిస్థితిలో జన్మించాడు. పుట్టినప్పటి నుండి కాళ్లు నిశ్చలంగా ఉండడంతో నడవలేని స్థితి నెలకొంది. కుటుంబం అనేక చోట్ల చికిత్స కోసం దర్శించుకున్నా పెద్దగా మార్పు లేక, తీవ్ర నిస్సహాయ స్థితిలో జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ బాధను వివరించి, ఆశ్రయం కోసం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య & వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ను ప్రత్యక్షంగా సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ హృదయపూర్వకంగా స్పందించారు. చిన్నారి వైద్య వివరాలను స్వయంగా పరిశీలించి, వెంటనే తిరుపతిలోని బర్డ్ ప్రత్యేక వైద్యశాల వైద్యులతో మాట్లాడారు. అత్యవసర శస్త్రచికిత్స చేయించేందుకు అవసరమైన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించి, బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. మంత్రివర్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం చిన్నారి అక్షిత్ ఆరోగ్యంగా కోలుకుని ఇంటికి చేరుకున్నారు. పిల్లవాడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం కుటుంబానికి ఎంతో నైతిక బలం నిచ్చింది. తమ కుమారుడికి కొత్త ఆశను అందించినందుకు కృతజ్ఞతాభివందనాలతో బాలుడి తల్లిదండ్రులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో కుటుంబ సభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అత్యవసర సమయంలో మాకు సహాయం చేసి, మా పిల్లవాడికి జీవం పోశారు అని, మేము జీవితాంతం ఆ ఉపకారాన్ని మరువం అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# బాలిక ఆత్మహత్యాయత్నం కేసులో పోలీసుల నిర్లక్ష్యం లేదు..

### - ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేశాం

### - ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్



ధర్మవరం నవంబరు 28 (మనసులో మాట).. శ్రీ సత్య సాయి జిల్లా చెన్నె కొత్తపల్లి మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నం ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం ఎంత మాత్రం లేదని, ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేయడంతో పాటు చట్టబద్ధంగా చర్యలు తీసుకున్నారని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలను శుక్రవారం ధర్మవరం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి హేమంత్ కుమార్ మీడియాకు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈనెల 26న సికేపల్లి మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక తనపట్ల ఓ బాలుడు అసభ్యకరంగా వేధిస్తున్నాడన్న విషయంపై ఆ మైనర్ బాలిక సికె పల్లిలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అక్కడ ఆ మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగిందని , అయితే అమ్మాయి మైనర్ కావడంతో పోలీస్ స్టేషన్లో ఎక్కువసేపు ఉంచకుండా వారి ఇంటికి పంపించామన్నారు. ఐసిడిఎస్ మరియు సంబంధించిన అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని వెంటనే వేధించిన బాలుని పిలిపించి విచారణ చేపట్టడం జరిగిందని, ఇంటికి వెళ్లిన బాలిక మృదు స్వభావి కావడంతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నం చేసిందని స్పష్టం చేశారు. మహిళలు మైనర్ బాలికల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన అనుచితంగా వ్యవహరించిన అటువంటి వారిపై వెంటనే కేసులు కట్టడమే కాక కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెల్లడించారు.

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



ధర్మవరం నవంబర్ 28 (మనసులో మాట).. పట్టణంలోని మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ
ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగ రావడం జరిగిందని, ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను వారు సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. తదుపరి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, ఎమ్మార్వో సురేష్ బాబు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 29 నవంబర్ 2025


# చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

- కేంద్రం అనుమతి లభ్యం




**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

మెగాస్టార్ చిరంజీవి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. సేవాగుణం నుంచే ఉద్భవించినదే 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ 27 ఏళ్లుగా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సే వలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారి టబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ అధికారులు అధికారికంగా ప్రకటించారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం 2010 ప్రకారం ఎఫ్‌సీఆర్ఏ అనుమతి తప్పనిసరి చేయడంతో చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ అప్పీల్‌కు అనుమతి లభించింది.




# ఎకరం 151 కోట్లు

## కోకాపేటలో భూములకు రికార్డు రేటు


## నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు

**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

భూమిలో బంగారం పం డుతుందని అంటుంటారు. కానీ భూములు బంగార మయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైద రాబాద్‌లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగి పోయి రికార్డు సృష్టిస్తున్నాయి.కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపా యలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూ ములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయ గా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరా బాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ప్లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయి-ంలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్దమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

**ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ**




## తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి.. స్టే ఎలా విధిస్తాం

## పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం

## జీవో 46పై హైకోర్టు స్పష్టత

> తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై అడ్డంకి తొలగింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జారీ చేసిన జీవో 46 ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై హై కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికలపై స్టే విధించలేమని హైకోర్టు తెలిపింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని చెప్పింది. తామే ఎలక్షన్స్ నిర్వహించాలని ఆదేశించి..తామే ఎలా స్టే ఇవ్వగలమని పిటిషనర్ కు సూచించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల పక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# సీఎం సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

**హైదరాబాద్, నవంబర్28:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరులో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ చేశారు. దీంతో సర్పంచ్ పదవి కోసం 15 మంది పోటీ పడ్డట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రామంలోని పెద్దలంతా కలిసి సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. అయితే ఎన్నిక ఏకగ్రీవమైనప్పటికీ.. సర్పంచ్ పేరును అధికారికంగా ప్రకటించలేదు. సర్పంచ్ పదవిని ఆశిస్తున్న 15 మందిలో.. ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారని తెలుస్తోంది. దీంతో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లిలో ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధిస్తారనే ఉత్కంఠకు తెరపడినట్లైంది. సీఎం రేవంత్ రెడ్డి తన సొంతూరుతో కాంగ్రెస్ పార్టీ ఖాతా ప్రారంభించారని రాజకీయ




విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొండారెడ్డిపల్లి మాత్రమే కాకుండా ఇప్పటికే కొన్ని గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీకి రిజర్వ్ చేశారు. అయితే గ్రామంలో ఆ రిజర్వేషన్ కేటగిరీకి చెందిన ఎరుకలి భీమప్ప కుటుంబం మాత్రమే ఉంది. దీంతో ఆ ఫ్యామిలీకి జాక్‌పాట్ తగిలినట్లు అయింది. ఎరుకలి భీమప్పకు భార్య వెంకటమ్మ ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేష్ ఉన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్‌తో పాటు ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళ.. రెండు వార్డు రిజర్వేషన్లు వచ్చాయి. అంటే భీమప్ప కుటుంబం నుంచే సర్పంచ్‌తో పాటు ఇద్దరు వార్డు సభ్యుల ఎన్నిక దాదాపు ఏకగ్రీవమైంది. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం రాఘవాపురంలో సర్పంచ్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. అయితే ఆ గ్రామంలో మొత్తం 471 ఓట్లు ఉండగా.. ఒకే ఒక ఎస్సీ కుటుంబం ఉంది. ఆ కుటుంబంలో తల్లి కాంపల్లి కోటమ్మ, కుమారుడు రమేశ్ మాత్రమే ఉన్నారు. సర్పంచ్‌తో పాటు 4వ వార్డు కూడా ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయింది. అంటే తల్లి సర్పంచ్‌గా, కుమారుడు వార్డు సభ్యుడిగా ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

# ఎన్నికలపై సీఎం ఫోకస్

## 1 నుంచి రేవంత్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్, నవంబర్ 28:** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. 6 రోజులు.. 6 జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. డిసెంబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.



# అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉ ఒదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

## జనవరి 1న ఆయుధాలు వదిలేస్తాం

## ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ




**రాయపూర్, నవంబర్ 28:** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.



# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు

**పురుగలన్నం లేకుండా కాపాడండి ● ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్ 28:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు డిమాండ్ చేశారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# కేసీఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

**విమర్శకులకు మాజీమంత్రి తలసాని విసుర్లు**



**హైదరాబాద్, నవంబర్ 28:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళు.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్టాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. తెలంగాణ రాష్టాన్ని సోనియా గాంధీ ఇచ్చారని నిండు అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్ళ లాగా మూర్ఖుల్లా తాము మాట్లాడమని తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు.

# అంబర్‌పేట ఎస్ఐ గన్ మిస్ కేసు

**కొనసాగుతున్న విచారణ**



**హైదరాబాద్, నవంబర్ 28 :** అంబర్‌పేట్ ఎస్ఐ గన్ మిస్సింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గన్ మిస్సింగ్‌పై ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ పెట్టానో గుర్తులేదు అంటూ సమాధానాలు ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భాను ప్రకాష్ ఐదు నెలల క్రితమే గన్‌ను మిస్ చేశాడు. జర్నీలో ఎక్కడో బ్యాగ్ పోగొట్టుకున్నా అని చెబుతూ వచ్చాడు. అయితే గత ఐదు నెలల నుంచి గన్ మిస్ అయిన విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఎస్ఐ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. మరొక ఉద్యోగం రావడంతో ఏపీకి వెళ్లేందుకు ఎన్వోసీని ఎస్ఐ అడుగగా.. సర్వీస్ రివాల్వర్ ఇవ్వాలని వారు సూచించారు. దీంతో అసలు బండారం బయటపడింది. ఎస్ఐ భానుప్రకాష్ తన గన్‌ను మిస్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అంబర్‌పేట్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోంది.రోవైపు పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా ఎస్ఐ ప్రవర్తించినట్లు తెలుస్తోంది. బెట్టింగ్‌లను ఆపాల్సిన ఎస్ఐ.. విపరీతంగా బెట్టింగ్‌లు ఆడి లక్షలు పోగొట్టుకున్నట్లు సమాచారం. అంతే కాకుండా బెట్టింగ్ కోసం ఏకంగా తన పొలాన్నే అమ్ముకున్న వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కడప జిల్లాలో ఉన్న రాయచోటిలో పొలాలను ఎస్ఐ అమ్ముకున్నాడు. దాదాపు రూ.96 లక్షలకు పైగా డబ్బులను ట్రాన్సాక్షన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# కామారెడ్డిలో కవిత రైలురోకో

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు డిమాండ్

- కార్యకర్తలకు, పోలీసుల మధ్య తోపులాట
- కవిత చేతికి స్వల్ప గాయం
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలింపు
- కాళేశ్వరంతో నిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్



**కామారెడ్డి, నవంబర్ 28:** కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయ-ంమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే య-ువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. య-ువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# కేసీఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బీసీ రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 28:** ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కేసీఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్‌రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

- 42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం
- కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ
- బీజేపీ ఎంపి ఈటల రాజేందర్



**హనుమకొండ, నవంబర్ 28:** బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూకుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఏకాదశి ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు

- లక్షలాది మంది భక్తులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాచలం, నవంబర్ 28 (మనసులో మాట):**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. డిసెంబర్ 29న నిర్వహించే తెప్పోత్సవం, డిసెంబర్ 30న నిర్వహించే ముక్కోటి ఏకాదశి పర్వదినాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఏర్పాట్లు పూర్తిస్థాయిలో, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా జరగాలని కలెక్టర్ అధికారులను గట్టిగా ఆదేశించారు. కలెక్టర్ ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, భక్తుల క్యూ లైన్‌లు, సెక్టార్ల వారీగా చేస్తున్న ఏర్పాట్లు వంటి అంశాలపై దేవస్థానం అధికారులతో కలిసి సమగ్రంగా సమీక్షించారు.

### మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

మిథిలా స్టేడియంలోని ఉత్తర ద్వారం వద్ద క్యూ లైన్‌ల ఏర్పాటు, భక్తుల ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, భద్రతా బలగాల మోహరింపు, త్రాగునీరు, వైద్య సేవలు, పరిశుభ్రత (శానిటేషన్), చరవాణి మరుగుదొడ్లు (మొబైల్ టాయిలెట్స్) వంటి మౌలిక సదుపాయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతి విభాగం పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని, వైద్య విభాగం 24 గంటలూ అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు సులభంగా స్వామి వారి దర్శనం అందించడం ప్రధాన లక్ష్యం కావడంతో, విశ్రాంతి స్థలాలు (రెస్టింగ్ పాయింట్లు) మరియు వైద్య శిబిరాల (మెడికల్ క్యాంపులు) ఏర్పాటులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని ఆయన హెచ్చరించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే సమయాల్లో అదనపు సేవకులు (వాలంటీర్లు) మరియు సిబ్బందిని మోహరించాలని సూచించారు.

### పనుల పురోగతి పరిశీలన

ఉత్తర ద్వారం వద్ద అడ్డుకట్టలు (బారికేడింగ్), క్యూ లైన్ల కవర్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు (లైటింగ్), సీసీ కెమెరాలు, సమాచార పలకల (ప్యానెల్స్) ఏర్పాటు వంటి పనుల పురోగతిని ఇంజినీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భద్రతా పరంగా పోలీసు విభాగం, దేవస్థానం నిఘా (విజిలెన్స్) మరియు పారిశుద్ధ్య సిబ్బంది అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పని చేయాలని ఆయన సూచించారు. దేవస్థానం పరిసరాల్లో పరిశుభ్రత (స్వచ్ఛత), వాహన రాకపోకల నిర్వహణ (ట్రాఫిక్), వాహన నిలుపుదల (పార్కింగ్) ఏర్పాట్లు కూడా చాలా ముఖ్యమని పేర్కొంటూ, పంచాయతీ శాఖతో దేవస్థానం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి విభాగం తమ రోజువారీ పురోగతి నివేదికను సమర్పించాలని, నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తిచేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈ.ఓ.) కె. దామోదర్ రావు, ఇంజినీరింగ్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈ.ఈ.) వి. రవీంద్రనాథ్, సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏ.ఈ.ఓ.లు) శ్రవణ్ కుమార్, భవానీ, రామకృష్ణారావు పాల్గొన్నారు.

# విత్తన చట్టం ముసాయిదాపై మార్పులు సూచించండి



**మహబూబ్ నగర్, నవంబర్ 28 (మనసులో మాట):**

భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం - 2025 ముసాయిదాపై చేయవలసిన మార్పులు, చేర్పులపై రైతులు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్.జి.ఓ.లు), రైతు సంఘాలు తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం రోజున దివిటిపల్లి రైతు వేదికలో నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అభిప్రాయ సేకరణ చర్చా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితులకు అనుగుణంగా, రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం ఈ నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాను ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. నాణ్యత నియంత్రణ: నాణ్యమైన విత్తనాలు మరియు నర్సరీ మొక్కల నాణ్యతను సరైన విధంగా నియంత్రించడం. నాణ్యమైన సరఫరా: ముఖ్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందించడం. నకిలీల అరికట్టుట: నాణ్యత లోపం ఉన్న, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టడం. వాణిజ్య సరళీకరణ: విత్తనాల దిగుమతిని సరళీకృతం చేయడం. రైతు హక్కుల పరిరక్షణ: రైతుల హక్కులను పూర్తిగా పరిరక్షించడం. ఈ చట్టాన్ని అమలు చేయడంలో వాణిజ్య సరళీకరణకు ప్రాధాన్యత ఇస్తూ, ఏదైనా ఉల్లంఘనలు జరిగినప్పుడు వాటికి కారణమైన వారిని కఠినంగా శిక్షించడానికి వెనుకాడకుండా వివిధ నిబంధనలను ఇందులో పొందుపరచడం జరిగిందని ఆమె వివరించారు. ఈ ప్రతిపాదిత చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించడానికి ముందుగా, వివిధ లబ్ధిదారులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు వంటి ప్రయోజనకారులతో చర్చలు చేపట్టి, వారి నుండి వచ్చే సలహాలు మరియు సూచనలను తీసుకొని, వాటిని బిల్లులో చేర్చిన తర్వాతే ఆమోదం పొందడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రతిపాదిత చట్టంలో మొత్తం పది అధ్యాయాలు మరియు 48 విభాగాలు ఉన్నాయని ఆమె వెల్లడించారు. గతంలో ఉన్న విత్తన చట్టం 1966లో ఉన్న లోపాలను సవరించి, ఈ నూతన ముసాయిదాను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఈ ముసాయిదాపై రైతులు పూర్తిగా తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. సదస్సులో వచ్చిన అభిప్రాయాలు, సూచనలను క్రోడీకరించి వెంటనే ప్రభుత్వానికి పంపించనున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ తో పాటు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, రైతులు మరియు ఇతర సంబంధిత పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల స్థూపాన్ని సంరక్షించండి

**కలెక్టర్ ను కోరిన వారసుల సంఘం**

**పెద్దపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):**

భారత దేశ సంవిధానాన్ని సూచిస్తూ పెద్దపల్లి లోని పాత ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో స్థాపించిన స్వాతంత్ర్య సమరయోధుల స్థూపంకు రక్షణ కల్పించాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి అధ్యక్షులు బాలసాని వెంకటేశం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. భారత దేశంకు స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బన్ని పురస్కరించుకొని 1972 ఆగస్టు 15 నుండి 1973 ఆగస్టు 14 వరకు దేశ వ్యాప్తంగా అధికారికంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ప్రభుత్వం అధికారరికంగా జరపడం తో పాటు ఆ ఉత్సవలలో భాగంగా భారత దేశ సంవిధానాన్ని తెలియజేస్తూ పెద్దపల్లి లోని నాటి పంచాయతీ సమితి నేటి ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం త్రిభాష లో ప్రచురిస్తూ స్వాతంత్ర సమరయోధుల స్మృతి చిహ్నం గా స్థూపంను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాని ప్రస్తుతం నాటి పంచాయతీ సమితి అయిన నేటి ఎంపీడీఓ కార్యాలయం స్థలం ను ప్రజల రవాణా సౌకర్యార్థం నేటి ప్రభుత్వం పెద్దపల్లి బస్ డిపోకు కేటాయించగా అక్కడ బస్ డిపో పనులు ప్రారంభంచేయగా అట్టి స్థూపం చుట్టు నిర్మించిన కంపౌండ్ వాల్ ను శిథిలం చేశారాని, దీంతో పవిత్రమైన భారత సంవిధాన స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం కు అభద్రత చోటు చేసుకుందని పేర్కొన్నారు. కావున అట్టి స్థూపం కు భద్రత కల్పిస్తూ సురక్షిత మైన ప్రాంతంలో ఏర్పాటు చేయవలిసిందిగా కోరుతూ తమ సంఘం పక్షాన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినట్లు బాలసాని వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వారసుల సంఘం ప్రధాన కార్యదర్శి కోల వెంకటేశ్వరావు, కోశాధికారి వెలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- రోడ్ల మరమ్మతు ప్రతిపాదనలను సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రోడ్ల పై పశువులు వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, పశుసంవర్ధక శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేసి రోడ్ల పై నుంచి పశువులను తొలగించాలని, గోశాలల నుంచి యాజమాన్యులకు పశువులు అప్పగించే సమయంలో మరొకసారి రోడ్డు పైకి రాకుండా పక్కా సూచనలు జారీ చేయాలని అన్నారు. పట్టణాలలో ముఖ్యమైన జంక్షన్ ల అభివృద్ధి పనులు ప్రారంభించాలని అన్నారు. సుల్తానాబాద్ లో రొడ్డు క్రాస్ అధికంగా జరుగుతుందని, దీనిని నివారించేందుకు డివైడర్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. రోడ్ల వద్ద వాహనాల వేగం నియంత్రణ కోసం బ్లాక్ స్పాట్స్ వద్ద రేడియం స్టిక్కర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణాలలో రోడ్లపై అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని అంతర్గత రోడ్ల పై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని , హెల్మెట్ వాడక పోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ధర్మారం రోడ్డు పై ఉన్న మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. ఆటోలను మైనర్ లు నడుపుతున్నట్లు సమాచారం అందుతుందని , దీనిని రెగ్యులర్ గా ట్రాక్ చేయాలని కలెక్టర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వైద్య ఖర్చులు నిమిత్తం కలెక్టరేట్ వద్ద ప్రత్యేక ఖాతా ప్రారంభించే ప్రతి చేపట్టామని అన్నారు. మల్లెపల్లి నుంచి గుంజపడుగు, ఆరెంద -నాగపల్లి రోడ్డు , ఇతర రోడ్డు మరమ్మతు పనుల ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతన రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను ప్రాధాన్యత క్రమంలో షిఫ్టింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ రమేష్, పాల్గొన్నారు.

# ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా సాన కిషన్

**కరీంనగర్, నవంబర్ 28 (మనసులో మాట):**



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన సాన కిషన్ నియమితులయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జుట్టు గజేందర్ సంయుక్తంగా ఉత్తర్వులు జారీ చేశారు. సాన కిషన్ నియామకంపై కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిన్నింటి తిరుపతి రావు, కోట శ్యామ్‌కుమార్ తో పాటు సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన సేవలు దోహదం చేస్తాయని వారు నమ్మకం వ్యక్తం చేశారు. సంఘ కార్యకలాపాల బలోపేతం, ఉపాధ్యాయ సమస్యలపై ఆయనకున్న విశాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నియామకం చేసినట్లు నాయకులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు పారమిత విద్యార్థి



**కరీంనగర్, నవంబర్ 28 (మనసులో మాట):**

ఈ నెల 29 నుండి 1వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో డోర్నకల్ మహబూబాద్ జిల్లాలో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17(బాల బాలికల) రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జనగామ నీరవ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్-17(బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో జే. నీరవ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజు లు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ వితరణ



**మంథని, నవంబర్ 28 (మనసులో మాట):**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు) మంథనిలో 52 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యార్థులకు తమ వంతు చేయూత అందించడానికి మింట్ 72 బ్యాచ్ వారు విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్ మరియు పాకెట్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు ఇందిరా టీచర్ మరియు స్వామి సార్ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మింట్ 72 బ్యాచ్ కి చెందిన మారుపాక సత్యనారాయణ, చిల్లప్ప గారి నారాయణ , వరాల అరవిందు, రాంపల్లి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన పోరాట యోధుడు పూలే

**బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



**పెద్దపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):**

బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, సమ-సమాజ స్థాపకుడు జ్యోతిభాఫూలే అని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ... సమసమాజం, సమానత్వం కోసం పోరాడిన యోధుడు ఫూలే అన్నారు. శ్రమ జీవులు, రైతులు, మహిళలు, బాలికలు అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాడని కొనియాడారు. తన భార్యనే తొలి ఉపాధ్యాయురాలిగా చేసి మహిళల విద్యకు పునాదివేసిన మహనీయుడు ఫూలే అని కీర్తించారు. మహిళలకు చదువు అక్కరలేదని, భావిస్తున్న సమయంలో భారత దేశ చరిత్రలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసింది ఫూలే దంపతులేనని కొనియాడారు. 'సత్య శోధక సమాజం'ను ఏర్పాటు చేసి సమాజంలో అంటరానితనం, కుల వివక్ష, అంధ విశ్వాసాలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ ఫూలే మార్గంలోనే నడిచి దేశానికి అతి గొప్పదైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఫూలే చూపిన మార్గాన్ని అనుసరించి బీసీలు హక్కులు, రిజర్వేషన్ల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ బీ జేఏసీ జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు బొల్లం భూమేష్, అబ్దుల్ మాలిక్, సలేంద్ర కొమురయ్య, అంజయ్య, భూమయ్య, కోమిటిపల్లి సధానందం, కోమిటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రవీంధర్, తదితరులు ఉన్నారు.

# విజయమే లక్ష్యంగా పని చేయాలి

పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం



**తిమ్మాపూర్, నవంబర్ 28 (మనసులో మాట):**

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేశ్, మాతంగి అనిల్, బొడ్డు సునీల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్, బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ టైని టాట్స్ లో 'వండర్ వరల్డ్ ఫెస్ట్' సంబరాలు

విద్యార్థులకు విమానయానం, ఆరోగ్య ఆహారం, సమాజ సేవకులపై అవగాహన



**కరీంనగర్, నవంబర్ 28 (మనసులో మాట):**

స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ టైని టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో శుక్రవారం రోజున 'వండర్ వరల్డ్ ఫెస్ట్' (అద్భుత ప్రపంచ ఉత్సవం) ను అత్యంత ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు తమ విలువైన సందేశాన్ని అందించారు. ఈ ఫెస్ట్‌ను ప్రధానంగా మూడు విభాగాలుగా విభజించారు, వాటిపై డాక్టర్ వి. నరేందర్ రెడ్డి చక్కటి వివరణ ఇచ్చారు: వీ.ఎన్.ఆర్. విమానయాన సేవలు (ఎయిర్ లైన్స్): ఈ విభాగంలో విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) అంటే ఏమిటి, విమానయాన సేవలు (ఎయిర్‌లైన్స్) ఎలా పనిచేస్తాయనే దాని గురించి ఆయన విద్యార్థులకు సరళంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరించి, అటువంటి ఆహారం తినడం పూర్తిగా మానేయాలని సూచించారు. ఈ విభాగంలో సమాజానికి సేవలందించే వైద్యులు (డాక్టర్లు), రైతులు, ఉపాధ్యాయులు (టీచర్లు), సైనికులు (సోల్జర్స్) మరియు ఇతర సేవకుల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. వారు తమ అమూల్యమైన సేవలతో సమాజానికి ఎంతగానో తోడ్పడుతున్నారని కొనియాడారు. విద్యార్థులు తమతమ విభాగాలలో ఉత్సాహంగా పాల్గొని చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయిని (ప్రిన్సిపల్), ఉపాధ్యాయినులు (టీచర్లు) తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్లస్థలాలను పరిష్కరించాలి

హెచ్ యూజే అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్

**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్యూజే - టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రత్యేకించి, హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో హెచ్యూజే అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్ అధ్యక్షతన సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. వృత్తిపరమైన ఇబ్బందులతో పాటు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు (హెల్త్ కార్డులు), అక్రిడిటేషన్ కార్డుల వంటి కీలక అంశాలపై నాయకులు కూలంకషంగా చర్చించారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని హెచ్యూజే కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. కార్డుల గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నా, సమాచార శాఖ ఇప్పటికీ పొడిగింపు పత్రాలతోనే కాలం గడుపుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా అక్రిడిటేషన్ విధానం (పాలసీ) ప్రకటించకపోవడం జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొంది. ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్నలిస్టులకు న్యాయం చేసేలా ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని (పాలసీ) తీసుకురావాలని హెచ్యూజే డిమాండ్ చేసింది. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అన్ని ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలు అందేలా ఆరోగ్య కార్డులను పునరుద్ధరించాలని కార్యవర్గం కోరింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి హెచ్యూజే కృషి చేయాలన్నారు. జనవరి మొదటి వారంలోనే హెచ్యూజే నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గుడిగ రఘు మాట్లాడుతూ, పని చేసే జర్నలిస్టుల చట్టాలను రద్దు చేసి కేంద్రం తీసుకొచ్చిన కార్మిక నియమావళులను (లేబర్ కోడ్‌లను) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని తెలిపారు. హెచ్యూజే కార్యదర్శి జగదీశ్వర్ మాట్లాడుతూ, డిసెంబర్ చివరి వారంలో సంఘం మహాసభను నిర్వహిస్తామని చెప్పారు. హెచ్యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై హెచ్యూజే, టీడబ్ల్యూజేఎఫ్ సంఘాలు మాత్రమే చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని అన్నారు. కాగా, నియోజకవర్గ మహాసభలు పూర్తి చేసుకొని డిసెంబర్ చివరి నాటికి హెచ్యూజే మహాసభ నిర్వహించాలని, అలాగే సంఘ నియమాలను ఉల్లంఘించిన సభ్యుడు మామిడి సోమయ్య ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని కార్యవర్గ సమావేశం తీర్మానించింది. సమావేశం ప్రారంభంలో మృతి చెందిన జర్నలిస్టులకు సంతాప సూచకంగా కార్యవర్గం రెండు నిమిషాలు మౌనం పాటించింది.

# చెక్ డ్యామ్ పేలుడుపై 'న్యాయ విచారణ' వేయాలి

- నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి
- మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్



**కరీంనగర్, నవంబర్ 28 (మనసులో మాట):**

జమ్మికుంట మండలం, తనుగుల గ్రామ శివారులోని మానేరు నదిపై ఉన్న చెక్ డ్యామ్ పేలుడు ఘటనపై వెంటనే న్యాయ విచారణ (జ్యూడిషియల్ ఎంక్వయిరీ) వేసి, ఈ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని వారి కార్యాలయంలో కలసి, ఈ పేలుడు ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఇటీవల ఇసుక మాఫియాకు చెందిన కొందరు వ్యక్తులు చెక్ డ్యామ్‌ను కావాలనే పేల్చివేశారని ఆరోపించారు. గత మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ బృందంతో కలిసి చెక్ డ్యామ్‌ను పరిశీలించడానికి వెళ్ళామని, ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని, ఎవరో ఉద్దేశపూర్వకంగా పేల్చినట్లు ఆధారాలు లభించాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇంజినీరింగ్ విభాగం (డీఈ) పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎఫ్ఐఆర్ (ఎఫ్.ఐ.ఆర్.) నమోదు చేసి ఇప్పటివరకు కేసులో ఎటువంటి పురోగతి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులు తప్పించుకునే అవకాశం ఉంటుందని భావించి, ప్రభుత్వంపై, అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అలాగే, పేలుడుకు సంబంధించిన ఫోరెన్సిక్ ప్రయోగశాల నివేదికను (ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు) కూడా తక్షణమే బహిర్గతం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

### రాష్ట్ర సంపద ధ్వంసం

చెక్ డ్యామ్‌లు అనేవి రాష్ట్ర, దేశ సంపదని, వాటిని పేల్చివేస్తే అతి పెద్ద నేరంగా పరిగణించి దోషులను శిక్షించాలని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. "లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కూడా తట్టుకొని నిలబడిన నిర్మాణం, వరద లేని సమయంలో కూలిపోవడం అనేది కచ్చితంగా పేల్చివేతగానే భావిస్తున్నాం. అక్కడి స్థానిక రైతులు కూడా అర్ధరాత్రి పెద్ద శబ్దం వచ్చి డ్యామ్ పేలిపోయినట్లు తెలిపారు," అని ఆయన గుర్తుచేశారు. గతంలో కూడా హుస్సేనిమియా వాగుపై చెక్ డ్యామ్‌ను పేల్చివేయడానికి ప్రయత్నించిన నిందితులను స్థానిక ప్రజలు పట్టుకుని పోలీసులకు అప్పగించినా, వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్లే నేడు ఈ ఘటన జరిగిందని ఆయన విమర్శించారు. ఇట్లాంటి పేలుళ్లకు పాల్పడితే రాష్ట్రంలో ఒక్క చెక్ డ్యామ్ కూడా మిగలదని, ఇసుక ఎక్కడ ఉంటే అక్కడ పేలుళ్లు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### మాజీ ముఖ్యమంత్రి చేసిన నిర్మాణాలు - ప్రస్తుత ప్రభుత్వం కూల్చివేతలు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప కార్యక్రమం చేపట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు నింపి, కరీంనగర్ జిల్లాలో 27 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులు పుష్కలంగా పంటలు పండించారని ఆయన గుర్తు చేశారు. "మా ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు చేపడితే, ఈ ప్రభుత్వంలో కూల్చివేతలు, పేల్చివేతలు జరుగుతున్నాయి," అని ఆయన విమర్శించారు.

### కాంగ్రెస్ నాయకులే వీడియోలు పంపారు: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, చెక్ డ్యామ్‌ను పేల్చినట్టు ఆనవాళ్లు ఉన్న వీడియోలను కాంగ్రెస్ నాయకులే తనకు పంపారని, అక్కడి ప్రజలు కూడా పెద్ద శబ్దం వచ్చి డ్యామ్ పేలిపోయినదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పేలుడు ఘటనకు సంబంధించిన బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావు మరియు ఎమ్మెల్యేల బృందంతో కలిసి రాష్ట్ర డీ.జీ.పీ.కి ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోం శాఖ మంత్రికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు గంగుల కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

- బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 గురించి అవగాహన కల్పించిన మహిళా సాధికారత కేంద్రం




**పెద్దపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):**

బాల్య వివాహాలు చేయడం, వాటిని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, ఈ బాల్య వివాహాల నిర్మూలన మన అందరి సామాజిక బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ స్పష్టం చేశారు. శుక్రవారం రోజున పెద్ద కాల్వలలోని మసీదు (మస్జిద్) ఆవరణలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ఈ విషయాన్ని తెలిపారు. దయా అరుణ బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 గురించి వివరంగా వివరిస్తూ, ఆడపిల్లకు 18 సంవత్సరాల లోపు, మగపిల్లకు 21 సంవత్సరాల లోపు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని పునరుద్ఘాటించారు. బాల్య వివాహానికి అనుమతినిచ్చిన, వివాహాన్ని నిర్వహించిన, జరగడానికి సహకరించిన, వివాహానికి హాజరైన వారందరూ కూడా నిందితులుగానే పరిగణించబడతారు. ఈ నేరానికి గాను సెక్షన్ 9, 10, 11(1), మరియు 13(1)ల ప్రకారం గరిష్టంగా రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. ఇది బెయిల్ లభించని నేరం అని ఆమె స్పష్టం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ - 1098, లేదా 112, 100 వంటి అత్యవసర నంబర్లకు ఉచితంగా ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, ఉన్నత విద్య ప్రాధాన్యత, పోక్సో చట్టం, సఖి కేంద్రం సేవలు, మహిళల హక్కులు తదితర అంశాలపై కూడా స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుచరిత, సమత, ఎం.డి. మోహిన్, ఎం.డి. రహీం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ మతిన్, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనకు పటిష్ట చర్యలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ 28 (మనసులో మాట):**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణ పై వివిధ కళాశాలల యాజమాన్యులు,సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జాబ్ మేళా (ప్లేస్ మెంట్ డ్రైవ్) నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ కంపెనీలు హాజర వుతాయని, షెడ్యూల్ ఖరారు కాగానే కళాశాలలకు సమాచారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులలో యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, వీటి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. టాస్క్ అందించే వివిధ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మంథని లో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కంపెనీలు మన జిల్లాకు ఉపాధి కల్పించేందుకు వస్తాయని, దానికి అనుగుణంగా మన విద్యార్థులను తన అర్థం చేసుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలో ఉన్న ట్రైనింగ్ ప్లేస్ మెంట్ సెల్ విభాగం సిబ్బంది జాబ్ మేళా విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని ప్రతి కళాశాల నుంచి డిగ్రీ పట్టా తీసుకున్న పూర్వపు విద్యార్థులు , ఫైనల్ ఇయర్ చదువుతున్న కనీసం 50 మంది జాబ్ మేళా కు హాజరు కావాలని, ప్రతి కళాశాల నుంచి ఒక కో ఆర్డినేటర్ ను నియమించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగం పొందేందుకు కొంతమంది అభ్యర్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రుసుమును సైతం జిల్లా యంత్రాంగం చెల్లించిందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటం చాలా ముఖ్యమని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాలలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ సెంటర్ అధికారులు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మార్కెట్‌గా తీర్చిదిద్దాలి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్, నవంబర్ 28 (మనసులో మాట):**

బాల సముద్రం (ఎల్ ఐ సి)మార్కెట్ ను పర్యావరణ హిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. హన్మకొండ లోని బాల సముద్రం (ఎల్ ఐ సి)మార్కెట్ లో శుక్రవారం బల్దియా శానిటేషన్ విభాగం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన కార్యక్రమం లో నగర మేయర్ ముఖ్య అతిథి గా హాజరై ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బాల సముద్రం మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించుకునే ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యత గా సహకరించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనేక రకాల అనర్థాలకు కారణ భూతం అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసి పోకుండా రసాయనాలను విడుదల చేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. తద్వారా కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని అందువల్ల ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలని, తారతమ్యాలు లేకుండా మార్కెట్ లో కూరగాయలు కొనుగోలు చేయడానికి అన్ని వర్గాల అన్ని వయసుల వారు వస్తారని, కూరగాయల వ్యాపారాలు నిర్వహించేవారు తమ వద్దకు కొనుగోళ్లకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగం లో ఉన్న బయో డి గ్రేబుల్, బట్ట, కాగితపు, జూట్ సంచులను వినియోగించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మన జీవన సరళి మార్చుకోవడం లో భాగం గా పర్యావరణాన్ని సంరక్షించి భావి తరాలకు కాలుష్య రహిత జీవనాన్ని పొందేలా చూడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. అనంతరం మార్కెట్ లో గల పలు దుకాణ దారులకు ప్లాస్టిక్ వల్ల కలిగి అనర్థాలను తెలియజేసే కరపత్రాలను మేయర్ స్వయం గా అందజేసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవి కుమార్ డిఈ రాగి పాల్గొన్నారు.

# 'ఈ-లిస్' యాప్ శిక్షణా శిబిరం

- పశువుల గణాంక సేకరణపై హైదరాబాద్‌లో రెండు రోజుల వర్క్‌షాప్



**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

పశుసంపదకు సంబంధించిన గణాంకాలను డిజిటల్ పద్ధతిలో మరింత సమర్థవంతంగా సేకరించడానికి ఉద్దేశించిన 'ఈ-లిస్' యాప్ సాఫ్ట్‌వేర్ పై దక్షిణ భారత రాష్ట్రాల నోడల్ అధికారుల కోసం హైదరాబాద్‌లో రెండు రోజుల శిక్షణా శిబిరం (వర్క్ షాప్) ప్రారంభమైంది. భారత ప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 28 మరియు 29 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, లక్షద్వీప్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రాష్ట్రస్థాయి నోడల్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొంటున్నారు. హైదరాబాద్‌లోని టి.జి.ఐ.ఆర్.డి శిక్షణా సంస్థలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ పశువైద్య, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, శ్రీ బి. గోపి (ఐ.ఏ.ఎస్.) లాంఛనంగా ప్రారంభించారు. భారత ప్రభుత్వ మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ, పశువుల గణాంకాల విభాగం గణాంక సలహాదారు శ్రీ జగత్ హజారికా గారు కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ప్రారంభోపన్యాసంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ, పశువుల గణాంక వివరాల (డేటా) యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారత ప్రభుత్వం విధానాలను రూపొందించడానికి, ముఖ్యంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ గణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. గణాంక సలహాదారు శ్రీ జగత్ హజారికా మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సమగ్ర నమూనా సర్వేల (ఇంటిగ్రేటెడ్ నమూనా సర్వేల) ద్వారా సేకరించిన వివరాలు రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో నివేదించడానికి సంకలనం చేయబడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఐ.ఏ.ఎస్.ఆర్.ఐ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రాచి మిశ్రా సాహు మాట్లాడుతూ, 2023%-%24 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా పశువుల గణాంక వివరాల సేకరణ ప్రక్రియను ఈ-లిస్ యాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా పూర్తిగా డిజిటలైజ్ (అంకెల రూపంలోకి మార్చడం) చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా అధికారులు కొత్త విధానాలపై పట్టు సాధిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయాలి

పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

ప్రజలకు రవాణా సదుపాయం మెరుగుపర్చేందుకు వీలుగా చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులకు మరమ్మతులు జరిపిస్తుండగా, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద, బైపాస్ రోడ్డు మార్గంలో, డిచ్పల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై కొనసాగుతున్న రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో చేపట్టేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, పది కాలాల పాటు ఈ పనులు ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా మన్నికగా జరిపించాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో గోల్ హనుమాన్ నుండి పూసలగల్లి కి వెళ్ళే మార్గంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్న ప్రాంతాలను సైతం కలెక్టర్ పరిశీలించారు. పనులను ఇంకనూ ప్రారంభించకపోవడం పట్ల ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, వారం, పది రోజుల అనంతరం తాను మరోమారు క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో పాటు పనుల ప్రగతిని సమీక్షిస్తానని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, ఇనాయత్ తదితరులు ఉన్నారు.



## విత్తన బిల్లు-2025 అభిప్రాయ సేకరణ

ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ వెల్లడి

**నిజామాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన ముసాయిదా విత్తన బిల్లు -2025 పై శుక్రవారం అభిప్రాయ సేకరణ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ అధికారులతో పాటు రైతు ప్రతినిధులు, విత్తన డీలర్లు, కంపెనీలు, విత్తన ఉత్పత్తిదారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముసాయిదా విత్తన బిల్లులోని అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముసాయిదా బిల్లులో పొందుపర్చిన నాసిరకం విత్తనాల కారణంగా పంట ఉత్పత్తి, విక్రయ దశలో రైతులకు నష్టం కలిగితే నిర్ణీత కాల పరిమితితో రైతులకు చట్టబద్ధంగా నష్ట పరిహారం అందించేలా నిబంధనలపై చర్చించారు. విత్తన ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి స్పష్టమైన, సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను బిల్లులో చేర్చడం, పత్తి, వరి, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయలు తదితర విత్తనాల ఉత్పత్తి, విక్రయ ధరల నియంత్రణ కోసం నిబంధనలు, విత్తన విక్రయదారుల లైసెన్సింగ్ వ్యవస్థ, మార్గదర్శకాలు, సీడ్ టెస్టింగ్, విత్తనాల దిగుమతి, విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నియంత్రణలో ఉన్న లోపాల సవరణ తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ముసాయిదా విత్తన బిల్లుపై సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యల పరిష్కారానికి 'శుక్రవారం సభ'

- తప్పనిసరిగా హాజరు కావాలని మహిళలకు జిల్లా అదనపు కలెక్టర్ సూచన



**కరీంనగర్ అర్బన్, నవంబర్ 28 (మనసులో మాట):**

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండలం, కొత్తపల్లి సెక్టార్‌లోని రాజీవ్ గృహకల్ప అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం రోజున 'సభ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గారు మాట్లాడుతూ, మహిళలు తమ సమస్యలు ఏవైనా సరే ప్రతి శుక్రవారం జరిగే ఈ సభలో నిస్సందేహంగా విన్నవించుకోవచ్చని తెలిపారు. ప్రతి గర్భిణీ, బాలింత తప్పకుండా ఈ శుక్రవారం సభకు హాజరు కావాలని ఆమె సూచించారు. సభలో పలు విషయాలపై చర్చించుకోవడం వల్ల మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని ఆమె అన్నారు. ఈ సభకు వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వ పరంగా హాజరవుతారని, దీనివల్ల సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ వివరించారు.

### అంగన్వాడీ కేంద్రాలు - ప్రాథమిక విద్య

అంగన్వాడీ కేంద్రాలలో కేవలం ప్రాథమిక విద్య మాత్రమే కాకుండా, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లల్లో సృజనాత్మకతను పెంచే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. అంతేకాక, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చక్కెర బోర్డు (షుగర్ బోర్డు) ఏర్పాటు చేశారని, మనం తీసుకునే ఆహారంలో ఉండే చక్కెర (షుగర్) వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఈ సందర్భంగా ఆమె వివరించారు.

### ఉచిత ఆరోగ్య పరీక్షల సద్వినియోగం

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీ.ఎం.హెచ్.ఓ.) వెంకటరమణ గారు మాట్లాడుతూ, 'ఆరోగ్య మహిళా' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం చివర్లో శ్రీమంతాలు మరియు అన్నప్రాసన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సభలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గారితో పాటు, జిల్లా సంక్షేమాధికారి (డీ.డబ్ల్యూ.ఓ.) సరస్వతి, సి.డి.పి.ఓ. సవిత, డీ.ఎం.హెచ్.ఓ. వెంకటరమణ, ఐ.సి.డి.ఎస్. పర్యవేక్షకురాలు (ఎస్.) అరుణ, బి.సి. సతీష్, పి.%ఁ%జి. రాజేందర్ ప్రతం, అంగన్వాడీ ఉపాధ్యాయినులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, ఆశా మరియు ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## మహాత్మానగర్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

ప్రజల సమస్యలపై ఆరా

వీధి కుక్కల నివారణకు అధికారులకు ఆదేశం



**తిమ్మాపూర్, నవంబర్ 28 (మనసులో మాట):**

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని పలు వార్డుల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం రోజున 'మార్నింగ్ వాక్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డుల ప్రజలతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిలో ప్రధానంగా వీధి కుక్కల బెడద ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. వీధి కుక్కల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వివరించడంతో, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, ఈ సమస్యను నియంత్రించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే మిషన్ భగీరథ కార్యాలయం సిబ్బందిని కూడా కలిశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది ఆపరేటర్లు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినట్లు తెలియజేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా ఎమ్మెల్యే మార్నింగ్ వాక్‌లో పాల్గొని, ప్రజల మరియు ప్రభుత్వ సిబ్బంది సమస్యలను తెలుసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు కోస్గి విద్యార్థులు

సర్జఖాన్ పేట పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు అరుదైన అవకాశం



**కోస్గి మండలం, నవంబర్ 28 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా, కోస్గి మండలం పరిధిలోని సర్జఖాన్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ గౌడ్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నెల 29, 30, మరియు 31 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలోని దోర్నకల్‌లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు 10వ తరగతి విద్యార్థిని చందన మరియు 9వ తరగతి విద్యార్థి రాజు ఉమ్మడి జిల్లా జట్టు తరఫున ఎంపికయ్యారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు మరియు మెళకువలు నేర్పించిన వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింహ్మ మరియు ఉమామహేశ్వర రెడ్డిలను కూడా ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

## మహిళోద్ధరణకు కృషి చేసిన జ్యోతిరావు పూలే

మంథనిలో ఘనంగా వర్ధంతి



**మంథని, నవంబర్ 28 (మనసులో మాట):**

అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండోట చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. అంతేగాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజి అంటే అభిమానం ఎక్కువని శివాజి, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ, ,పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్, చంద్రు రాజమల్లు, దొరగోర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, కొత్త శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, బాలాజీ, పాల్గొన్నారు.

# ప్రేమించిన యువతికి మరో యువకుడితో వివాహం

**ఆత్మహత్య చేసుకున్న ప్రేమికుడు**



**నిజామాబాద్, నవంబర్ 28(మనసులో మాట):**

ప్రేమించి మోసపోయానని గ్రహించిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. నిజామాబాద్ జిల్లా దొంచందకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి.. ఏరుగట్లకు చెందిన ఓ యువతితో ఆరేళ్లుగా ప్రేమలో పడ్డారు. ఇరువురు ఎంతో అన్యోన్యంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీకాంత్‌రెడ్డి తాను ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకునేందుకు లండన్ నుంచి నిజామాబాద్ వచ్చారు. అయితే.. సదరు యువతి తల్లిదండ్రులు ఆమెకు మరో యువకుడితో పెళ్లి జరిపించారు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీకాంత్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు వెంటనే గుర్తించి ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శ్రీకాంత్‌రెడ్డి మృతిచెందారు. ఈ ఘటనతో శ్రీకాంత్ కుటుంబం.. నిజామాబాద్ పట్టణంలో మృతదేహంతో ఆందోళనకు దిగింది. ఇంతలో పోలీసులు వీరి ఆందోళనను అడ్డుకున్నారు. దీంతో శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీకాంత్‌రెడ్డి మృతిపై నిజామాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని అతడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# ఏసీబీకి చిక్కిన తహసీల్దార్



**మహబూబాబాద్,నవంబర్28(మనసులో మాట):**

భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు. భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ.25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

# సమస్యలు పరిష్కరించని కాంగ్రెస్

**నగరంలో అధ్వాన్న రోడ్లను పట్టించుకోరా**

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**హైదరాబాద్,నవంబర్28(మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఏదైనా చిన్న సమస్యను కూడా పరిష్కరించలేదని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ హైదరాబాద్ రోడ్డును రెండేళ్లయినా బాగు చేయడంలో విఫలం అయ్యారని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం లో ఉండగా జాతీయ రహదారిని బాగు చేయాలన్న ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. గత రెండేళ్లుగా ఎందుకు దీనిపై అశ్రద్ధగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో అనేక రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంతసేపు ఎలక్షన్లు కలెక్షన్లు అన్న రీతిలో పాలన సాగుతోందని ప్రభాకర్ మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల పేరుతో ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న భూములను అప్పనంగా కొట్టేసే ప్రయత్నం సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ హెచ్చరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లుగా ఉందని అన్నారు. వసతుల కల్పన లేకుండా పరిధి విస్తరిస్తే ఏం లాభమని అన్నారు.

# మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు

**డిసెంబర్ 1నుంచి 6 వరకు రవీంద్రభారతిలో నిర్వహణ**



**హైదరాబాద్,నవంబర్28(మనసులో మాట):**

మహానటి సావిత్రి 90వ జయంతి సభలను నిర్వహించబోతున్నట్లు ఆమె కూతురు విజయ చాముండేశ్వరి ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రముఖ కళా సంస్థ 'సంగమం' ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకా దత్, స్వప్నాదత్, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్యని ప్రత్యేకంగా సత్కరించనున్నారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారు. చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు.

# తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

- డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు
- 50మంది నైజీరియన్ల అరెస్ట్‌తో కదులుతున్న డొంక



**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్‌సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# సత్తుపల్లిలో నూతన చర్చి ప్రారంభం

**ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**



**ఖమ్మం, నవంబర్ 28 (మనసులో మాట):**

సత్తుపల్లి పురపాలక సంఘం (మున్సిపాలిటీ) పరిధిలోని కొమ్మేపల్లి కాలనీలో శుక్రవారం రోజున నూతనంగా నిర్మించిన చర్చిని సత్తుపల్లి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ మట్టా రాగమయి లాంఛనంగా ప్రారంభించారు. ఈ చర్చి నిర్మాణానికి సింగరేణి సంస్థ సహకారం, అలాగే సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యేక కృషి, చొరవ ఎంతో ఉందని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. చర్చి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, సత్తుపల్లి పురపాలక సంఘం కమిషనర్ నరసింహా, సింగరేణి సంస్థకు చెందిన జి.ఎం., సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్మన్ దోమ ఆనంద్, సింగరేణి పి.ఓ. ప్రహ్లాద్, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పురపాలక సంఘ మాజీ ఛైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, చర్చి కమిటీ సభ్యులు, కొమ్మేపల్లి కాలనీ ప్రజలు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

**కోస్గి, నవంబర్ 28 (మనసులో మాట):**

వరి కోనుగోలు కేంద్రాలలో రైతులకు వేగవంతమైన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం చెన్నారం, ముక్తిపాడ్ గ్రామాల వద్ద ఎఫ్ పి ఓ ద్వారా నిర్వహించబడుతున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్న విధానం, రికార్డు నిర్వహణ, రైతులకు చెల్లింపులు, తేమ శాతం పరిశీలన తదితర అంశాల పైన సమీక్ష నిర్వహించారు.సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగడంతో పాటు ప్రభుత్వం సూచించిన కొనుగోలు నియమాల ప్రకారం వరి స్వీకరణ కొనసాగించాలని ఆదేశించారు. రైతులకు అడ్డంకులు లేకుండా కొనుగోలు సజావుగా కొనసాగాలని సూచించారు. కొనుగోలు సమయంలో ప్రతి లావాదేవీని రిజిస్టర్లలో సంపూర్ణంగా నమోదు చేయాల సమయానికి పూర్తి చేసి వ్యవస్థలో అప్డేట్ చేయాలని అన్నారు.రైతులు తీసుకొచ్చే వరి పంటపై ప్రమాణాలు పాటించి కొనుగోలు చేయాలని, రైతులకు ధాన్యం బకాయిలు లేకుండా, చెల్లింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.తేమ శాతం,దుమ్ము,మిశ్రమ ధాన్యం స్థాయిలను ప్రమాణాల ప్రకారం పరిశీలించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులతో మాట్లాడి, ప్రస్తుత కొనుగోలు పరిస్థితులు, ధరలు, ప్రమాణాలపై అవగాహన కలిగి ఉన్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదే విదంగా ముక్తిపాడ్ గ్రామంలో విత్తన శుద్ధి,పంట నిర్వహణ పద్దతులు,జాగ్రత్తల పట్ల రైతులకు వివరించారు.

# 'ఫుట్‌వేర్ శ్రేణి' ప్రదర్శనను ప్రారంభించిన గవర్నర్

**సంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక రూపకల్పనతో అనుసంధానం చేయాలని సూచన**

**హైదరాబాద్, నవంబర్ 28 (మనసులో మాట):**

పాదరక్షల రూపకల్పన మరియు అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ వారు 'ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్'తో కలిసి నిర్వహించిన "మడమల క్రింద కథలు %-% భారతదేశ రూపకల్పన భాష: ఫుట్‌వేర్ శ్రేణి (ఫుట్వేర్ సిరీస్)" ప్రత్యేక ప్రదర్శన ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ పాదరక్షల రూపకల్పనలో ఉన్న సంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక రూపకల్పన (డిజైన్) తో అనుసంధానం చేయడం చాలా సమయోచితమైన అంశమని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జాయేష్ రంజన్ గారు గౌరవ అతిథిగా పాల్గొని, ఎఫ్.డి.డి.ఐ. మరియు ఫ్లీచ్ ఫౌండేషన్ భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన ఒక బుక్‌లెట్‌తో పాటు "పాద సూచనల పుస్తకం" ("బుక్ ఆఫ్ ఫుట్‌నోట్స్") ను విడుదల చేశారు. అంతేకాక, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఏడుగురు నిపుణులైన చేతివృత్తి కళాకారులు (మాస్టర్ ఆర్టిసన్లు) మొజారి, జుట్టీ, కొల్హాపురి చెప్పులు వంటి సంప్రదాయ పాదరక్షల తయారీని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన నవంబర్ 28 నుండి 30వ తేదీ వరకు ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



# చర్ల ఆసుపత్రి సేవలకు రాష్ట్ర స్థాయిలో అభినందనలు

- అద్భుత సేవలు అందిస్తున్న భద్రాద్రి టీ.వీ.వీ.పీ. ఆసుపత్రులు

**చర్ల, నవంబర్ 28 (మనసులో మాట):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీ.వీ.వీ.పీ.) ఆసుపత్రులు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో కూడా అద్భుతమైన వైద్య సేవలను అందిస్తూ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాయని టీ.వీ.వీ.పీ. కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీ.సీ.హెచ్.ఎస్.) డాక్టర్ రవి బాబు, వివిధ ఆసుపత్రి సూపరింటెండెంట్లు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తూ జిల్లాకు గొప్ప పేరు తెస్తున్నారని, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన ప్రశంసించారు.ఇటీవల చర్ల ఆసుపత్రిలో రెండు క్లిష్టమైన కేసులలో వైద్య సిబ్బంది ప్రదర్శించిన నైపుణ్యంపై కమిషనర్ ప్రత్యేకంగా సంతృప్తి వ్యక్తం చేశారు ఈ అద్భుతమైన వైద్య సేవలు పలు జాతీయ వార్తా పత్రికల్లో రావడంతో, మారుమూల ప్రాంతాల్లో అందుతున్న ఈ మెరుగైన సదుపాయాలపై ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు సంతృప్తి వ్యక్తం చేశారు. చర్ల సిబ్బందిని అభినందిస్తూ తన సందేశాన్ని తెలపవలసిందిగా ఆమె టీ.వీ.వీ.పీ. కమిషనర్‌ను ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం కీలకం**

ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లాకు ప్రత్యేకంగా చేరుకున్న కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి పాల్వంచలో గురువారం రాత్రి జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన సేవలకు కారణమైన వైద్య సిబ్బందికి ఆయన జ్ఞాపికలు అందజేసి హర్షం వ్యక్తంచేశారు. చర్లతో పాటు, మణుగూరు, అశ్వారావుపేట, ఎల్లందు, భద్రాచలం ఆసుపత్రుల్లో సైతం అద్భుతమైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రసవాల సంఖ్య బాగా పెరిగిందని కమిషనర్ తెలిపారు. నిపుణులైన వైద్యుల సేవలు జిల్లా నలుమూలల అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఇటీవల వచ్చిన కేంద్ర బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. ఏ జిల్లాలోనూ ఈ స్థాయిలో సేవలు లేవని, ఆ ఘనత భద్రాద్రి జిల్లా ఆసుపత్రులకే దక్కిందని అన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహం మరియు మద్దతు చాలా కీలకమని పేర్కొంటూ, వేదికపై ఉన్న కలెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**మరింత మెరుగైన సేవలు అందించాలి: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, చర్ల లాంటి ప్రాంతాల్లో అమోఘమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఇతర ప్రాంతాల్లోనూ మంచి సేవలు అందిస్తున్నారని, ఈ విషయంపై తనకు ప్రజల నుండి, ప్రజాప్రతినిధుల నుండి మంచి అభిప్రాయం (ఫీడ్‌బ్యాక్) ఉందని తెలిపారు. ఆసుపత్రుల అవసరాలకు తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని ఆయన సిబ్బందికి సూచించారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు ఏజెన్సీ ప్రజలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.వీ.పీ. కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో పాటు డీ.సీ.హెచ్.ఎస్. డాక్టర్ రవి బాబు, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు

టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత అంధుల క్రికెట్ జట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఆటోగ్రాఫ్స్ చేసిన బ్యాట్‌ను ఈ సందర్భంగా భారత్ బృందం ప్రధానికి బహుమతిగా అందజేసింది.జట్టు సభ్యులకు ప్రధాని స్వీట్లు తినిపించడంతో పాటు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఆరు దేశాలు పోటీపడిన ప్రపంచకప్‌లో ఫైనల్లో నేపాల్‌ను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక సారథ్యం వహించింది. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంభాలట్టికి చెందిన దీపిక.. ప్రపంచకప్ విజయంతో ప్రధానిని కలుసుకుంది. తమ జట్టు సాధించిన ట్రోఫీని ప్రధాని నరేంద్ర మోదీకి చూపించింది.ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఇష్టాగోష్ఠిలో దీపిక, పాడేరు యువ క్రికెటర్ కరుణ కుమారి.. మోదీతో మాట్లాడారు. దీపిక పాటలు బాగా పాడుతుందని తెలిసి ఆమెను మోదీ ఒక పాట పాడాలని కోరారు. దాంతో దీపిక శివుని భక్తి గీతం పాడగా.. ఆమెను మోదీ అభినందించారు. కొన్ని క్రికెట్ బంతులపై జట్టు సభ్యులు మోదీ సంతకాలు తీసుకున్నారు.

## గంభీర్‌కు మూడు నెలలు డెడ్‌లైన్!!



సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా టెస్టు సిరీస్ వైట్ వాష్ అయిన కారణంగా కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతేడాది ఇదే క్రమంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు వైట్ వాష్‌కు గురయ్యింది. ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి రావడంతో గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే ఇదే విషయమై కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. వైట్ బాల్ మ్యాచ్‌ల సమయంలో టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లను సమీక్షించాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం గౌతమ్ గంభీర్ కోచ్ పదవికి ఎలాంటి ఆటంకం లేదని సమాచారం. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ తర్వాత టీమ్‌ఇండియాలో బ్యాటింగ్ బలహీనతలు బయటపడ్డాయి. స్పిన్ పిచ్‌లపై ప్రస్తుత బ్యాటింగ్ లైనప్ ఇబ్బందులు పడినట్లు విమర్శలు వస్తున్నాయి. అదే విధంగా గంభీర్ ఇటీవల చేసిన ప్రకటన పట్ల బీసీసీఐ సంతోషంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం అయితే అతని పదవికి ఎలాంటి ఢోకా లేదని తెలుస్తోంది. అయితే, భారత ప్రధాన కోచ్ గంభీర్ వ్యూహాత్మక నిర్ణయాలు %దీజజ×% అధికారులకు అస్సలు నచ్చలేదు. సాయి సుదర్శన్ స్థానంలో కోల్‌కతాలో నంబర్ 3 స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ని నియమించాలని గంభీర్ నిర్ణయం ఇప్పుడు వివాదాస్పదమైంది. సుదర్శన్, కరుణ్ నాయర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లను స్పష్టమైన కారణం లేకుండా జట్టులో మార్పులు చేసినట్లు తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ, చివరి టెస్ట్ కోసం గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సర్ఫరాజ్, కరుణ్, రుతురాజ్ గైక్వాడ్‌లను తీసుకోవాలని సూచించారని చెబుతున్నారు. కానీ గౌతమ్ గంభీర్ దేవ్‌దత్ పడిక్కల్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఎడమచేతి వాటం ఉన్న జట్టులో పడిక్కల్‌ను చేర్చడం వల్ల చివరికి జట్టు నిర్వహణ ధ్రువ్ జురెల్‌ను 4వ స్థానంలో ఉంచింది. నితీష్ కుమార్ రెడ్డి ప్లేయింగ్ %శ×%లోకి తిరిగి వచ్చారు. నితీష్ ఆడిన మూడు టెస్ట్‌లలో అతని పాత్ర అస్పష్టంగానే ఉంది. అయితే కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యం మాత్రం రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ఫలితంపై ఆధారపడి ఉంటుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. కోచ్ గంభీర్ సహా చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నుండి వ్యూహాత్మక తప్పిదాలు, పేలవమైన ప్రణాళికకు మార్పు కోసం డిమాండ్స్ వస్తున్నాయి. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ అనుకున్నట్లుగా జరగకపోతే.. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ ఇద్దరూ ఉద్వాసనకు గురయ్యే అవకాశం ఉందని అనేక మీడియా నివేదికలు నివేదించాయి. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని భారత్, శ్రీలంక వేదికగా నిర్వహించనున్నారు.

## ఒకే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ రెండుసార్లు ఔట్..

సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ 2025 గ్రూప్ సిలో హర్యానా వర్సెస్ పంజాబ్ మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగింది. అభిషేక్ శర్మ కెప్టెన్సీలోని పంజాబ్ టోర్నమెంట్‌లో ఓడిపోయింది. అభిషేక్ శర్మ ఆటతీరు కూడా పేలవంగా మారింది. హర్యానా బౌలర్ చేతిలో రెండుసార్లు అవుట్ అవ్వడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. దీంతో ఫలితం సూపర్ ఓవర్‌కు దారితీసింది.ఈ మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ శర్మ పూర్తిగా విఫలమయ్యాడు. మ్యాచ్ గెలవడానికి 208 పరుగుల టార్గెట్ ఉంది. కానీ, ప్రతిస్పందనగా, అతను 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే అందించగలిగాడు. బౌలర్ అన్షుల్ కాంబోజ్‌కు బలి అయ్యాడు. చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) స్టార్ బౌలర్ అన్షుల్ కాంబోజ్ అతన్ని క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో హర్యానా విజయంలో అన్షుల్ కాంబోజ్ కూడా అతిపెద్ద హీరో. ఈ ఇద్దరు ఆటగాళ్ళు మరోసారి సూపర్ ఓవర్‌లో ఒకరినొకరు ఎదుర్కొన్నారు. ఈసారి కూడా అన్షుల్ కాంబోజ్ మ్యాచ్ గెలిచాడు. సూపర్ ఓవర్‌లో అభిషేక్ ఖాతా తెరవడానికి కూడా అన్షుల్ కాంబోజ్ అనుమతించలేదు. అతన్ని పెవిలియన్‌కు పంపాడు. అంటే అన్షుల్ కాంబోజ్ ఒకే మ్యాచ్‌లో అభిషేక్‌ను రెండుసార్లు అవుట్ చేయగలిగాడు.ఈ మ్యాచ్‌లో రెండు జట్లు ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన హర్యానా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. కెప్టెన్ అంకిత్ కుమార్ కేవలం 26 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 51 పరుగులు చేసి అదరగొట్టాడు. నిశాంత్ సింధు కూడా 32 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. అదే సమయంలో, పంజాబ్ తరపున అశ్విని కుమార్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు.208 పరుగులకు ప్రతిస్పందనగా, పంజాబ్ కూడా అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించింది. అన్మోల్‌ప్రీత్ సింగ్ 37 బంతుల్లో 81 పరుగులు చేసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకువచ్చాడు. ఇంతలో, సన్వీర్ సింగ్ 16 బంతుల్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కానీ, జట్టు విజయాన్ని చేరుకోలేకపోయింది. దీనికి ప్రధానంగా అన్షుల్ కాంబోజ్ బౌలింగ్ కారణం. అన్షుల్ కాంబోజ్ 4 ఓవర్లలో 26 పరుగులకు 2 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సూపర్ ఓవర్ ఆడగా, అన్షుల్ కాంబోజ్ 3 బంతుల్లో 1 పరుగు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. దీనికి ప్రతిస్పందనగా, హర్యానా మొదటి బంతికే ఫోర్ కొట్టి మ్యాచ్‌ను గెలుచుకుంది.



# వన్డే సిరీస్‌కు సిద్ధమైన టీమిండియా

**సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్**

**నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే**

**బరిలో దిగనున్న రోహిత్ శర్మ, కోహ్లీ**

**సచిన్, ద్రవిడ్ రికార్డుపై ఇరువురి కన్ను!**



సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఈ సిరీస్‌లో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా తొలి వన్డే మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలో దిగనున్నారు. ఈ క్రమంలో అభిమానుల అందరి దృష్టి వాళ్లపైనే ఉంది. ఈ స్టార్లిద్దరూ ఈ సిరీస్‌లో ఏ రికార్డులు నెలకొల్పుతారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రో-కో తొలి మ్యాచ్‌లోనే ఓ అరుదైన ఘనత దక్కించుకోనున్నారు. భారత క్రికెట్‌లో దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ అనేక మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారు. ఈ ఇద్దరూ జట్టు తరఫున అనేక భారీ భాగస్వామ్యాలు నెలకొల్పారు. అంతర్జాతీయ క్రికెట్?లో వీరిద్దరూ జోడీగా భారత్ తరఫున 391 మ్యాచ్‌లు ఆడారు. వీళ్లిద్దరి తర్వాత రోహిత్- విరాట్ జోడీ అత్యంత సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుతెచ్చుకుంది. సచిన్- ద్రవిడ్ రిటైరైన తర్వాత రో-కో జోడీనే టీమ్‌ఇండియాకు వెన్నుముకలా నిలబడింది. ఈ ఇద్దరూ అనేక మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను గెలిపించారు. అయితే టీమ్‌ఇండియా క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ, కోహ్లీ జోడీ కూడా ఇప్పటిదాకా 391 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. రాంచీ వన్డేలో ఈ ఇద్దరూ క్రీజులో ఉంటే చాలు వీళ్ల మ్యాచ్‌ల సంఖ్య 392 అవుతుంది. దీంతో సచిన్-ద్రవిడ్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ చరిత్రలో మరే ఇతర జోడీ కూడా ఇన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. ఇక ప్రస్తుతం యాక్టీవ్‌గా ఉన్న ప్లేయర్లలో విరాట్ - రవీంద్ర జడేజా ఇప్పటివరకు టీమ్‌ఇండియా తరఫున 309 అంతర్జాతీయ మ్యాచుల్లో జోడీగా ఆడారు.తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే రాంచీకి చేరుకున్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతనెల ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో అదరగొట్టినట్లే, సౌతాఫ్రికాపై కూడా రఫ్ఫాడించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడంతో ఈ సిరీస్‌లో కే ఎల్ రాహుల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వన్డేకు యంగ్ ప్లేయర్లు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్ ఎంపికయ్యారు. ఇక రోహిత్ శర్మతో కలిసి యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ఆరంభించే అవకాశాలు ఉన్నాయి.

**సౌతాఫ్రికాతో వన్డే సిరీస్?కు భారత్ జట్టు**

రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురెల్

## మంధాన తండ్రి కోలుకోగానే పలాశ్‌తో వివాహం

**పలాశ్ తల్లి అమిత ముచ్చల్ వెల్లడి**



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన- పలాశ్ ముచ్చల్ పెళ్లిపై గందరగోళం నెలకొంది. ఈనెల 23న ఈ పెళ్లి జరగాల్సి ఉండగా, ఆ రోజు స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో వాయిదా పడింది. ఆ తర్వాత వరుడు పలాశ్ కూడా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం, అతడు ఇంకో అమ్మాయితో క్లోజ్ ఎఫైర్స్ ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కోవడంతో అభిమానులు కన్‌ఫ్యూజన్‌కు గురయ్యారు. దీంతో వీళ్ల పెళ్లి గురించి ఆందోళన నెలకొంది. తాజాగా దీనిపై పలాశ్ తల్లి అమిత ముచ్చల్ స్పందించారు. స్మృతి-పలాశ్ పెళ్లి వ్యవహారంలో అనేక రూమర్స్ వస్తున్న వేళ వరుడి తల్లి అమిత ఈ సస్పెన్స్‌కు తెరదించారు. అతి త్వరలోనే వాళ్ల పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. స్మృతి తండ్రితో పలాశ్‌కు మంచి అనుబంధం ఉందని అందుకే తాము పెళ్లి వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన తర్వాత పెళ్లి ఉంటుందని తెలిపారు. పెళ్లి వేడుకలకు కుటుంబ సభ్యులంతా మానసికంగా, శారీరకంగా రెడీగా ఉండాలని పలాశ్ కోరుకుంటున్నట్లు ఆమె వివరించారు. స్మృతి తండ్రి ఆరోగ్యం పట్ల తమ కుమారుడికి ఉన్న శ్రద్ధ గౌరవాన్ని ప్రదర్శిస్తుందని, తాను ఫ్యామిలీకి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నాడో తెలుపుతుందని చెప్పారు.'మంధాన తండ్రి కోలుకోగానే స్మృతి- పలాశ్ వివాహం ఉంటుంది. ఆమెను తన భార్యగా ఇంటికి తీసుకొచ్చేందుకు పలాశ్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మేం కూడా వాళ్లకు స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నాం. ఆ స్పెషల్ డే కోసం వాళ్లిద్దరూ ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అంతా బాగానే ఉంది. త్వరలోనే ఇరుకుటుంబాలు, సన్నిహితుల సమక్షంలో స్మృతి- పలాశ్ పెళ్లి గ్రాండ్?గా జరుగుతుంది' అని అమిత పేర్కొన్నారు.మహారాష్ట్ర సాంగ్లీలో ఓ ఫామ్‌హౌస్‌లో స్మృతి- పలాశ్ పెళ్లి వేడుకలు, సంగీత్, హల్దీ, మెహందీ ఈవెంట్లు గతవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు మహిళా క్రికెటర్లు హాజరై సందడి చేశారు. కాబోయే భర్త పలాశ్‌తో స్మృతి డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆమె స్వయంగా తన ఇన్?స్టాగ్రామ్?లో పోస్ట్ చేసింది. అవి వైరల్ అయ్యాయి. అయితే తండ్రి అనారోగ్యం పాలవ్వడం, పెళ్లి పోస్ట్?పోన్ కావడంతో ఆమె ఈ వేడుకలు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించింది. చాటింగ్ స్క్రీన్‌షాట్లు వైరల్‌ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చాట్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్న చాటింగ్ స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అతడు స్మృతిని చీట్ చేస్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్ చేశారు. కానీ దీనిపై ఇరు కుటుంబాలు కూడా స్పందించలేదు.స్మృతి పెళ్లి వాయిదా పడడంతో ఆమె స్నేహితురాలు, క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని బ్రిస్బేన్ హీట్ జట్టు వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల్లో స్మృతికి మద్దతుగా ఉండేందుకు ఆమె బిగ్?బాష్?లో ఆడడం లేదు.

## భారత్, శ్రీలంక టీ20 సిరీస్‌కు షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

నవంబర్ 2న విశ్వవిజేతలుగా నిలిచిన భారత మహిళల క్రికెట్, ఇక వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే భారత్ మహిళల జట్టు మళ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతుంది. ఎవరితో ఏ సిరీస్‌లో ఆడనుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల భారత్ మహిళల జట్టు, శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఉండనుంది. ఈ సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోనే టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. తాజాగా బీసీసీఐ ఈ సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో రెండు మ్యాచ్‌లు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణం వేదికగా జరగనుండడం లోకల్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే విషయం. ఇక త్వరలోనే ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టును కూడా బీసీసీఐ ప్రకటించే ఛాన్స్ ఉంది.డిసెంబర్ 21న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్?లు డిసెంబర్ 21, 23 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయి. దీని తర్వాత డిసెంబర్ 26, 28, 30 తేదీలలో తిరువనంతపురంలో చివరి మూడు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్‌తో మరోసారి అభిమానులకు టీమ్‌ఇండియా మహిళా క్రీడాకారుల ఆటను చూసే అవకాశం ఉంది.శ్రీలంకపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటిదాకా ఇరుజట్ల మధ్య 26 మ్యాచ్‌లు జరగ్గా అందులో భారత్ 20 విజయాలతో సూపర్ ట్రాక్ రికార్డును కలిగి ఉంది. శ్రీలంక చివరిసారిగా భారత్‌ను 2014లో ఓడించింది. ఇక రీసెంట్‌గా వరల్డ్‌కప్ నెగ్గిన జోష్‌లో ఉన్న టీమ్‌ఇండియా, స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు.కాగా, ఈ సిరీస్ వచ్చే ఏడాది జరగనున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌నకు సన్నద్ధంగా ఉపయోగపడుతుంది. 2026 జూన్ 12న పొట్టి కప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది. మెక్సికోలో చిత్రీకరించే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్కుతో ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారనే దానిపై ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.





# రివాల్వర్ రీటాగా వచ్చిన కీర్తి సురేశ్


ఓ వైపు కథానాయికగా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య చిత్రాలతోనూ జోరు చూపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి సురేశ్. ఇప్పుడామె నుంచి వచ్చిన యాక్షన్ సినిమా 'రివాల్వర్ రీటా'. పాండిచ్చేరిని అడ్డాగా చేసుకుని ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్). అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసి చంపేందుకు ప్రణాళిక రచించగా.. అతను డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడికక్కడే ప్రాణాలు విడుస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడింది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది చిత్ర కథ. ఇది పగ, ప్రతీకారాలతో ముడిపడి ఉన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్. కర్మ ఎవరినీ విడిచి పెట్టదు.. దాని ఫలితాన్ని అనుభవించక తప్పదనే కోణంలో సాగుతుంది. కథానాయిక కుటుంబంలో జరిగిన ఓ అన్యాయానికి కాలం కర్మ రూపంలో ఎలా బదులు తీర్చుకునే అవకాశమిచ్చిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్‌గా చూసినప్పుడు ఈ కథ ఆసక్తిరేకెత్తించేలాగే ఉన్నా.. దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ఏమాత్రం మెప్పించదు. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో ఇటు నవ్వులు.. అటు థ్రిల్ ఏదీ సరిగ్గా పండలేదు. కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ సినిమాను మొదలు పెట్టిన దర్శకుడు.. డ్రాకులా పాండ్యన్ ప్రాణాలు కోల్పోవడంతో కీలక మలుపు తిప్పాడు. ఇక అక్కడి నుంచి ఇంట్లో శవాన్ని మాయం చేసేందుకు ఇటు రీటా కుటుంబం పడే పాట్లు.. అటు ఆ శవాన్ని దక్కించుకునేందుకు మార్టిన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో కథ ముందుకు సాగుతుంది.రీటా పాత్రలో కీర్తి సురేశ్ తెరపై అందంగా కనిపించింది. నటిగా ఇది ఆమెకు సవాల్ విసిరే పాత్రేమీ కాదు. సినిమా మొత్తం దాదాపు ఒకే ఎక్స్‌ప్రెషన్‌లో కనిపిస్తుంది. ద్వితీయార్ధంలో తనలోని యాక్షన్ కోణాన్ని రుచి చూపించింది. తల్లి పాత్రలో రాధికా శరత్ కుమార్ నటన అక్కడక్కడా నవ్వులు పూయించింది. ప్రతినాయకుడిగా బాబీ పాండ్యన్ పాత్రలో సునీల్ ఆద్యంతం సీరియస్ లుక్‌లోనే కనిపించారు. తన ఆహార్యం కొత్తగా ఉంది. జాన్ విజయ్, సూపర్ సుబ్బరాయన్, అజయ్ ఘోష్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి.

# మీ అభిమానాలే నన్నునిలబెట్టాయి: నవీన్



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# గందరగోళంగా విష్ణు విశాల్ ఆర్యన్



తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన కథానాయకుడు విష్ణు విశాల్ కీలక పాత్రలో నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఓ న్యూస్ ఛానల్‌లో జరుగుతున్న ఇంటర్వ్యూకు ప్రేక్షకుడిలా హాజరవుతాడు ఆత్రేయ (సెల్వ రాఘవన్). నయన (శ్రద్ధా శ్రీనాథ్) వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆ షోకు వచ్చిన సెలబ్రిటీని కాలిపై తుపాకీతో కాల్చి లైవ్‌లో యావత్ ప్రపంచానికి ఓ సందేశాన్ని ఇస్తాడు. తాను ఒక రచయితనని, జీవితంలో ఫెయిల్ అయినట్లు చెబుతాడు. వచ్చే ఐదు రోజుల్లో ఐదు హత్యలు చేస్తానని.. గంట ముందు వారి పేరు చెబుతానని, ఈ హత్యలను ఎవరూ ఆపలేరని చెబుతూ తనని తాను కాల్చుకుని చనిపోతాడు. దీంతో పోలీస్‌శాఖ ఈ కేసును సీరియస్‌గా తీసుకుంటుంది. ఆత్రేయ చెప్పిన వాళ్లెవరో కనిపెట్టి కాపాడాలని భావిస్తుంది. పనిలో నిజాయతీగా ఉండే పోలీస్ ఆఫీసర్ నంది (విష్ణు విశాల్)కి ఈ బాధ్యతలు అప్పగిస్తుంది. చనిపోయిన తర్వాత కూడా ఆత్రేయ వరుస హత్యలు ఎలా చేశాడు? వాటిని అడ్డుకునేందుకు నంది అతడి టీమ్ ఏం చేసింది? ఈ క్రమంలో వాళ్లకు ఎదురైన సవాళ్లు ఏంటి? కేవలం ఐదుగురినే హత్య చేయడంలో ఆంతర్యం ఏంటన్నది కథ. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తాయి మర్డర్ మిస్టరీ థ్రిల్లర్స్. హత్యలను ఛేదించడానికి లేదా సీరియల్ కిల్లర్ నుంచి వాటిని తప్పించడానికి కథానాయకుడు చేసే సాహసాలు, వేసే ఎత్తులు, పైఎత్తులు అన్నీ అలరిస్తాయి. 'ఆర్యన్' విషయంలో దర్శకుడు కొంతవరకూ సఫలం అయ్యారు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా 'ఆర్యన్'ను ఆరంభించిన తీరు మెప్పిస్తుంది. అసలు చనిపోయిన వ్యక్తి మిగిలిన నలుగురిని ఎలా చంపుతాడా? అన్న ఆసక్తి సినిమా చూసే ప్రేక్షకుడిలో కలుగుతుంది. అదే సినిమా చూసేలా ప్రేక్షకుడిని సమాయత్తం చేస్తుంది.ఆత్రేయ సవాల్‌ను స్వీకరిస్తూ పోలీసులు నందిని రంగంలోకి దింపడం వెంటనే అతడు ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టడంతో కథ, కథనాలు మరింత ఆసక్తికరంగా నడుస్తాయి. ఆ తర్వాత హత్యకు గురయ్యే వ్యక్తుల వివరాలు వెల్లడించేందుకు ఆత్రేయ ఎంచుకున్న మార్గం, వాడుకున్న టెక్నాలజీ పోలీసులతో పాటు ప్రేక్షకుడినీ థ్రిల్‌కు గురిచేస్తుంది. ఈ పోలీసులు సాగించే ఇన్వెస్టిగేషన్ మాత్రం రొటీన్ ఫార్మాట్‌లో ఉంటుంది. చివరిగా పోలీస్ ఆఫీసర్ నంది పేరును ఆత్రేయ ప్రస్తావించడంతో కథ ఒక్కసారిగా ఆసక్తికరంగా మారుతుంది. దర్శకుడు ఎంచుకున్న ఆ పాయింట్, దాన్ని విష్ణు విశాల్ అంగీకరించడం ఏంటో ఎవరికీ అర్థం కాదు. కొత్తదనం ఉండాలి కానీ, మరీ ఇంత కొత్తగా ఉంటే కష్టమే.

# వారణాసిలో చిన్నప్పటి మహేశ్‌గా దర్శన్



దర్శక దిగ్గజం రాజామౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తున్న భారీ చిత్రం వారణాసి. ఈ పాన్ వరల్డ్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన 'రుద్ర' గ్లిమ్స్ కు భారీ స్పందన లభించింది. ప్రస్తుతం హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ జరుగుతోంది. ఈ షెడ్యూల్ లో మహేశ్ చిన్నప్పటి సన్నివేశాలు తీస్తున్నారు. అయితే మహేశ్ చిన్నప్పటి రోల్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొడుకు భార్గవ్ నటిస్తున్నాడని రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేశాయి. ఈ విషయమై వారణాసి టీమ్ ను సంప్రదించగా అసలు అటువంటిది ఏమి లేదని తేల్చి చెప్పారు. ఎన్టీఆర్ కొడుకు నటిస్తున్నాడనేది పక్కా ఫేక్ న్యూస్. ఇక్కడే మరో ఆసక్తికర విషయం తెలిసింది. సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు ప్రిన్స్ మహేశ్ బాబు బావ హీరో సుధీర్ బాబు కుమారుడు దర్శన్ నటిస్తున్నాడు. అందుకు సంబంధించి షూట్ కూడా చేస్తున్నారు. సుధీర్ బాబు చిన్న కొడుకు దర్శన్ ఆల్రెడీ అడివి శేష్ గూఢచారి, మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా కనిపించాడు. దర్శన్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అలాగే హను రాఘవపూడి డైరెక్షన్ లో వస్తున్న ఫౌజీలోను ప్రభాస్ చిన్నప్పటి రోల్ లో దర్శన్ నటించబోతున్నాడు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861